www.prajapaksham.in
PRAJAPAKSHAM
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
గురువారం | 09-05-2024 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar సంపుటి 26, సంచిక: 319 | పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00









ప్రజాపక్షం

గురువారం, మే 09

## నియంత్రృత్వానికి మరోకోణం పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేరు ప్రపంచ ప్రజలకు చిరపరిచితం. ఈ శతాబ్దం ఆరంభంలో అధికారం సొంతం చేసుకున్న పుతిన్ వరుసగా 24 ఏళ్లుగా నయా జారుచక్రవర్తిలా పరిపాలన సాగిస్తూ, మంగళవారం మరో ఆరేళ్ల పదవీకాలంతో ఐదవ పర్యాయం అధ్యక్షునిగా ప్రమాణం స్వీకరించారు. ప్రతిపక్షాలను రూపుమాపిన ఈ ఆధునిక 'ప్రజాస్వామిక' నియంత మార్చినెలలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా మరో పర్యాయం ఎన్నికైనారు. పార్లమెంటు (ప్రతినిధుల సభ) తన చెప్పుచేతల్లో ఉంటుంది కాబట్టి తన అధికార పదవీకాలాలను ఆయన పొడిగించుకుంటూ వస్తున్నారు. మితవాద పాలన సాగించే ఆధునిక నాయకులు జాతీయోన్మాదాన్ని ఆయుధంగా ఉపయోగించటం ప్రజాస్వామ్యం పురిటిగడ్డగా చెప్పుకునే యూరప్ అంతటా చూస్తున్నాం. రష్యాలో కమ్యూనిస్టుపార్టీ – సోషలిస్టు వ్యవస్థ కుప్పకూలిన అనంతరం బోరిస్ ఎల్ట్సిన్ జాతీయోన్మాదం రెచ్చగొట్టి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూల్చారు. దాదాపు దశాబ్దంపాటు సంక్షోభ భరితమైన పాలనలో పెట్టుబడిదారీ వ్యవస్థ పునరుద్ధానం చెందుతున్న అరాచక దశలో 1999 డిసెంబర్ 31న అధ్యక్షుడు ఎల్ట్సిన్ రాజీనామా ప్రకటించి పుతిన్‌ను ప్రధానమంత్రిగా, తాత్కాలిక అధ్యక్షునిగా ప్రకటించారు. 2000 మే 7న ఎన్నికల్లో 53శాతం ఓట్లతో విజేత అయిన పుతిన్ నాలుగేళ్ల పదవీకాలంతో తమ తొలి పదవీకాలాన్ని ఆరంభించారు. సోవియట్ యూనియన్ వారసత్వంగా మిగిలిన రష్యన్ ఫెడరేషన్ దాని సంపద, అణ్వాయుధాగారం సహా సైనిక శక్తికి వారసురాలైంది. ఈ శక్తిని ఉపయోగించి జి.7లో 8వ అభివృద్ధి చెందిన దేశంగా రష్యా చేరింది. అయితే కొద్ది సంవత్సరాల్లోనే బయటకు రావలసి వచ్చింది. ప్రపంచ వ్యవహారాల్లో అమెరికాతో సాంప్రదాయక వైరం కలిగిఉన్న సోవియట్ యూనియన్ పాత్రను పరిమితులతో అయినా రష్యా పోషించకతప్పలేదు. మారిన ప్రపంచ బలాబలాల్లో రష్యా స్థానం కొంత బలహీనపడినా అమెరికా దుందుడుకుతనానికి వ్యతిరేకంగా చైనాతో మైత్రిని పునరుద్ధరించుకోవటం ద్వారా అది అమెరికాను దీటుగా ఎదుర్కోగలుగుతోంది. మరోవైపున పుతిన్ తమ నియంతృత్వాన్ని పటిష్టం చేసుకుంటూ వచ్చారు. పుతిన్‌కు గట్టి ప్రత్యర్థిగా ఎదుగుతున్న ఆయిల్ గుత్తవ్యాపారి ఖొడోర్‌కోవ్‌స్కీని పన్నుల ఎగవేత, మోసం నేరారోపణలపై 2003 అక్టోబర్ 25న అరెస్టు చేయించాడు. పదేళ్ల జైలుశిక్ష విధించబడింది. ప్రత్యర్థుల అణచివేతను తన అధికారానికి హామీగా పుతిన్ భావించాడు. ఇటీవల దశాబ్దంలో పుతిన్‌కు గట్టి ప్రత్యర్థిగా ప్రజాదరణ పొందుతున్న ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్నీ 2024 ఫిబ్రవరి 16న ఆర్కిటిక్ జైలు కాలనీలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.

ఇదిలావుండగా, రష్యన్ జాతీయులకు భద్రత పేరుతో పుతిన్ 2014 మార్చి 18న సైన్యాలను పంపి క్రిమియాను ఆక్రమించారు. 2020 జులై 1న రెఫరెండం ద్వారా రాజ్యాంగ సవరణలకు, 2024లో మొదలిడి తనకు మరో రెండు పదవీకాలాలకు అనుమతి పొందాడు. 71 ఏళ్ల పుతిన్ మరో 12 సంవత్సరాలు అధికారం అనుభవించే అవకాశాన్ని రాజ్యాంగబద్ధం చేసుకున్నాడు.

అయితే నాటో కూటమి నుంచి రష్యా భద్రతకు ముప్పు పేరుతో పుతిన్ 2022 ఫిబ్రవరి 24న ఉక్రేన్‌పై దండెత్తి పెద్ద తప్పుచేశాడు. నాటో విస్తరణ ద్వారా రష్యా భద్రతకు ప్రమాదం పెరిగే మాట యదార్థం. అయితే యూరప్ దేశాలతో చర్చలు, ఒప్పందాల ద్వారా సాధించుకోవలసిన సమస్య సైనిక చర్యతో కొరకరాని కొయ్యగా తయారైంది. ఉక్రేన్ వెనుక అమెరికా, నాటో దేశాలు చేరటంతో, రెండేళ్లయినా యుద్ధం కొలిక్కిరాలేదు. వాస్తవానికి ఉక్రేన్ రణక్షేత్రంలో నాటో – రష్యా ఆధునిక మిలటరీ, ఆయుధ వ్యవస్థల మధ్య పోటీ పరీక్ష జరుగుతోంది. మరోవైపున నాటో కూటమి విస్తరణ ఆగలేదు. అయితే వీటిని ప్రశ్నించి పుతిన్‌ను నిలదీయగల శక్తులు రష్యాలో లేవు. పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో పుతిన్ ఏమన్నారంటే 'ఉక్రేన్‌లో ఆరునూరైనా విజయం సాధిస్తాం. దేశం సగర్వంగా తలెత్తుకుంటుంది. మరింత శక్తిమంతమవుతుంది' అన్నారు. ఈ అహంభావమే ప్రమాదకరం. ఈ యుద్ధంలో చిక్కుకోవటం వల్ల రష్యా సైనికంగా, ఆర్థికంగా బలహీనపడుతుంది. అంతర్జాతీయ వ్యవహారాల్లో తన వంతు పాత్ర పోషించలేదు. పుతిన్ పునరాలోచన చేయటం రష్యాకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు శ్రేయోదాయకం.

# పేదలను ధనవంతులు చేయడమే లక్ష్యం

ప్రవీణ్ చక్రవర్తి

కాంగ్రెస్ తన మేనిఫెస్టోను విడుదల చేసినప్పటి నుంచి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో 'సంపద పునర్విభజన' అనే పదం తరచు వినిపిస్తున్నది. ప్రజల ఆస్తులు, డబ్బు, బంగారం, చివరికి హిందూ మహిళల మంగళసూత్రాలను కూడా కొల్లగట్టి, ముస్లింలకు పంచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపిస్తునే ఉన్నారు. నిజానికి సందప పునర్విభజన అవసరమని మాత్రమే కాంగ్రెస్ మేనిఫెస్టో పేర్కొంది. అయితే, కొత్త పన్నులు విధించి, మైనారిటీలకు చేయూతనివ్వడం ద్వారా సంపద పునర్విభజన చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు మోదీ ఆరోపిస్తున్నారు. 48పేజీల మేనిఫెస్టోను నిశితంగా గమనిస్తే, 'పునర్విభజన', 'సంపద పన్ను', 'మంగళసూత్రాలు' వంటి పదాలు లేవనే విషయం స్పష్టమవుతుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌లో, లేని పదాలు ఉన్నట్టు పేర్కొంటూ, కాంగ్రెస్‌పై ప్రధాని ఆరోపరణలు గుప్పిస్తున్నారు. ఏదిఏమైనా, మన దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, పేద, ధనిక వర్గాల మధ్య ఉన్న విస్తృత అంతరాన్ని తగ్గించడానికి సంపద పునర్విభజన అలోచన తెరపైకి వచ్చింది. బహిరంగ చర్చకు దారితీసింది. ఇది కేవలం వివాదాస్పదమైన ఆర్థిక విధానం మాత్రమే. కానీ, ధనవంతులపై విపరీతమైన పన్నులు విధించి, దేశంలోని ఒక వర్గానికి మాత్రమే పంచాలన్న సూత్రం ఈ విధానంలో లేనేలేదు. గత రెండు దశాబ్దాలుగా కేవలం మన దేశంలో మాత్రమేగాక, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ధనవంతులు, పేదల మధ్య అసమానతలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఏ రాజకీయ పార్టీ సహాయంలో ఈ అసమానత ఎక్కువగా ఉందనే కోణంలోనే సమస్యను చూడాలి. అత్యంత తీవ్రమైన సమస్యను రాజకీయం చేయడం తగదు. సంపద కేంద్రీకరణ అనేది ఏ సమాజానికీ మంచిది కాదు. ఈ అంతరాన్ని ఎలా తగ్గించాలి? మరింత సమానమైన లేదా న్యాయపరమైన సమాజాన్ని ఏ విధంగా నిర్మించుకోవాలి అనే దిశగా చర్చ జరగాలి. అలాంటి సమాజాన్ని ఆకాంక్షిస్తూ, దానిని సాధించే మార్గాలపై అభిప్రాయ సేకరణ అవసరం. అప్పుడే సంపదపై చర్చకు సార్థకత. ధనవంతులను పేదలుగా మార్చడం ద్వారా లేదా పేదలను ధనవంతులను చేయడం ద్వారా లేదా ఈ రెండు విధానాల ద్వారా ఆర్థిక అంతరాయలను తగ్గించచ్చు. ధనవంతులు తమ వాటాను ఉపయోగించుకుంటూ, పేదలు ఎక్కువ వాటాను పొందేందుకు అనుకూలమైన ఆర్థిక వ్యవస్థ ఉందనిగానీ, స్థిరమైన విధానాలు ఎప్పటికీ కొనసాగుతాయనిగానీ ఎవరైనా నమ్మగలరా? సమాధానం అవును అయితే, మరింత సమాన సమాజాన్ని సాధించాలనే ఆలోచనను సామాజిక శాస్త్రవేత్తలు పేర్కొనే 'పారిటో ఆప్టిమమ్'తో పోల్చాలి. ఈ విధానంలో ఒక వ్యక్తి ఎదగాలంటే, మరో వ్యక్తి పతనం అనివార్యం. ఎక్కువ సమయం తీసుకునే ఈ విధానాన్ని ఆర్థిక సమానత్వం కోసం అభివృద్ధి చెందిన దేశాలు అనుసరించవచ్చు. కానీ, అభివృద్ధి చెందుతున్న దేశాలకు అంత సమయం లేదు. అభివృద్ధి శరవేగంతో జరగాల్సిన సమయంలో, 'పారిటో ఆప్టిమమ్'ను అనుసరించడం లేదా అమలుచేయడం సాధ్యం కాదు. అసమానతలు తగ్గించడానికి అమలుచేసే విధానాల్లో ప్రధానమైన తేడా ఇదే.

'వారసత్వ పన్ను' విధింపు అనేది నైతిక కోణంలో సరైనదిగా కనిపిస్తుంది. ధనవంతుల కుటుంబంలో పుట్టిన మరుక్షణం నుంచి పిల్లలకు అన్ని రకాల వసతులు, అద్భుతమైన జీవితం లభిస్తుండగా, పేద కుటుంబాల్లో జీవితాలు కష్టాలు, కన్నీళ్లతోనే ప్రారంభం కావడం అన్యాయమన్న ఆలోచన లేదా అభిప్రాయం చాలామందిలో ఉంటుంది. కానీ, వారసత్వ సంపదను విధించడం ద్వారా, సదరు సొమ్మును పేదలకు పంచవచ్చనేది వీరి అభిప్రాయం. కానీ, ఇది ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ఎవరు, ఎక్కడ పుట్టారనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకొని పన్నులు విధించడం సరైన విధానం కానేకాదు. పైగా, ఈ వారసత్వ పన్ను ద్వారా వచ్చే మొత్తంతో, దేశంలోని పేదరికం సమసిపోదు. పైగా, సమాజంలో ఘర్షణలు పెరుగుతాయి. ఆర్థిక అంతరాలు తగ్గకపోగా, అభివృద్ధికి అవసరమైన వాతావరణం కరవవుతుంది. భారతదేశం అభివృద్ధి చెందుతున్న వలయంలో, ఆర్థిక వ్యవస్థ పరిమాణం భారీగా పెరిగేందుకు స్థిరమైన లేదా గుణాత్మకమైన ఆర్థిక వృద్ధి అత్యవసరం. ఆర్థికాభివృద్ధికి పెట్టుబడి కావాలి. 'ధనికులను కొట్టి పేదలకు పంచు' అనే విధానాన్ని పాటిస్తే, పెట్టుబడులకు వవరూ ముందుకు రారు. దేశం అభివృద్ధి చెందదు. మన దేశంలో అభివృద్ధి ఏకపక్షంగా ఉండడం వల్లే ధనిక, పేద వర్గాల మధ్య అంతరం గణనీయంగా పెరుగుతున్నది. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)పెరుగుతున్నప్పటికీ, ఫలాలు మాత్రం అత్యధిక శాతం మందికి చేరడం లేదు. ఉద్యోగావకాశాలు పెరగడం లేదు. సంపద ఏకీకృతమై, ఆర్థిక అసమానతలు తారస్థాయికి చేరుతున్నాయి. 1950 దశకాలతో పోలిస్తే, ప్రస్తుత వృద్ధిరేటు వల్ల ఉద్యోగ కల్పన ఇరవై ఐదు శాతం కూడా లేదు. 'శ్రమ శక్తి కంటే పెట్టుబడికే అత్యధిక లాభాలు' అనే విధానా న్ని అనుసరించడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణం . కేంద్రీకృత విధాన ప్రోత్సాహకాల ద్వారా, కార్మిక మార్కెట్‌లో మూలధన, కార్మిక వాటాను సమతుల్యం చేయడం అనేది ఆర్థిక అసమానతను తగ్గించడంలో కీలక భూమిక పోషిస్తుంది. ఈ కోణంలోనే, యువతకు అప్రెంటిస్ హక్కు, ఉద్యోగంతో అనుసంధానం చేసిన ప్రోత్సాహకాలు వంటి అంశా లను కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పొందుపరచింది. నైపుణ్యం లేని కార్మికులను కూడా ఉత్పత్తి ప్రక్రియలో కీలక భాగస్వాములను చేయాలన్న ఆలోచన కూడా అందులో భాగమే.

దేశంలో ఆర్థిక అసమానతలకు, ప్రస్తుతం అనుసరిస్తున్న పన్ను విధానం కూడా ఒక ప్రధాన కారణం. దేశ ఆదాయంలో బిలియనీర్ల కంటే పేదలు, సామాన్యులు చెల్లిస్తున్న మొత్తాలే ఎక్కువ అనేది చేదు నిజం. పన్నుల ద్వారా దేశ ఖజానాకు చేరే ప్రతి 100రూపాయల్లో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు, పేదల వాటా ఏకంగా 64 శాతం. వీరంతా ఆదాయ పన్ను (ఐటి), ప్రత్యక్ష పన్నులు (జిఎస్‌టి) రూపంలో ఎక్కువ మొత్తాన్ని సమకూరుస్తున్నారు. ఇందులో కోటీశ్వరుల వాటా కేవలం 36 శాతం మాత్రమే. కానీ, ఆర్థిక ఫలాల్లో మాత్రం 80 శాతం వాటా అతి కొద్దిమంది వ్యక్తులు, సంస్థలకు వెళుతున్నది. దేశంలో అమలవుతున్న పన్ను విధానం కారణంగా, పేదలు, సామాన్యులు రెండు రకాలుగా నష్టపోతున్నారు. పన్నుల భారం మోయడం ఒకటికాగా, ఆదాయంలో కనీస వాటా కూడా దక్కకపోవడం మరొకటి. అందుకే కాంగ్రెస్ మేనిఫెస్టోలో జిఎస్‌టిని సమీక్షిస్తామని పేర్కొంది. ప్రత్యక్ష పన్నులను తగ్గించి, సరళీకరించాలని ప్రతిపాదించింది. పేదలు, సామాన్యులకు అభివృద్ధిలో తగినంత వాటా లభించే వరకూ, సామాజిక భద్రత కింద వారికి సంక్షేమ పథకాలను అందించడం అత్యవసరం. ఇందుకు అవసరమైన మొత్తాలను అభివృద్ధి ఫలాల నుంచి, ఉన్నతోద్యోగులకు ఎక్కువ పన్ను విధించడం ద్వారా సమకూర్చుకోవచ్చు. ధనికులను లక్ష్యంగా చేసుకోని, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు అవసరం. పేద, ధనిక అసమానతలను తగ్గించడానికి కొన్ని ఆచరణాత్మక విధానాల్లో కీలకమైనది స్థిరమైన వృద్ధి. అత్యధిక వృద్ధి రేటును, అతి తక్కువ నిరుద్యోగితతో సాధించాలి. సామాన్యుడిపై పన్ను భారం తగ్గించాలి. పేదల సంక్షేమం, రక్షణకు వ్యూహాత్మక విధానాలను అనుసరించాలి. శ్రామికులకు న్యాయమైన వాటా, పేదల సంరక్షణ, పెట్టుబడుల ఆకర్షణలను అనుసంధానం చేసే సమతులిత కార్యాచరణను అమలు చేయాలి. అంతేగానీ, ధనవంతులు అసహ్యించుకునేలా లేదా ఎగవేతకు పాల్పడేలా పన్నులు ఉండకూడదు. అది ఆచరణ సాధ్యం కూడా కాదు. ఆహ్వానించాల్సిన విధానం అంతకంటే కాదు. ధనికుడిని పేదవాడిగా మార్చకుండానే.. పేదవాడిని ధనికుడిగా మార్చే అవకాశం మన దేశంలో సాధ్యమవుతుంది.

కాంగ్రెస్ మేనిఫెస్టో అదే విషయాన్ని ప్రస్తావించింది. కానీ, మోదీ మాత్రం, అందులో లేని పదాలను ప్రస్తావిస్తూ, అభూత కల్పనలను ప్రచారం చేస్తూ, ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి వాదన సత్యదూరం.

*'ది హిందూ' సౌజన్యంతో*



ఒక అబద్ధాన్ని పదిసార్లు చెప్తే నిజమైపోతుందనే సామెతను వంటపట్టించుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో అదే పంథా అనుసరిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలకు అభూత కల్పనలు జోడించి, నిజాలుగా భ్రమింపచేసే రీతిలో తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి పంపే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్‌ను హిందూ వ్యతిరేక పార్టీగా ముద్రవేసే ప్రయత్నంలో పడ్డారు. ప్రతి విషయానికీ మతంరంగు పులిమి, మైనారిటీ ముస్లింలపై విద్వేషం రగిలేలా మాటల తూటాలు విసురుతున్నారు. వాస్తవాలను కాళ్లకింద తొక్కేస్తూ, లేని ఉపద్రవాలు ముంచుకొస్తున్నాయని హెచ్చరిస్తూ, ఓటర్లను భయభ్రాంతులను చేస్తున్నారన్న ప్రతిపక్ష నాయకుల విమర్శలను ఈ సందర్భంగా ప్రస్తావించుకోవాలి. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, హిందూ మహిళలు తమ మంగళసూత్రాలను కూడా ముస్లింలకు ధారాదత్తం చేయాల్సి వస్తుందని హెచ్చరించడం ప్రధాని అనుసరిస్తున్న విధానాలకు ఓ నిదర్శనం. దేశంలో సంపద కేంద్రీకృతమవుతున్న విషయం తెలిసిందే, ధనిక, పేద వర్గాల మధ్య అంతులేకుండా పెరుగుతున్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు మోదీ చేసిన వక్ర భాష్యం ఇది. ఓటర్లు వివేకంతో ఆలోచిస్తారని, నిజనిజాలు తెలుసుకొని నిర్ణయాలు తీసుకుంటారని బహుశా ప్రధాని మరచినట్టు ఉన్నారు.

# గాంధారి పాత్రలో ఎన్నికల కమిషన్!

భారత ఎన్నికల సంఘం, సంక్షిప్తంగా ఇసిఐ అని పిలుస్తారు, ఇది భారత దేశంలో స్వేచ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికలను నిర్వహించడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియను పెంపొందించే బాధ్యతను కలిగి ఉన్న స్వయం పాలక రాజ్యాంగ నిర్దేశిత అథారిటీ. 1950లో స్థాపించబడింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1956 నుండి అధికార వనరులు పొందింది. ఆవిర్భవించిన నాటి నుంచి లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలను నిర్వహిస్తోంది. సామాజికంగా, అధికారం అంటే ఇతరుల ప్రవర్తనను ప్రభావితం చేసే సంస్థ. ఓటర్ల జాబితా తయారీ, దేశంలోని అన్ని ప్రధాన ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ, దిశానిర్దేశం, నియంత్రణ బాధ్యతలను ఇసిఐకి అప్పగించారు. అందువలన భారత రాజ్యాంగం తన ప్రధాన లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అధికారాలను ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆకస్మిక పరిస్థితులు తలెత్తినప్పుడు తన ఇష్టానుసారం తగిన విధంగా వ్యవహరించే అధికారం ఇసిఐకి ఉంటుంది. ఈ అధికారాన్ని ఇసిఐకి ఇచ్చే ఆర్టికల్ 324 ప్లీనరీ నిబంధన, ఇది గతంలో తెలియని పరిస్థితిని ఎదుర్కోవడానికి అవసరమైన నిబంధనలను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతమున్న పార్లమెంటరీ చట్టాలను ఉల్లంఘించనంత వరకు ఈ అధికారం అందుబాటులో ఉంటుంది. సి.జోస్ వి.శివన్ పిళ్ళై విషయంలో, భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ లోని యూనియన్ లిస్ట్ లోని ఎంట్రీ 72 స్టేట్ లిస్ట్ లోని ఎంట్రీ 37 కింద చట్టసభలకు ఇచ్చిన అధికారాలతో పాటు ఆర్టికల్ 324ను ప్రసాదించే అధికారాన్ని కలిపి చదవాలని భారత సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఎన్నికలను క్రమబద్ధీకరించే ముసుగులో ఉన్న కమిషన్ పూర్తిగా చట్టబద్ధతను చేపట్టజాలదని కూడా చెప్పారు. రిజిస్టర్డ్ రాజకీయ పార్టీ జాతీయ పార్టీ లేదా ప్రాంతీయ పార్టీ హోదాలో ఉందో లేదో నిర్ణయించే అధికారం ఇసిఐకి ఉంది. ఎన్నికల ఖర్చులపై పరిమితి విధించే అధికారం ఇసిఐకి ఉంది. ఈ పరిమితిని ఎప్పటికప్పుడు సవరిస్తారు. సంపన్న అభ్యర్థులు పొందే అనవసర ప్రయోజనాన్ని అరికట్టడం ద్వారా నిష్పాక్షిక ఎన్నికలను సాధించాలనే ఉద్దేశంతో ఈ అధికారాన్ని ఇచ్చారు. ఎన్నికల సమయంలో చేసిన ఖర్చులకు సంబంధించిన అభ్యర్థుల నుంచి సమాచారం కోరే అధికారం ఇసిఐకి ఉంది. ఈ అధికారాన్ని ఉపయోగించడానికి కమిషన్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ నుండి వ్యయ పరిశీలకులు గా నియమించబడిన అధికారులను నియమిస్తుంది, వారు ఎన్నికల ఖర్చు యొక్క వ్యక్తిగత ఖాతాను తనిఖీ చేస్తారు. ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థికి సంబంధించిన అన్ని వివరాలు ప్రచురించే అధికారం కూడా ఇసిఐకి ఉంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించాల్సిన అభ్యర్థి పూర్తి వివరాలు తెలుసుకునే ప్రాథమిక హక్కు ఓటరుకు ఉంది, అటువంటి సమాచారాన్ని పొందే హక్కు ప్రజాస్వామ్య భావన నుండి విశ్వవ్యాప్తంగా గుర్తించబడిన సహజ హక్కు అని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ)లో అంతర్భాగమని సుప్రీంకోర్టు పేర్కొంది.

ఒపీనియన్ పోల్స్ వంటి ఓటింగ్ ధోరణుల ప్రచురణను నిరోధించే అధికారం ఇసిఐకి ఉంది. ఎన్నికల సంఘం బదిలీచేసే అధికారం కలిగి ఉంది . ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ ఉద్యోగులు లేదా అధికారులను రిలీవ్ చేసే అధికారం ఉంది, అటువంటి చర్యలను వదిలేయకపోతే స్వేచ్ఛాయుత , నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుంది. అనురాగ్ గుప్తా వర్సెస్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కేసులో జార్ఖండ్ హైకోర్టు తనను విధుల నుంచి తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులపై పిటిషనర్ దాఖలు చేసిన సవాలును తోసిపుచ్చింది. కొన్ని సందర్భాల్లో ఎన్నికల తేదీని వాయిదా వేసే అధికారం ఇసిఐకి ఉంటుంది. దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించడం ద్వారా రాజకీయాలను నేరరహితం చేసే అధికారం ఇసిఐకి ఉంది, తద్వారా నేర నేపథ్యం ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించవచ్చు. ఎన్నికల షెడ్యూల్‌ను నిర్ణయించే అధికారం ఇసిఐకి ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఓటర్ల జాబితా నిర్వహణ హక్కును ఇసిఐకి స్పష్టంగా కల్పించింది. ఇది రాజకీయ పార్టీలకు మాత్రమే గుర్తులు కేటాయిస్తుంది. కొన్ని చిహ్నాలు రిజర్వ్ చేయబడినవిగా గుర్తించబడతాయి, మరికొన్ని ఉచితమైనవిగా గుర్తించబడతాయి. రిజర్వ్ గుర్తులను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థులకు మాత్రమే కేటాయిస్తారు, ఇతర అభ్యర్థులకు ఉచిత గుర్తులు అందుబాటులో ఉంటాయి. చిహ్నానికి సంబంధించిన వివాదానికి సంబంధించి ఇసిఐ న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రీపోలింగ్‌కు ఆదేశించే హక్కు ఇసిఐకి ఉంది. ఆర్టికల్ 324 ప్రకారం రిటర్నులు దాఖలు చేసిన చివరి తేదీ నుంచి 10రోజుల్లోగా పోలింగ్ లేదా ఓట్ల లెక్కింపు సమయంలో శాంతిభద్రతలు విచ్ఛిన్నం కావడం వల్ల ఎన్నికలను తిప్పికొట్టే అధికారం కలిగి ఉంది.

పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ సిట్టింగ్ సభ్యుడు ఎన్నికల సమయంలో అవకతవకలకు పాల్పడినట్లు సుప్రీంకోర్టు లేదా హైకోర్టు నిర్ధారించిన తరువాత, అటువంటి వ్యక్తిని అనర్హులుగా ప్రకటించాలా వద్దా అనే దానిపై అభిప్రాయం తెలిపే హక్కు, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103, 192 ప్రకారం పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు సిట్టింగ్ సభ్యుల అనర్హతకు సంబంధించిన విషయాలు రాష్ట్రపతి, గవర్నర్‌కు అభిప్రాయం తెలిపే హక్కు ఈసీఐకి ఉంది. అప్పటి చట్టప్రకారం చట్టసభల్లో ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటువేసే లేదా తగ్గించే అధికారం ఉంది. ఎన్నికల కమిషన్‌కు చాలా అధికారాలు, హక్కులు ఉన్నా పనితీరులో చాలా పేలవంగా ఉంటున్నది. తప్పుడు అఫిడవిట్ల విషయంలో, అభ్యర్థులు డబ్బు ఖర్చు చేసేటప్పుడు సరైన రిజిస్టర్ మైంటైన్ చేయకపోవడం, ఎక్స్‌పెడిచర్ అబ్జర్వర్లు ఉత్సవ విగ్రహాలుగా ఉండడం. నామినేషన్ రోజున ర్యాలీ వందల సంఖ్యలో వాహనాలు రావడం, కొన్నిచోట్ల ఏనుగులు, ఒంటెలు వినియోగించడం, కరపత్రాలు, హోర్డింగ్‌లపై ప్రచురణ కర్త పేరు లేకపోవడం, ప్రధాన కూడళ్లలో ఇబ్బందికరంగా ఫ్లెక్సీలు ఉండడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం వినియోగం ఏరులై పారుతున్నా ఎవరూ పట్టించుకోవటం లేదు. విపరీతమైన ధ్వని కాలుష్యం ఉన్నా పట్టించుకోరు. సమయం సందర్భం లేకుండా ఖర్చు చేస్తున్న అభ్యర్థులను నిలువరించే ప్రయత్నం చేయడం లేదు. పట్టణ ప్రాంతాలల్లో ఓటింగ్ శాతం పెంచడానికి డిమాండ్ లేని స్టార్ కాంపెయినర్ పేరుతో లక్షలు లక్షలు వెచ్చిస్తున్నారు కానీ ప్రతిసారి ఓటింగ్ పెంచడంలో విఫలమయ్యారు. స్వీప్ కార్యక్రమం వృథా ప్రయాస గా మారింది. బూత్ లెవెల్ ఆఫీసర్ల సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచలేదు. కొన్ని చోట్ల పొందుపరచినా అవి 1234567890, 111111111 అని ఉండడం జరిగింది. ఎన్నికల సమయంలో ఎవరైనా సమాచారం ఇచ్చినప్పుడు దానికి ధీటుగా టాస్క్‌ఫోర్స్ చర్యలు లేకుండా ఉంటున్నాయి. ఓటరు చైతన్యం కొరకు ఏర్పాటు చేయవలసిన సమావేశాలు నిర్వహించరు. ఎవరైనా స్వచ్ఛంధ సంస్థలు ఏర్పాటు చేస్తే వాటికి చుట్టపు చూపుగా వెళ్లడం తప్ప, విద్యార్థులను ప్రోత్సహించి ప్రజాస్వామ్యంపై పోటీలు నిర్వహించరు. పాటలు బహుళ ప్రాచుర్యం చేయమని ఎంతో శ్రమకోర్చి ఇస్తే ఇంతవరకు జిల్లా ఎలక్టోరల్ ఆఫీసర్లకు పంపలేదు. చిత్తశుద్ధి లేని అధికారులను ఏమనాలి.

డా. యం. సురేష్ బాబు

## ఐరోపాలో ఒకే కరెన్సీ...

యూరోపియన్ యూనియన్ (ఈయు) పౌర సమాజం 09 మే రోజున 'యూరోప్ దినోత్సవా న్ని (యూరోప్ డే)' ఘనంగా నిర్వహించుకోవడానికి యూరోప్ దేశాలు సిద్ధంగా ఉన్నాయి. యూరోప్ ప్రాంతంలో 44 దేశాలు ఉండగా, యూరోపియన్ యూనియన్‌లో జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, స్వీడెన్, డెన్మార్క్, బెల్జియమ్, బర్గేరియా లాంటి 27 దేశాలు మాత్రమే సభ్యులుగా ఉన్నారు. 2002లో ఇయు దేశాలు 'యూరో' కరెన్సీని ఆమోదించి అమలులోకి తేవడం ఓ గొప్ప విశేషం. యూరోప్ సమాజం అనేక స్థాయి ల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, గతాన్ని విశ్లేషించుకొని రేపటి వెలుగుల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరుగుతుంది. ఇయు పార్లమెంట్, కమీషన్, ఇతర ప్రముఖ సంస్థలతో పాటు ప్రపంచ పౌర సమాజం కూడా యూరోప్ దినం పాటించుట ఆనవాయితీగా వస్తున్నది.

**షూమన్ డిక్లరేషన్‌కు గుర్తుగా:** యూరోప్‌లో రాజకీయ ఏకీకరణ కోసం 09 మే 1950 రోజున ప్రయత్నించిన 'రాబర్ట్ షుమన్' ప్రతిపాదించిన 'షూమన్ డిక్లరేషన్'కు గుర్తుగా 09 మే రోజున 'యూరోప్ డే'గా 1985 నుంచి నిర్వహించుట జరుగుతున్నది. షూమన్ ప్రతిపాదనలతోనే 'యూరోపియన్ యూనియన్' భావన మొలకెత్తింది. యూరోప్‌లోని ఫ్రెంచ్, జర్మనీ దేశాలు బొగ్గు, స్టీల్ పరిశ్రమలను ఏకం చేసి ''యూరోపియన్ కోల్ అండ్ స్టీల్ కమ్యూనిటీ' నీడన చేర్చి ఉత్పత్తులు చేయడం 18 ఏప్రిల్ 1951న ప్రారంభమైంది. యూరోప్ దినం వేదికగా యూరోపియన్ సమాజం చర్చలు, ఉపన్యాసాలు, నాటికలు, కచేరీలు, వేడుకలు లాంటి పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తా రు. ఆధునిక యూరోపియన్ సమాజం ముందు న్న సవాళ్ళను విశ్లేషిస్తూ, ప్రజాక్షేమం వైపుకు ప్రగతి దారులు వేయుటకు కృషి చేయటం జరుగుతుంది.

**యూరోప్‌లో శాంతి, ఐక్యత కోసం:** యూరోప్‌లో శాంతి, ఐక్యత (పీస్ అండ్ యునిటీ ఇన్ యూరోప్)' కోసం 05 మే రోజున 'కౌన్సిల్ ఆఫ్ యూరోప్', 09 మే రోజున 'యూరోపియన్ యూనియన్' ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకుంటారు.

05 మే 1949న 'కౌన్సిల్ ఆఫ్ యూరోప్' ఏర్పడిన తరువాత 1964 నుంచి 'యూరోప్ కౌన్సిల్ దినం' నిర్వహించబడుతున్నది. యూరోప్ డే వేడుకల్లో భాగంగా బ్రెజెల్స్, స్ట్రాస్‌బర్గ్ నగరాల్లోని ఈయూ సంస్థలను (యూరోపియన్ పార్లమెంట్, కౌన్సిల్ ఆఫ్ ఈయూ, యూరోపియన్ కమీషన్, యూరోపియన్ ఎకనమిక్ అండ్ సోషల్ కమిటీ, యూరోపియన్ కమిటీ ఆఫ్ ది రీజియన్) ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంచుట జరుగుతుంది. ఇయు సభ్యదేశాలు ఆధునికత వైపుకు కలిసి కట్టుగా ఐక్యతా మంత్రంతో సమగ్రాభివృద్ధి, శాంతియుత సహజీవనం దిశగా అడుగులు వేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకు ఒదాం.

(09 మే 'యూరోప్ దినం' )

## వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు

తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వేసవి సెలవుల్లో పూర్తి చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసి), ఉపాధ్యాయ సంఘా ల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ( ఆర్. యు.పి.పి) తెలంగాణ మిగతా ఉపాధ్యాయ సంఘా లు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. మే 13 న పార్లమెంటు ఎన్నికల తరువాత ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలకు షెడ్యూల్ విడుదల చేసి పాఠశాలలు తెరిచేసరికి కొత్త ఉపాధ్యాయులు విద్యాసంవత్సరం (2024–25)ప్రారంభించాలని విద్యా శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశంకి, తెలంగాణ పాఠశాల డైరెక్టర్, కమీషనర్ దేవసేన గారికి ఇతర విద్యా శాఖ అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు.

ఎన్నికల కోడ్ వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల ఇబ్బంది లేకుండా వీలైతే ఎన్నికల కమిషన్ (ఇసి) అనుమతి తీసుకొని తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు మే జూన్ మొదటి వారంలో పూర్తి చేయాలని ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నారు.

**బదిలీలు చేసిన ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు విడుదల చేయాలి:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు సక్రమంగా జరిగాయి. స్కూల్ అసిస్టెంట్ బదిలీలు జరిగాయి కానీ కొంతమంది మాత్రమే కొత్త పాఠశాలలలో చేరారు. చాలామంది విద్యా సంవత్సరం మధ్యలో రిలీవ్ చేస్తే విద్యార్థులకు ఇబ్బందులను ఎదుర్కొవలసి వస్తుందని రిలీవర్ వచ్చిన ఉపాధ్యాయులకు కొత్త పాఠశాలలకు పంపి మిగతా వారికి పాత పాఠశాలలలో పనిచేస్తున్నారు. బదిలీలు తీసుకొని కొత్త పాఠశాలలలో చేరకుండా పాత పాఠశాలలలోనే కొనసాగుతున్న ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు విడుదల చేయాలి.

**భాషోపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలి:**

భాష పండితులు ఉన్నత పాఠశాలలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటూ శ్రమదోపిడికి, వెట్టిచాకిరికి గురయ్యారు. కొంతమంది భాష పండితులుగా ఉద్యోగంలో చేరి భాష పండితులుగా పదవీ విరమణ చేశారు.భాష పండితులకు పదోన్నతులు ఇవ్వడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం ఏమి పడదు. భాష పండితులు స్కూల్ అసిస్టెంట్ వేతనాలకు ఎప్పుడో చేరారు. భాష పండితులు అనేక మంది ఉన్నతోన్నత డిగ్రీలు నాలుగైదు, పిహెచ్.డిలు చేసి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఇన్విజిలేటర్ డ్యూటీలు, పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ లో అసిస్టెంట్ ఎక్జామినర్, చీఫ్ ఎక్జామినర్, ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులుగా అన్ని స్కూల్ అసిస్టెంట్ పనులు చేస్తూ ఎస్‌జిటి ఉపాధ్యాయ మిత్రుల వేతనాలు తీసుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్, మరియు కమీషనర్ దేవసేన మేడం, మిగతా తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ అధికారులు భాషోపాధ్యాయులకు వీలైనంత త్వరగా స్కూల్ అసిస్టెంట్ (భాషలు) గా పదోన్నతులు కల్పించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు, రాష్ట్రీ య ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యుపిపి) తెలంగాణ కోరారు. పదోన్నతుల కోసం ఎన్నికల కమిషన్(ఇసి) నుండి అనుమతి తీసుకొని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వేసవి సెలవుల్లో పూర్తి చేయాలి.

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్

లేఖలు

## పర్యావరణ పరిరక్షణకు అవగాహనా కార్యక్రమాలు

ఆధునిక సాంకేతిక మోజులో అనాగరికంగా అడవులను నరుకుతూ, అవసరానికి మించి ప్లాస్టిక్‌ను వినియోగిస్తూ, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించే పద్ధతులు వాడకపోవడం, చెట్లను పెంచే నైతిక బాధ్యతను విస్మరించడం, భూగ ర్భ జలాలు ఇంకిపోవడం వంటి వివిధ కారణాల వల్ల ప్రశాంతతను పంచాల్సిన ప్రకృతి పర్యావరణం కలుషితమై నేడు సమస్త మానవాళిపై కన్నెర్ర చేసింది.

కుల,మత,వర్గ, వర్ణ,ప్రాంత, జాతులకు అతీతంగా.అందువల్లనే గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, గ్లోబల్ వార్మింగ్, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణంలో అనుకోని పెను మార్పులు, అధిక ఉష్ణోగ్రతలతో వడగాలులు ఇలాంటివి ఎన్నో నేడు మానవ మనుగడనే ప్రశ్నిస్తున్నాయి. శాసిస్తున్నాయి. నేడు త్రాగడానికి మంచినీరు, శ్వాసించడానికి ఆక్సిజన్ దొరకని ఆందోళనకర పరిస్థితుల్లోకొట్టుమిట్టాడుతున్నది.. మనం గర్వంగా చెప్పుకునే 5G ప్రపంచం. ఏం సాధించాం? ఎంత పురోగమించాం? ప్రకృతితో పోటీపడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో 'ఆరడుగుల నేల' ను మరిచిపోతున్నాం. మనమంతా ఈ అవనిపై అతిథులం అనే శాశ్వత సత్యాన్ని కొందరం గ్రహించలేపోతున్నాం. తెలివి, డబ్బు వుందన్న అహంకారమదంతో..!

భవిష్యత్ తరాలకు బ్రతుకునీయాలంటే, బ్రతుకు వుండాలంటే ప్రపంచ దేశాలు, వాటి ప్రభుత్వాలు, పౌరులు సామాజిక బాధ్యతగా, మానవతావాదంతో, ప్రకృతితో స్నేహం చేస్తూ పచ్చదనం పరిమళించేలా చేయాలి. మనం నాటే చెట్ల ఎదుగుదలే మానవ నాగరికత ప్రగతిగా భావించాలి. చెట్లను నాటినట్లు నటించడం మానేయాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా తగ్గించాలి. జల వనరులను సంరక్షించాలి. అడవులను కాపాడుకోవాలి. సాంకేతికంగా ఎదుగుతూనే పర్యావరణం పరిరక్షణపై ప్రపంచదేశాలు కలిసి పనిచేయాలి.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ధరిత్రీ దినోత్సవం, పర్యావరణ దినోత్సవం వంటి రోజుల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు, సామాజిక సేవకులు, మేధావులు, కవులు, కళాకారులు, తదితరులు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల స్థాయిలో విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ రకాల అవగాహనా కార్యక్రమాలు నెలకొల్పి ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలలో ప్రచారం చెయ్యాలి. ప్రకృతి ప్రాణంతో వుంటేనే మనమంతా జీవంతో వుంటాము. లేదంటే ప్రకృతి ప్రదర్శించే విధ్వంసాన్ని ఆపడం అసాధ్యం. 'ప్రకృతి మన అవసరాలను మాత్రమే తీరుస్తుం ది, మన అంతులేని కోరికలను కాదని' ఏనాడో మన మహాత్ముడు గాంధీజీ చెప్పిన మాటే నేడు ప్రపంచం నడవాల్సిన పచ్చని బాట.

ఫిజిక్స్ అరుణ్ కుమార్

09-05-2024
గురువారం
హైదరాబాద్
సంపుటి 26, సంచిక: 319
పేజీలు: 12 | ఖమ్మం : 8+8
కరీంనగర్ : 8+8| మహబూబ్‌నగర్: 12
వెల రూ. 5.00
Published from:
**Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar**



www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
PRAJAPAKSHAM ★







## పసుపుబోర్డు పేరుతో
# ఎన్నాళ్లీ మోసం?



పదేళ్లు అధికారంలో ఉన్న మోదీ ఎన్నికల ముంగిట పసుపుబోర్డు ప్రకటన చేస్తారా?



### గుజరాత్, యుపిలో ప్రకటన చేస్తే, పదేళ్లు నెరవేరకుండా ఉంటుందా?
### నిజామాబాద్, ఆర్మూర్ రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్‌రెడ్డి నిలదీత

**ఆర్మూర్/ నిజామాబాద్**

నిజామాబాద్, ఆర్మూర్ రైతులు కూడా ఉత్తరాది రైతుల వలే పోరాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ మోసం చేశారని దుయ్యబట్టారు. ఈ ప్రాంత ప్రజలంటే ప్రధాని మోదీకి చులకన, సులువుగా మోసం చేయొచ్చని భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు కావాలంటే జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బుధవారం రేవంత్‌రెడ్డి ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్‌షో, నిజామాబాద్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. నిజామాబాద్ ఎంపిగా పోటీ చేసినప్పుడు వందరోజుల్లో చక్కెర పరిశ్రమలు తెరిపిస్తానని కవిత హామీ ఇచ్చారని సిఎం రేవంత్ గుర్తు చేశారు. రైతులకు మాట ఇచ్చి మోసం చేస్తే, బండకేసి కొడతామని నిజామాబాద్ రైతులు నిరూపించారని ఆయన పేర్కొన్నారు. గెలిచిన 5 నెలల్లో పసుపుబోర్డు తెస్తానని ధర్మపురి అర్వింద్ బాండ్ పేపర్ రాసిచ్చారని, పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారని మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న మోదీ ఎన్నికల ముంగిట పసుపుబోర్డు ప్రకటన చేశారని, గుజరాత్, యుపిలో ప్రకటన చేస్తే,

తరువాయి 8లో

## అకాల వర్షం : అన్నదాతలకు
# పుట్టెడు దుఃఖం



### చేతికొచ్చిన పంటలు నీటిపాలు... దిక్కుతోచని స్థితిలో రైతన్న

**ప్రజాపక్షం/హైదరాబాద్**

అకాల వర్షాలు అన్నదాతలను కడగండ్ల పాలు చేసింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన తర్వాత నీటి పాలైంది. దీంతో అన్నదాత దిక్కు తోచని స్థితిలో పడ్డారు. గడిచిన నెల రోజులుగా ఎండలు దంచికొట్టడంతో పంటకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడిన రైతన్నలు అష్టకష్టాలు పడి పంటను రక్షించుకున్నారు. తీరా ఆ పంట చేతికి వచ్చిన తర్వాత అకాల వర్షం రూపంలో నీటి పాలు కావడంతో పలు జిల్లాలో రైతాంగం లబోదిబోమంటున్నారు. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం సాయంత్రం మొదలు బుధవారం తెల్లవారు జాము వరకు విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో పలు జిల్లాల్లో కోతకు వచ్చిన వరి పంట నేలపాలు కాగా, ఇప్పటికే కోత పూరై కల్లాల్లో ఉన్న ధాన్యం, అదేవిధంగా అమ్మకాన్ని ఐకెపి సెంటర్లలో నిల్వ చేసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. అలాగే పలు చోట్ల ఉరుములు, మెరుపులు, భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. వివిధ జిల్లాలో కూరగాయాల పంటలు సైతం ధ్వంసం కావడంతో రైతన్నలు పుట్టెడు దుఃఖంలో మునిగి పోయారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన పడడంతో ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో కురిసిన అకాల వర్షం కారణంగా కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం, మొక్కజొన్న తడిసి ముద్దయింది. అనుకోకుండా ఒక్కసారిగా గాలి దుమారంతో పాటు వర్షం పడడంతో పలు జిల్లాల్లో ధాన్యపు రాశులపై కప్పిన టార్పాలిన్ కవర్లు కొట్టుకుపోవడంతో ధాన్యం తడిసిపోయింది. కోనుగోలు కేంద్రాల్లో సైతం ఇదే పరిస్థితి నెలకొంది.



**కూరగాయాల పంటలకు భారీ నష్టం :**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని చుట్టుపక్కల ఉన్న జిల్లాలైన రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ –మల్కాజ్‌గిరి, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ యాద్రాద్రి భువనగిరి, నల్గొండ, మహబూబ్ నగర్, నారాయణపేట తదితర జిల్లాల్లో కూరగాయాలను పెద్ద ఎత్తున పండిస్తారు. అయితే ఆకాల వర్షాలతో ఆయా జిల్లాలోని పలు ప్రాంతాల్లో టామాటా, వంకాయ, బెండ కాయతో పాటు ముఖ్యంగా ఆకుల కూరల పంటలు భారీ ధ్వంసం అయ్యాయి. దీంతో బుధవారం నగరంలో కూరగాయాల ధరలు సల్పంగా పెరిగాయి. అసలే ఎండకాలం కావడంతో, చేతికొచ్చిన కూరగాయాల పంటలు ధ్వసం కావడంతోఈ ప్రభావంతో రానున్న రోజుల్లో నగరంలో కూరగాయాల ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణం**
అధికారుల నిర్లక్ష్యం వల్లె చేతికి వచ్చిన తమ పంట నీటిపాలైందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం

తరువాయి 7లో

## తడిసిన ధాన్యాన్ని ‘ఎంఎస్‌పి’కే కొంటాం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన



**ప్రజాపక్షం / హైదరాబాద్**

తడిసిన ధాన్యం ఎంఎస్‌పి ధరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మిల్లర్లు తరుగు ఎక్కువ తీసుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందని, తరుగు తీసే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు విషయంలో గత ఏడాది కంటే ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేశామని, చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద

తరువాయి 7లో

## రంగంలోకి పౌరసరఫరా శాఖ



**ప్రజాపక్షం / హైదరాబాద్**

అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. వర్షాల కారణంగా ధాన్యం తడిసినా, ఇతర పంటలు నష్టపోయినా ఎవరూ ఆధైర్య పడాల్సిన అవసరం లేద ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా నిచ్చింది.

**రంగంలోకి పౌరసరఫరాల శాఖ కమిషనర్**
అకాల వర్షాల తో తడిసి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఐపిఎస్ అధికారి డి.ఎస్.చౌహాన్

తరువాయి 7లో




## మాదిగలకు ఇచ్చిన హామీకి
# కట్టుబడి ఉన్నాం

### దళితులకు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మోసం
### రాష్ట్రంలో ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధం
### వరంగల్, సిరిసిల్ల సభల్లో ప్రధాని మోదీ విమర్శ

**ప్రజపక్షం/వరంగల్/ రాజన్నసిరిసిల్ల**

మతం ఆధారంగా రిజర్వేన్లు అంగీకరించబోమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లా మామునూరు సమీపంలోని లక్ష్మి పురం, రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించిన సభలో మోదీ మాట్లాడారు. ఇండియా కూటమి రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదని, ఎస్‌సి, ఎస్‌టి, బిసిల రిజర్వేన్లను ముస్లింలకు పంచుతామని చెబుతున్నదని అన్నారు. ‘మీ రిజర్వేన్లను ముస్లింలకు పంచితే మీరు ఊరుకుంటారా’ అని ప్రజలనుద్దేశించి ప్రశ్నించారు. మాదిగలకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు. దళితులకు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మోసం చేస్తున్నయని, తాము వారికి న్యాయం చేస్తున్నామని అన్నారు. తాము ద్రౌపది ముర్మ, రామ్‌నాథ్ కోవింద్‌లను రాష్ట్రపతులుగా చేశామన్నారు. శరీరం రంగును బట్టి వివక్షత ప్రదర్శించడం సరికాదని, తాము ఆదివాసీ బిడ్డ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేస్తే కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకించిందో ఇప్పుడు అర్థమవుతున్నదని, అమెరికాలో యువరాజు రాహుల్‌గాంధీ మిత్రుడు శ్యామ్ ఫిట్రోడా నల్లగా ఉండే వారు ఆఫ్రికా వారని అన్నారని, అది తనకు కోపం తెప్పించిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన

తరువాయి 7లో

## కాంగ్రెస్.. అరచేతిలో
# వైకుంఠం చూపింది

### ఈ ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి పనిచేయడం లేదు : మాజీ సిఎం కెసిఆర్

**ప్రజాపక్షం/నర్సాపూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి నాటినుంచి ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయడం లేదని, మోసపూరిత మాటలు చెప్పి ప్రజల నుంచి ఓట్లు దండుకొని అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసం చేసిందని బిఆర్‌ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు బుధవారం రాత్రి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్‌లో రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీని కూడా అమలుపరచలేదని విమర్శించారు. కరెంటు సక్రమంగా రావడం లేదని అన్నారు. మల్లన్న సాగర్ నుంచి రైతులకు సాగునీరు అందించే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి పైసా లాభం కూడా చేయలేదని అన్నారు. ఆయన ఎజెండాలో పేదల సంక్షేమమే లేదని మండిపడ్డారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న 750 మంది రైతులను చంపిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. తను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కోరి హల్దీ వాగుపై మంజీరా నదిపై పది చెక్ డ్యాములు నిర్మించడం జరిగిందన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి 25 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఇవ్వకుండా తిరిగి తీసుకుందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేలు చేశానని అన్నారు. ముసలితనానికి కుసుమ గుడాలు అన్నట్లుగా 70 ఏళ్ల వయసులో ఏమి సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెసులోకి వెళ్లాడని అన్నారు. తన సర్వే ప్రకారం మెదక్ బిఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కెసిఆర్ దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వై చైర్మన్ నయీముద్దీన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీటీసీలు పబ్బ మహేష్ గుప్తా, బాబ్య నాయక్, టిఆర్‌ఎస్ నాయకులు రమణ గౌడ్, చంద్రశేఖర్ సత్యం గౌడ్, బిక్షపతి, షేక్ హుస్సేన్, రామ్ చందర్, గోపి గౌరె వెంకట్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జూన్ 5న కాంగ్రెస్‌లోకి
# 25 మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

### జూన్ 2 తర్వాత తెలంగాణ భవన్‌కు ఇక తాళం
### రాష్ట్రంలో పక్కాగా 14 ఎంపి స్థానాల్లో గెలుస్తాం
### ‘మీట్ ది ప్రెస్’లో మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ప్రజాపక్షం / హైదరాబాద్**

బిఆర్‌ఎస్‌కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు జూన్ 5వ తేదీన కాంగ్రెస్‌లోకి చేరబోతున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ 25 మంది పేర్లు చెప్పేందుకు కూడా తాను రెడీగా ఉన్నానని మంత్రి తేల్చి చెప్పారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్ కబ్ల్ లో బుధవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో పక్కాగా 14 ఎంపి స్థానాల్లో గెలుస్తామని, దీంతో వచ్చే నెల జూన్ 2వ తేదీ తర్వాత ఇక తెలంగాణ భవన్ కు తాళం పడటం ఖాయమని ఇకప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ 64 మంది ఎమ్మెల్యేలతో చెక్కుచెదరకుండా ఉందన్నారు. బిఆర్‌ఎస్ నేతలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు వారికివారిగా వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పారు. రానున్న పదేళ్ళపాటు

తరువాయి 7లో



## గోడ కూలి ఏడుగురు కార్మికుల దుర్మరణం

### బిల్డర్ సహా ఐదుగురిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** గోడ కూలి ఏడుగురు కార్మికులు దుర్మరణం పాలైన ఘటన గ్రేటర్ హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, రేణుక ఎల్లమ్మ కాలనీలో రైజ్ డెవలపర్స్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ సర్వే

తరువాయి 8లో

## హర్యానా బిజెపి సర్కార్‌కు మరోదెబ్బ

### ప్రభుత్వం ఏర్పాటు చేస్తే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామన్న బిజెపి మాజీ మిత్రపక్షం జెజెపి



**హర్యానా :** హర్యానా బిజెపి ప్రభుత్వానికి దెబ్బ మీద దెబ్బ పడింది. ఇప్పటికే బిజెపికి మద్దతు ఉపసంహరించుకున్న మాజీ మిత్ర పక్షం జననాయక్ జనతా పార్టీ(జెజెపి) తాజాగా బిజెపి ప్రభుత్వాన్ని కూలదోయడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తామని ప్రకటించింది. ముగ్గురు స్వతంత్ర ఎంఎల్‌ఏలు మంగళవారం నాడు మద్దతును ఉప సంహరించుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలో పడిన మరుసటి రోజే జెజెపి కీలక ప్రకటన చేసింది. హిసార్‌లో జెజెపి నాయకుడు దుశ్యంత్ చౌతాలా బుధవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ సైనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడితే, తాము ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తామని తెలిపారు. ప్రస్తుత శాసనసభలో సభ్యుల సంఖ్య ఆధారంగా ప్రతిపక్ష నాయకులు భూపీందర్ సింగ్ హుడ్డా ప్రస్తుత ఎన్నికల సమయంలోనే ప్రభుత్వాన్ని దింపేందుకు చర్యలు తీసుకుంటే, వెలుపల నుండి మద్దతిచ్చే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేయాల్సి ఉందన్నారు. బిజెపితో పొత్తును పునరుద్ధరించే అవకాశం ఏ మాత్రం లేదని స్పష్టం చేశారు. సిఎం నాయబ్ సింగ్ సైనీ మెజారిటీనైనా నిరూపించుకోవాలని లేదా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం 90 మంది సభ్యులతో కూడిన హర్యానా శాసనసభలో ప్రస్తుతం 88 మంది సభ్యులు ఉన్నారు. రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. బిజెపికి 40, కాంగ్రెస్‌కు 30, జెజెపికి 10 మంది ఎంఎల్‌ఏలు ఉన్నారు. ఐఎన్‌ఎల్‌డి, హర్యానా లోక్‌హిత్ పార్టీలు చెరొక సభ్యులు, ఆరుగరు స్వతంత్రులు ఉన్నారు. ప్రభుత్వానికి ఇద్దరు ఇండిపెండెంట్ ఎంఎల్‌ఏలు మద్దతిస్తున్నారు. కాగా, తమ ప్రభుత్వానికి ఇబ్బందేమి లేదని, బలంగా పని చేస్తోందని సిర్సాలో బిజెపి ప్రచారంలో ఉన్న సిఎం సైనా మీడియాతో అన్నారు. చండీగఢ్‌లో స్పీకర్ జ్ఞాన్ చంద్ గుప్తా మాట్లాడుతూ సైనీ ప్రభుత్వం ఇప్పటికే మార్చి13న

తరువాయి 8లో

## ఐఓసి చైర్మన్ పదవికి
# శామ్ పిట్రోడా రాజీనామా

### తక్షణం ఆమోదం తెలిపిన ఖర్గే



**న్యూఢిల్లీ :** వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తు పార్టీకి నష్టం కలిగిస్తున్న కాంగ్రెస్ నాయకుడు శామ్ పిట్రోడా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసి) ఛైర్మన్ పదవికి బుధవారం రాజీనామా చేశారు. ఆయన రాజీనామా పత్రాన్ని భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వెంటనే ఆమోదించారు. కాంగ్రెస్‌పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఎక్స్ వేదికగా ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. శామ్ పిట్రోడా తనంతట తానుగా పదవి నుండి వైదొలగారని ఆయన పేర్కొన్నారు. 18వ సార్వత్రిక ఎన్నికల్లో ‘ఇండియా’ కూటమికి, కాంగ్రెస్‌పార్టీకి సానుకూల వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్న తరుణంలో శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు అధికారపక్షంలో ఉన్న బిజెపికి దివ్యాస్త్రాలుగా మారుతూ ఉండటంతో కాంగ్రెస్‌పార్టీ ఆయనపై ఆగ్రహంతో ఉంది. పార్టీ మనోగతాన్ని గ్రహించిన శామ్ పిట్రోడా తనకు తానుగా స్వచ్ఛందంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ పదవికి రాజీనామా చేశారు. భారతదేశంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలు విభిన్న రంగుల్లో ఉంటారంటూ తాజాగా చేసిన జాతి పరమైన, వివక్షపూరిత వ్యాఖ్యలు కాంగ్రెస్‌పార్టీకి ఈ ఎన్నికల సమయంలో నష్టం కలిగించేవిగా మారాయి. తొలుత ఆయన వారసత్వ పన్నుపై కూడా

తరువాయి 8లో

**FORMAT C-2**

*(for political party to publish in website, newspapers, TV)*

Declaration about criminal antecedents of candidates set up by the party

*(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011*
*(Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)*

**Name of Political Party : INDIAN NATIONAL CONGRESS**

**Name of Election : GENERAL ELECTION TO LOK SABHA - 2024**

**Name of State/ UT : TELANGANA STATE**

| 1. | Name of the Constituency | 01-ADILABAD |
|---|---|---|
| | Name of the candidate | SMT. ATHRAM SUGUNA |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | Cr. No. 245/2017 in P.S. Utnoor | U/S. 147, 188, 332, 353, 427, 120-B, 307, 153-A IPC Sec 3 of PDPP Act |
| 2) | Cr. No.246/2017 in P.S.Utnoor | U/S. 147, 188, 353, 427, 120-B, 307 153-A IPC Sec 3 of PDPP Act |
| 3) | Cr. No247/17 in P.S.Utnoor | U/S. 147, 188, 353, 427, 120-B, 307, 153-A IPC Sec 3 of PDPP Act |
| 4) | Cr. No249/17 in P.S.Utnoor | U/S.147, 448, 427, 120-B,188 IPC |
| 5) | Cr. No250/17 in P.S.Utnoor | U/S.457, 380, 307, 120-B IPC |
| 6) | Cr. No251/17 in P.S.Utnoor | U/S 457, 380, 435, 120-B,188 IPC |
| 7) | Cr. No252/17 in P.S.Utnoor | U/S 457, 380, 435, 120-B, 188 IPC |
| 8) | Cr. No253/17 in P.S.Utnoor | U/S 395, 398, 120-B, 188 IPC |
| 9) | Cr. No254/17 in P.S.Utnoor | U/S 457, 380, 435, 120-B,188 IPC |
| 10) | Cr. No255/17 in P.S.Utnoor | U/S 457, 380, 435, 120-B, 188 IPC |
| 11) | Cr. No256/17 in P.S.Utnoor | U/S 395, 398, 120-B, 188 IPC |
| 12) | Cr. No257/17 in P.S.Utnoor | U/S. 395, 398, 120-B, 188 IPC |
| 13) | Cr. No258/17 in P.S.Utnoor | U/S.448, 427, 120-B, 188 IPC |
| 14) | Cr. No259/17 in P.S.Utnoor | U/S. 427, 120-B, 188 IPC |
| 15) | Cr. No260/17 in P.S.Utnoor | U/S. 395, 398, 427, 120-B 188 IPC |
| 16) | Cr. No261/17 in P.S.Utnoor | U/S. 395, 398, 120-B,188 IPC |
| 17) | Cr. No262/17 in P.S.Utnoor | U/S 447, 427, 307, 120-B 188 IPC |
| 18) | Cr. No263/17 in P.S.Utnoor | 395, 398, 427, 120-B 188 IPC |
| 19) | Cr. No264/17 in P.S.Utnoor | 395, 398, 120-B,188, 427 IPC |
| 20) | Cr. No265/17 in P.S.Utnoor | U/S. 447, 448, 427, 307, 120-B, 188 IPC |
| 21) | Cr. No266/17 in P.S.Utnoor | U/S 448,427,120-B,188 IPC |
| 22) | Cr. No267/17 in P.S.Utnoor | 395, 398, 120-B, 188, 427 IPC |
| 23) | Cr. No268/17 in P.S.Utnoor | U/S. 447, 427, 435, 120-B,188 IPC |
| 24) | Cr. No269/17 in P.S.Utnoor | U/S 147, 148, 120-B, 427, 395, 436 r/w 149 IPC |
| 25) | Cr. No270/17 in P.S.Utnoor | U/S. 147, 148, 120-B, 427 r/w 149 IPC |
| 26) | Cr. No271/17 in P.S.Utnoor | U/S.147, 148, 427, 120-B,188 r/w 149 IPC |
| 27) | Cr. No272/17 in P.S.Utnoor | U/S 147, 148, 427, 120-B,188 r/w 149 IPC |
| 28) | Cr. No273/17 in P.S.Utnoor | U/S.147, 148, 427, 120-B,188 r/w 149 IPC |
| 29) | Cr. No274/17 in P.S.Utnoor | U/S 147, 148, 427, 435, 120-B, 188 r/w 149 IPC |
| 30) | Cr. No275/17 in P.S.Utnoor | U/S 147, 427, 120-B, 435, 188 r/w 149 IPC |
| 31) | Cr. No276/17 in P.S.Utnoor | U/S.147, 148, 307, 120-B, 188 r/w 149 IPC |
| 32) | Cr. No277/17 in P.S.Utnoor | U/S. 144, 147, 148, 427, 436, 395, 120-B, 188 r/w 149 IPC |
| 33) | Cr. No278/17 in P.S.Utnoor | U/S.144, 147, 427, 436, 120-B, 188 r/w 149 IPC |
| 34) | Cr. No279/17 in P.S.Utnoor | 144, 147, 148, 427, 436, 395, 120-B, 188 r/w 149 IPC |
| 35) | Cr. No281/17 in P.S.Utnoor | U/S.120-b, 147, 148, 324 ,307, 505(2) r/w 34 IPC |
| 36) | Cr. No283/17 in P.S.Utnoor | U/S 147, 148, 427, 436, 120-B,188, r/w 149 IPC |
| 37) | Cr. No. 284/17 in P.S.Utnoor | U/S.147, 148, 427, 436, 120-B, 188, r/w 149 IPC |
| 38) | Cr. No.285/17 in P.S.Utnoor | U/S 147, 148, 427, 436, 120-B, 188,r/w 149 IPC |
| 39) | Cr. No.287/17 in P.S.Utnoor | U/S 147,148,427,120-B,188 r/w 149 IPC |
| 40) | Cr. No.293/17 in P.S.Utnoor | U/S.147,148,448,427,324,436,188 r/w 149 IPC |
| 41) | Cr.No.91/11 in P.S. Utnoor, CC. No. 197/20212 in JFCM Utnoor | U/S.143,186,283,341,149 IPC |
| 42) | Cr. No.227/17 in P.S.Utnoor, CC. No. 32/2020 in JFCM Utnoor | U/S 188 r/w 34 IPC |
| 43) | Cr. No.150/18 in P.S.Utnoor, CC. No. 306/2021 in JFCM Utnoor | U/S.188,143,341,186,290 r/w 149 IPC |
| 44) | Cr. No.177/18 in P.S.Utnoor, CC. No. 279/2021 in JFCM Utnoor | U/S.143,186,188,149 IPC |
| 45) | Cr.No.168 /17 in P.S.Utnoor, CC. No. 388/2021 in JFCM Utnoor | U/S188,341 r/w 149 IPC |
| 46) | Cr. No.261/19 in P.S.Utnoor, CC. No. 31/2020 in JFCM Utnoor | U/S. 384,294-B,506 r/w 34 IPC |
| 47) | Cr. No.254/19 in P.S.Utnoor, CC. No. 481/2021 in JFCM Utnoor | U/S147,353,448,341 r/w 149 IPC |
| 48) | Cr.No.55/18 in P.S. Indervelly | U/S.120-b, 188, 143 r/w 149 IPC |
| 49) | Cr. 32/20 in P.S.Utnoor | U/S. 151 IPC |
| 50) | Cr. No. 35/17 in Sirpur (U) Dist. Asifabad | U/S 147,188 r/w 149 IPC |
| 51) | Cr. No. 169/20 in P.S. Thdvai, Dist. Mulugu. | U/S.120b IPC, 10,13,17,18,18(B),40 UAA, 8(I)(II), T |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 2. | Name of the Constituency | 04-NIZAMABAD |
|---|---|---|
| | Name of the candidate | THATIPARTHI JEEVAN REDDY |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | C.C.No. 551 of 2019, Spl. Mobile Court (PCR) Karimnagar (For Appearance on 08-05-2024) | Sec.188, I7I G) IPC (FIR. No. 107/2018 P.S. Sarangapoor)<br>Allegation that on 26-II-2018 T.Jeevan Reddy along with Gaddar held Road show in Pembalta Laxmidevpally, Rachapally villages without taking proper permission from Returning Officer and violated Model code Conduct. |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 3. | Name of the Constituency | 05-ZAHIRABAD |
|---|---|---|
| | Name of the candidate | SURESH SHETKAR |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | CRLP No. 2385 of 2020, Hon'ble of High Court vide IA No.2 of 2020 | Cr.No.107/2020, U/s, 406, 409, 420 r/w 34 IPC, 156(3), Cr.P.C. of PS Narayankhed |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 4. | Name of the Constituency | 06-MEDAK |
|---|---|---|
| | Name of the candidate | NEELAM MADHU |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | FIR.No.477/2033:Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec.145,151,186,188,341 r/w sec.149 of IPC |
| 2) | FIR.No.691/2033:Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec.145,151,186,188,341 r/w sec.149 of IPC |
| 3) | FIR.No.85/2033: Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec.147,148,109,452,324,306/ 511 r/w Sec. 149 of IPC |
| 4) | FIR.No.284/2033:Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec. 120B,420, 468,471,447,427,506 r/w 34 of IPC |
| 5) | FIR.No.191/2033: Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec. 188,290 Of IPC and Sec.3 of PDPP Act |
| 6) | FIR.No.192/2033: Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec.143,332,506,188,109 r/w Sec. 149 of IPC |
| 7) | FIR.No.338/2022: Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec.420,406,120B,447 of IPC |
| 8) | FIR.No.149/2022: Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec.120B,420,406,504,416,423,464,471,506 r/w Sec.34 of IPC |
| 9) | FIR.No.687/2021: Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec.420 of IPC |
| 10) | FIR.No.376/2021: Investigation Stage, Hon'ble JFCM at Sangareddy | Sec.447,427,504 &506 of IPC |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 5. | Name of the Constituency | 08-SECUNDERABAD |
|---|---|---|
| | Name of the candidate | DANAM NAGENDER |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | CC No. 120/2020, Hon'ble Special Sessions Judge for Trial of Criminal Cases Relating to Elected Mp's&MLA's of the The State of Telangana, Hyderabad | Allegation of Voluntarily Causing Hurt & Criminal Intimidation |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | CRLA No. 279/2021 pending on the file of the Hon'ble High Court of Telangana, Hyderabad, 07-07-2021 | The Hon'ble High Court in I.A.No. 1 of 2021 in CRLA No. 279 of 2021 suspended the sentence imposed by Trial court till the disposal of the CRLA No. 279 of 2021 vide its order Dt. 28/07/2021. The appeal is pending for disposal before the Hon'ble High court. | -NA- |

| 6. | Name of the Constituency | 09-HYDERABAD |
|---|---|---|
| | Name of the candidate | MOHAMMED WALIULLAH SAMEER |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | Case still under investigation chart sheet not filed, FIR No. 347/2023, Chevella PS, Cyberabad, Telangana. | Case for trespass cheating and breach of trust (420, 406, 447, 427, 506, r/w 34 IPC 156 (3) Cr. PC) |
| 2) | Case still under investigation, FIR No. 179/2003, Masab Tank PS, Hyderabad, Telangana. | Case related for cheating and breach of trust (506, 420, 406, 34 IPC) |
| 3) | CC No. CC/0301694/2018, II Addl. Junior Civil Judge-Cum-XII Addl Metropolitan Magistrate, FIR No. 78/2017, Moinabad PS, Cyberabad, Telangana. | Case filed related to trespass, criminal intimidation (447, 506, 290) |
| 4) | CC No. CC/617/2022 II Addl. Junior Civil Judge-Cum-XII Addl Metropolitan Magistrate, FIR No. 143/2021, Moinabad PS, Cyberabad, Telangana. | Case related for cheating and breach of trust (406, 420) |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 7. | Name of the Constituency | 10-CHEVELLA |
|---|---|---|
| | Name of the candidate | Dr. GADDAM RANJITH REDDY |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | 87/2024, Banjara Hills PS, Hyderabad District, 3rdACMM Court, Nampally, Hyderabad. | Offence under Section 504 of the Indian Penal Code. |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 8. | Name of the Constituency | 11-MAHABUBNAGAR |
|---|---|---|
| | Name of the candidate | CHALLA VAMSI CHAND REDDY |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | CRLA 216/2021, High Court of Telangana. | Unlawful assembly, Obstructing public servant. (U/s,143,341, r/w149IPC). |

(తరువాయి 5వ పేజీలో)

(4వ పేజీ తరువాయి..)

| | | |
|---|---|---|
| 2) | STC.No.942/2020, 1st Class, Judicial Magistrate, Kalwakurthy, Nagarkurnool Dist. Telangana State. | Dis Obedience to order duly promulgated by a public servant U/s.188 IPC. |
| 3) | C C No.35/2020, 2-III, Addl Jr. Civil Judge cum III-Adl. JMFC, Mahabubnagar. | Wrongfully restrains, Mischief causing loss or damage, U/s.341,342,427, r/w 34 IPC. |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | 24/03/2021, C.C.No.5/2019, Spl. Sessions Judge, Hyderabad. C.C.No. 5/2019, Spl. Sessions Judge, Hyderabad, Appealed in the High Court of Telangana State, Hyderabad. Case No. CRLA 216/2021 | 24/03/2021, Sentenced to pay Rs.3500/- fine, in C.C.No.5/2019, Spl. Sessions Judge, Hyderabad, | -NA- |

| 9. | | |
|---|---|---|
| | Name of the Constituency | 12-NAGAR KURNOOL |
| | Name of the candidate | Dr. MALLU RAVI |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | CC No.241/2008 (old) CC No.114/2015 JFCM Court, Kollapur, TG, JFCM Court, Kollapur, TG | Cr.No.86/2005 PS Pedda Kothapally, TG, |
| 2) | JFCM Court Mahabubnagar | Crime no.268/2017 dated; 13/05/2013 PS Jadcherla, TG |
| 3) | CC No.340 of 2018 JFCM Court, Mahabubnagar | FIR No.285/2017 dated 28/08/2017 PS Jadcherla, TG |
| 4) | CR.No.292 of 2022 dated 16/06/2022, XIV Addl. Metropolitan Magistrate Court: Nampally | U/S 143.145,147 R/W149. 120B, 341, 336, 427, 152, 153, 506 of IPC and Sec 3 0f PDPP Act |
| 5) | Cr.No.2192/2022, JFCM Court, Nampally | Cr.No.2192/2022 of cybercrime Police station, Hyderabad |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | Crime no. 292 of 2022 was Registered by Punjagutta Sub Inspector of Police on 16/06/2022. On 12/01/2023 I replied to the notice issued under section 41-A of CRPC dated 04/01/2023. | -NA- | -NA- |

| 10. | | |
|---|---|---|
| | Name of the Constituency | 13-NALGONDA |
| | Name of the candidate | KUNDURU RAGHUVEER REDDY |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | FIR No.119/2021; dt: 10-04-2021, U/s 173 Cr.P.C,, JFCM, Nidamanooru | Offence: U/s 269, 188 IPC & Sec 57 Disaster Management Act. |
| 2) | FIR No. 88/2024, PS Miryalaguda date: 03-04-2024 | 188 IPC |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 11. | | |
|---|---|---|
| | Name of the Constituency | 14-BHONGIR |
| | Name of the candidate | CHAMALA KIRAN KUMAR REDDY |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | CC 258/2022; FIR No. 48/2022; dt: 11-04-2022; PS Shaligouraram, U/s 173 Cr.P.C. JFCM, Nakrekal | U/s 143, 341, 506 R/w 149 IPC & Sec 8 (b) National Highway Act-1956 |
| 2) | FIR 217/2023; dt: 04-11-2023, Sec r/w 177 M.V. Act at Begum bazar Police Station | U/s 171 (C) r/w 171(F), 153, 505 (1) (b) (c) IPC 21/76 CP Act |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 12. | | |
|---|---|---|
| | Name of the Constituency | 16-MAHABUBABAD |
| | Name of the candidate | PORIKA BALRAM NAIK |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | CC. NI 2091/2020, 102/2019, X Additional Metropolitan Magistrate, Cyberabad | 138, Negotiable instrument act |
| 2) | STC NI 3347/2021, X MM. Court, Nampally (Manoranjan) | 138, N.I. Act. |
| 3) | CC No.412/2021, XVII MM Saidapet Court, Chennai | 3820 of IPC (Stay Order by HC, Chennai), Sec 363, 384, 386, 385, 387, 506 (2) of IPC |
| 4) | 102/2019, Principal Judicial First-Class Magistrate, Mahabubabad | Sec 188/341, 149 of IPC |
| 5) | 156/2021, Principal Judicial First-Class Magistrate, Mahabubabad | Sec. 143/147/149/186/188/341 of IP |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

| 13. | | |
|---|---|---|
| | Name of the Constituency | 17-KHAMMAM |
| | Name of the candidate | RAMASAHAYAM RAGHURAM REDDY |

**4(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court, Case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) |
|---|---|---|
| 1) | II Additional JFCM-Cum-13th Additional Metropolitan Magistrate Court at Rajendranagar, Hyderabad, FIR No. 389/2023-PS-Moinabad. | 188, 171 b R/W 171-E IPC & Sec 123 (1) of RP Act. It is alleged that on Dt: 18-11-2023 at about 3.45 PM while flying squad in view of forth coming assembly election, checking the vehicles, at Aziznagar, they found 6 cars with Rs.7.50 Crores. |

**5(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| | -NA- | -NA- | -NA- |

**T.KUMAR RAO**
Sr. Vice President
Authorized Signatory

# ప్రజాస్వామ్యమా? నియంతృత్వమా?

**పెను సంక్షోభంలో రాజ్యాంగం**
**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** భారత రాజ్యాంగం పెను సంక్షోభంలో పడుతున్న ప్రత్యేక సంధర్భంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సిపిఐజిల్లాకార్యదర్శి మర్రి వెంకటస్వామితో కలిసి బుధవారం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ఉండాలా? నియంతృత్వం ఉండాలా? అని తేల్చుకోవాల్సిన సంధర్భంగా దేశప్రజలకు ఏర్పడిందన్నారు. బిజెపి పాలనలో నిత్యావసర ధరలు పెరిగాయన్నారు. ఇండియా కూటమి గెలిస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం జరుగుతుందన్నారు. చట్టసభల్లో వెనుకబడ్డ వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. బండి సంజయ్ కరీంనగర్‌కు 2500 కోట్ల నిధులతో ఎక్కడ అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. బిజెపిది దేవుని ఫోటోలు అడ్డుపెట్టుకుని ఓట్లు అడిగే రాజకీయమన్నారు. మతం పేరుతో రాజకీయం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణతో పాటుదేశవ్యాప్తంగా ఇండియా కూటమికి ప్రజలు మద్దతు పలుకుతున్నారని చెప్పారు. సిపిఐ జిల్లాఅధ్యక్షుడుమర్రి వెంకటస్వామి మాట్లాడుతూ బిజెపి దేశంలో మతకల్లోహాలు సృష్టిస్తూ ప్రజలను అశాంతి పాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, తీరాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గోలి బాపిరెడ్డి, గూడెంట లక్ష్మి రాజయ్య, జనార్ధన్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మహేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతన్నకు నష్టం

**భువనగిరి ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్**

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతన్నలు పూర్తిగా నష్టపోతున్నారని భువనగిరి ఎంపీ క్యామ మల్లేష్ అన్నారు. భువనగిరి మండలంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బస్వాపూర్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ వద్ద



అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని బుధవారం ఆయన పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా రెండు నెలలు దాటిన కూడా ధాన్యం కొనుగోలు చేయలేదు తెలిపారు. మా బతుకులు ఆగమైనయ్ అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేట్ సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జనగాం పాండు ఉన్నారు.

# ప్రజల సంక్షేమం మరిచారు..

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్‌కుమార్**



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** దేశంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజేందర్‌రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా సృజన్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉండి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా సంక్షేమాన్ని మరిచి పెట్టుబడి దారి వర్గాలకు కొమ్ము కాస్తున్నారని దుయ్యబాట్టారు. దేశంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టారని ఆరోపించారు. మోదీ బిజెపి ప్రభుత్వం మరోసి అధికారంలోకి రావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలను రాజకీయంగా ఎదుర్కోలేక అధికార దాహంతో సిబిఐ, ఐడి లాంటి దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని రాజకీయంగా నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని మార్చి ఎస్సీ ఎస్టీ, బిసిల రిజర్వేషన్లు మార్చడానికి చీకటి కుట్ర పన్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గొడిశాల తిరుపతి , జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, నాయకులు ఎగుర్ల రమేష్, కీర్తి కుమార్‌న ముత్యం ఆంజనేయులు, రాజయ్య, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

# ప్రలోభాలకు లొంగొద్దు.. స్వేచ్ఛగా ఓటేయండి

**జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్**



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:**రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సారథ్యంలో స్థానిక ఎస్వి ఇంజనీరింగ్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీని యస్‌పి రాహుల్‌హెగ్డే, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిధులు మూర్తి, అంబాసిడర్ దుశ్చర్ల సత్యనారాయణలతో కలసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటు మన జన్మ హక్కుఅని, ఓటు హక్కు ఉన్న యువత తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగంచుకోవాలని, అలాగే ఓటు ఆవశ్యకతపైఇరుగు,పొరుగవాళ్లకు అవగాహణ కల్పించి ఓటు సద్వినియోగం చేసుకునేలా యువత కృషి చేయాలని సూచించారు. ఓటర్లను చైతన్యపరిచేందుకు అవగాహణ ర్యాలీలు 9న కోదాడ 10న హుజూర్‌నగర్,11న తుంగతుర్తి నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు చేపట్టనున్నట్లు తెలిపారు. సూర్యాపేటలో చేపట్టిన ర్యాలీ ఎస్వి ఇంజనీరింగ్ కళాశాల నుండి ప్రారంభమై పాతబస్టాండ్, పిఎస్ఆర్ సెంటర్, వాణిజ్య భవన్, కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ చేరుకుంది. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలని, బైక్ ర్యాలీలో అధికంగా అన్నిశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనడంపై కలెక్టర్ అభినందించారు. ఎస్‌పి రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ ఓటరుకు, ఎన్నికలకు, ఎన్నికల సామాగ్రికి అత్యంత రక్షణ, భద్రత కల్పిస్తున్నాం. ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కు సద్వినియోగం చేసుకుని ఎన్నికలరోజు ఓటు వేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సెలవుదినం అని ఓటును అశ్రద్ధ చేయవద్దని కోరినారు. అనంతరం ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న శాఖలలో మొదటిస్థానంలో విద్యాశాఖ, ద్వితీయ డిఆర్‌డిఏ, తృతీయ మెప్మా, మున్సిపల్‌శాఖలకు మెమోంటోలు అందచేశారు.కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి అశోక్, జడ్‌పి సీఈవో అప్పారావు, డిఆర్‌డిఓ పి.డి మధుసూదన్‌రాజు, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, ఏఎస్‌పి నాగేశ్వరరావు, ట్రైనీ ఎస్‌ఐ రాజేష్ మీనా, సిపివో ఎల్.కిషన్, ఆర్‌డివో వేణుమాదవ్, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, డిఎంహెచ్‌వో కోటాచలం, డిఎస్‌ఓ మోహన్‌బాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే రైతుబంధు ఆపించారు

**వచ్చే ఎన్నికల్లో ఓపిక ఉంటే పోటీ చేస్తా**
**మంత్రి కోమటిరెడ్డి**



**ప్రజాపక్షం/నల్లగొండప్రతినిధి:** అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను అదుకుంటాం సన్న రకం ధాన్యం ఎక్కువ ధరకు కొనే విధంగా చర్యలు చేపట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా తడిసిన ధాన్యం మద్దతు ధరకు కొంటాం రైతు బందు వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే బిఆర్ఎస్, బిజెపి ఓటమి భయంతో రైతు బంధు ఆపించారని రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు ప్రచారం గడువు మూడు రోజులే ఉందని పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేస్తే భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో రైతుల రెండు లక్షలు రుణ మాపి ఆగస్టు 15లోపు చేస్తామని స్పష్టం చేశారు. పంచాయితీ రాజ్ సమన్వయంతో 450 కోట్లతో నియోజక వర్గ అభివృద్ధి జరుగుతుంది. నల్లగొండ నడిబొడ్డున సకల హంగులతో హైదరాబాద్ శిల్ప కళా వేదిక మాదిరి నీలగిరి నిలయం నిర్మిస్తాను. వచ్చే ఎన్నికల్లో తనకు ఓపిక ఉంటే పోటీ చేస్తా లేదంటే మా నాయకులు పోటీలో ఉంటారని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పర్యటన నకిరేకల్ లో ఉండే అవకాశం ఉందన్నారు. దేశంలో పదేళ్ల అధికారంలో ఉన్న మోదీ చెప్పిన మాటలు ఒక్కటికూడా అమలు కాలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే బంద్ అయిన రాష్ట్ర సమితి పార్టీ. కెసిఆర్ గురించి వారి కుటుంబం గురించి తక్కువ మాట్లాడితే మంచిదన్నారు. ఏదేమైనా దేశంలో అత్యధిక స్థానాలను ఇండియా కూటమి గెలుచుకొని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య ఉన్నారు.

# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**మాజీ మంత్రి పువ్వాడ**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పట్ల ప్రజలు అసహనం తో ఉన్నారని ఆయన తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని 23వ డివిజన్ ముస్తఫానగర్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలని పువ్వాడ అజయ్‌కుమార్ అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ఐదు నెలలైనా వాటిని అమలు చేయలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ అంటూ రైతులను మోసం చేసిందన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500 బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మగ్బూల్, నాయకులు ఇలియాజ్, సలీం, జమాల్, లాలా, ఝాన్సీ, శ్రీను, తాహెరా, కరీముల్లా, మునాఫ్, అజ్జు, శ్రావణి, విమల తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి నామినేషన్‌కు నేడే చివరిరోజు



**ప్రజాపక్షం/నల్లగొండ:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నామినేషన్ల గడువు గురువారంతో ముగియనుంది. గత ఏడు రోజుల నుంచి ఎంఎల్‌సి నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. 6వ రోజు బుధవారం 19 అభ్యర్థులు 21 సెట్ల నామినేషన్లను పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్లు వేసిన వారిలో ధర్మసమాజ్ పార్టీ నుండి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ ,విద్యార్థుల రాజకీయ పార్టీ నుండి పాలకూరి అశోక్ కుమార్ , కాంగ్రెస్ నుండి తీన్మార్ మల్లన్న , గోండ్వానా దండకారణ్య పార్టీ నుండి సోడే వెంకటేశ్వర్లు , బిఆర్ఎస్ నుండి ఏనుగుల రాకేష్ , సోషల్ జస్టిస్ పార్టీ నుండి చెన్నా శ్రీకాంత్, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నుండి గుండాల జ్యోతి , బిజెపి నుండి కేదారి మేకల నామినేషన్లను దాఖలు చేయగా స్వతంత్ర అభ్యర్థులు పోతుల ప్రార్థన , గంగిరెడ్డి కోటి రెడ్డి , తేజావత్ వాసుదేవ, భైరవభట్ల శ్రీనివాసరావు, యాతకుల శేఖర్ , దునుకుల వేలాద్రి , గుగులోతు సంతోష్ , రత్నం ప్రవీణ్ , జన్ను భరత్ ,గుగులోతు రాజు నాయక్, పట్టం మల్లికార్జున నామినేషన్లను దాఖలు చేశారు.

# 18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

## వేడెక్కుతున్న విమర్శలు ప్రతివిమర్శలు

లోక్‌సభ ఎన్నికల వేళ వివిధ రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు వేడెక్కుతున్నాయి. 'మీ అమ్మమ్మ ఇందిరా గాంధీ ఒక్క దెబ్బతో ఎమర్జెన్సీ విధించింది' అంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శిస్తే, అసత్య ప్రచారాలు చేయడంలో బిజెపిని మించిన పార్టీ లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అయోధ్యలో రామమందిరాన్ని మూసేస్తుందని, బాబ్రీ మసీదు డిమాండ్‌తో, కేసును తిరగతోడేందుకు ప్రయత్నిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపిస్తే, అలాంటి ఆలోచన తమకు లేదని, ఉద్దేశపూర్వకంగా మత చిచ్చును రెచ్చగొడుతున్నారంటూ కాంగ్రెస్ ఎదురుదాడి చేసింది.





'ఒక్క క్షణంలో పేదరికాన్ని తొలగిస్తానని రాహుల్ చెప్పారు. రాహుల్ జీ.. మీ ట్రాక్ రికార్డు చూడండి.. మీ అమ్మమ్మ కేవలం ఒకే క్షణంలో ఎమర్జెన్సీ విధించారు. ఒకే దెబ్బతో మీ తండ్రి ట్రిపుల్ తలాఖ్‌ను తిరిగి ప్రవేశపెట్టారు. మీ పార్టీ ఒకే దెబ్బతో వెనుకమడిన తరగతుల నుంచి రిజర్వేషన్లను లాక్కుంది' అంటూ లఖీపూర్ ఖేరిలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా విమర్శలు గుప్పించారు. కాగా, ప్రియాంక కూడా అదే స్థాయిలో బిజెపిపై విరుచుకుపడ్డారు. రాహుల్‌పై బిజెపి యంత్రాంగం మొత్తం అసత్య ప్రచారంలో నిమగ్నమైందని ఆరోపించారు. కులం, మతం, గుడి, మసీదు గురించి మాట్లాడుతున్నదే తప్ప, ప్రజలకు సంబంధించిన వాస్తవ సమస్యలను పట్టించుకోవడం లేదని రాయ్‌బరేలీ నియోజకవర్గంలోని తల్వాసలో బుధవారం జరిగిన సభలో పాల్గొన్న ప్రియాంక ఆరోపించారు. కాగా, తెలంగాణలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ అటు కాంగ్రెస్‌ను, ఇటు బిఆర్‌ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు సంధించారు. ఈ రెండు పార్టీలు హైదరాబాద్‌ను ఎంఐఎంకు లీజ్‌కు ఇచ్చారని మోదీ విమర్శించారు. అయోధ్య రామ మందిర అంశాన్ని కాంగ్రెస్ కోర్టులో మళ్లీ సవాలు చేస్తుందని అన్నారు. అయితే, ఈ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉన్నామని, ఒకవేళ కేంద్రంలో అధికారంలోకి వస్తే, దానిని రద్దు చేసే ఆలోచన లేదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ అంశంలో కోర్టు ప్రమేయాన్ని బిజెపి తొలుత ప్రశ్నించిందని, న్యాయ వ్యవస్థపై ఆ పార్టీకి గౌరవం లేదని వ్యాఖ్యానించింది.

### సోనియా వీడియో అప్పీల్

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఎక్కువ శాతం వీడియో సందేశాలను పంపుతున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాల్సిందిగా ఆమె కోరుతున్నారు. 'అబద్ధాలు.. విద్వేషాలు ప్రాతిపదికగా కొనసాగుతున్న బిజెపి పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఆసన్నమైంది. ఆ పార్టీ ఏకపక్ష నిర్ణయాలను ప్రజలు వ్యతిరేకించారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్‌కు ఓటు వేయాలి' అని ఆమె తాజా వీడియోలో ఓటర్లకు అప్పీల్ చేశారు. రాజ్యాంగాన్ని, లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి 'ఇండియా' కూటమి కట్టుబడి ఉందని అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగ రేటు పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనారిటీలకు వ్యతిరేకంగా బిజెపి పని చేస్తున్నదని, వారి హక్కులను కాలరాస్తున్నదని కూడా సోనియా విమర్శించారు. ఈ వీడియోలు కాంగ్రెస్ బహిరంగ సభలతో సమానంగా విస్తృతంగా ప్రజల్లోకి వెళుతున్నాయి.



## పెను మార్పులు.. దేనికి సూచికలు?




గత పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. వీటిలో చాలా వరకూ, మోదీ రాకపూర్వమే తీసుకున్న నిర్ణయాలు, ప్రారంభించిన పథకాల ఫలితమే. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పుడు ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న రెండో దేశంగా, గత ఏడాది ఏప్రిల్‌లో నంబర్ వన్‌గా ఎర్పడిన భారత్‌లో ఉత్పత్తి పెరగడంలో వింత ఏమీ లేదు. అంతకు ముందు ప్రభుత్వాలు వేసిన పునాదుల మీద ఎన్నో అద్భుత మార్పులు సాధ్యమయ్యాయి. కానీ, మోదీ బృందం ఈ మార్పును తనకు అనుకూలంగా మార్చుకుంది. విశేషంగా ప్రచారం చేసుకుంటున్నది. ఒకవైపు కాంగ్రెస్ ప్రకటనలకు హిందూ వ్యతిరేక ధోరణులుగా ముద్రవేస్తూ, మరోవైపు తన పాలనలో ఎంతో సాధించామని మోదీ ప్రకటించుకుంటున్నారు. అక్కడితో ఆగకుండా ఇది కేవలం 'ట్రేలర్' మాత్రమేనని, ఇంతకంటే అద్భుతాలు ఎన్నో జరుగుతాయని పేర్కొంటూ, వరుసగా మూడోసారి తనదే అధికారమన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఇంటర్నెట్ వినియోగం పెరగడం, విమాన ప్రయాణాలు ఎక్కువ కావడం, 420 మిలియన్ల బ్యాంకు ఖాతాలు, 110 మిలియన్ల గ్యాస్ కనెక్షన్లు, 220 మిలియన్ల మంది బీమా పరిధిలోకి రావడం, రహదారుల నిర్మాణ రేటు పెరగడం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుదల వంటి సామాన్యమైన అంశాలను కూడా ఆయన తన ఖాతాలో వేసుకున్నారు. వీటిలో ఏ ఒక్క విషయంలోనూ మోదీ ప్రభుత్వ కృషి లేదు. ఒకవేళ ఉన్నా.. అది అంతంత మాత్రమే. 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నట్టు స్వయంగా వెల్లడించి, అభివృద్ధి ఫలాలు ప్రజలకు దక్కడం లేదనే విషయాన్ని మోదీ చెప్పకనే చెప్పారు. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పెరుగుదలగానీ, ఆర్థిక వ్యవస్థ స్థాయిగానీ, దేశ ప్రజల సంక్షేమం లేదా దేశంలోని ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకు కొలమానాలు కావు. నిజానికి గత దశాబ్ద కాలంలో చోటు చేసుకున్న అనేకానేక మార్పులు దేశ సంక్షేమాన్ని అణగదొక్కాయి. ప్రజాస్వామ్య స్వేచ్ఛను రద్దు చేశాయి. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కేబినెట్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. అధికారాన్ని పూర్తిగా తన చేతుల్లోకి తీసుకున్నారు. పెద్ద నోట్ల రద్దు.. కొవిడ్ 19 నిర్వహణ అనేవి మోదీ ఏకపక్ష నిర్ణయాలకు, అంతా తానేనన్న వైఖరికి నిదర్శనాలు. నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవడానికి క్యూలైన్లలో గంటలు, రోజుల తరబడి నిలబడి, కనీసం వంద మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో లక్షాధికారులు... కోటీశ్వరులు లేరని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నగదు కొరత కారణంగా చాలా మంది కొన్ని నెలలు జీతాలు అందుకోలేకపోయారు. కరోనా గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. పూటగడవక, పొట్టచేత పట్టుకొని పట్టణాలు, నగరాలకు వలస వెళ్లిన ఎంతో మంది కార్మికులు, నిరుపేదలు తమతమ స్వస్థలాలకు వెళ్లే క్రమంలో ఎదుర్కొన్న సమస్యలకు, ఆ సమయంలో చోటు చేసుకున్న విషాదాలకు లెక్కే లేదు. మోదీ హయాంలో పరిపాలన స్థాయిలో, రాజ్యాంగ సంస్థల స్వయం ప్రతిపత్తి దెబ్బతిన్నది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ, ఆదాయపన్ను శాఖ (ఐటి) తదితర సంస్థలను మోదీ గుప్పిట్లో పెట్టుకున్నారన్న ఆరోపణలున్నాయి. దేశంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ, నిష్పాక్షింగా వ్యవహరించాల్సిన భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)పైన కూడా ప్రధాని పెత్తనం చెలాయిస్తున్నాడని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అనేక న్యాయపరమైన నిర్ణయాలు కూడా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నాయంటూ మీడియాలో కథనాలు వస్తునే ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛకు కూడా విఘాతం ఏర్పడుతున్నది. మీడియాను కార్పొరేట్ రంగం నియంత్రించడాన్ని సామాన్యుడు కూడా గమనించగలుగుతున్నాయి. చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే పత్రికలు నిజాయితీగా వ్యవహరిస్తున్నాయి. వాస్తవాలను ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్నాయి. కానీ, అలాంటి పత్రికలు, మీడియా సంస్థలపైనా కేసులు, అరెస్టులు, వేధింపులు నిత్యకృత్యాలయ్యాయి. మత పరమైన వివక్ష, విద్వేషాలు కొనసాగుతునే ఉన్నాయి. భారత దేశంలో మైనారిటీల హక్కులకు భంగం వాటిల్లుతున్నదని హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసి, రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి, దేశాన్ని మత రాజ్యంగా మార్చడానికి ఇప్పటికే బిజెపి రంగం సిద్ధం చేసుకుంది. వరుసగా మూడోసారి కూడా ఆ పార్టీ గెలిస్తే, మోదీకి తాను అజేయుడిననే అభిప్రాయం స్థిరపడుతుంది. పార్లమెంటులో సంఖ్యాబలాన్ని ఉపయోగించి, ఇష్టానుసారంగా వ్యవహరించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఓటర్లు విజ్ఞత ప్రదర్శించకపోతే, దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.





## ఇండియా కూటమిని గెలిపించాలి

### ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** మతాలు విభజిస్తాయే తప్ప సంఘటిత పరవచని, కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కలలు గంటున్న మత రాజ్యం దేశానికి ప్రమాదకరమని, ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూ రు ధర్మేంద్రలుకోరారు. ఎఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపును కాంక్షిస్తూ బస్టాండ్ కూడలి చౌరస్తా ప్రాంతాలలో ఓటర్లకు కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలీ, ధర్మేంద్రలు మాట్లాడుతూ మనువాదమనే విష వృక్షానికి వేళ్లు భూమిలో ఉంటాయని, ఆ వేళ్లు ఆర్‌ఎస్‌ఎస్ అయితే పైకి కనిపించే మొక్క బిజెపి అని విమర్శించారు. మనువాదాన్ని నెత్తిన మోస్తున్న నేటి కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులను ఎలా సంఘటిత పరచగలదోదో దేశ ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గుజరాత్, మణిపూర్ మారణకాండలు వారి పరిపాలనకు అద్దం పడుతున్నాయన్నారు. మతాన్ని ఆసరాగా చేసుకుని పాలించడమే నిర్దాక్షిణ్యంగా దేశంగా దేశ సమైక్యతకు విఘాతం కలిగించడమేనని వారు ఆరోపించారు. మతాలు, కులాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తే ఓట్లు రాలే రోజులు పోయాయనని బండి సంజయ్‌కు హితవు పలికారు. ఏనాడైనా తెలంగాణ విభజన హామీలపై మాట్లాడారా? అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిపై నిధుల కోసం కేంద్రాన్ని నిలదీశారా? పార్లమెంటులో అడిగారా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడే ఎఐవైఎఫ్ యువజన సంఘంగా తాము కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతు ఇస్తూ ఓటర్లకు పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. ఎఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి బోనగిరి మహేందర్, బ్రాహ్మణపెల్లి యుగేందర్, నాయకులు బూడిద చిన్న సదాశివ, రాజ్ కుమార్, వెంకటేష్, చంచల మురళి,భాస్కర్, సంతోష్, తదితరులున్నారు.

## ఉరుకులు..పరుగులు..!
## ఇక మిగిలింది మూడు రోజులే



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగింపు దగ్గరపడింది. ఇక మూడు రోజులు మాత్రమే మిగిలి ఉంది. దీనితో అభ్యర్థులు, ఆయా పార్టీల శ్రేణులు ఉరుకులు..పరుగులు తీస్తున్నాయి. మిగిలిపోయి న గ్రామాలు, పట్టణాల్లో ప్రచారం చేయడంకోసం కుస్తీ పడుతున్నాయి. అగ్రనేతల ప్రచారం ముగియడంతో ఇక క్యాడర్‌పైన నమ్మకంతోనే ముందుకు పోతున్నారు. బూత్ స్థాయిలో ఇంటింటి ప్రచారం ముమ్మరంచేసి ఎండా..వాన అనకుం డా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. చివరకు ఇక క్యాడరే తమకు దిక్కంటూ వారిపైన నమ్మకంతోనే చివరి అంకాన్ని సైతం ఉపయోగిస్తున్నారు. కుల, మత, వృత్తి సంఘాలకు దావత్ లు, డబ్బులు సైతం ముట్టజెప్తున్న పరిస్థితి.

ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరగనుంది. 11 సాయంత్రం ప్రచారం ముగించనున్నారు. ఈ దఫా నువ్వా..నేనా అన్నట్లు రాజకీయ పార్టీలు ప్రచారం నిర్వహించాయి. తెలంగాణవ్యాప్తంగా మూడు పార్టీలు పోటా..పోటీగా ప్రచారం చేసి ఓట్లు రాబట్టడం కోసం కుస్తీ పడ్డాయి. అయితే వరంగల్, భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అభ్యర్థులు మొదటి నుండి ఒకరినిమించి ఒకరు ధీటుగా ప్రచారం చేశారు. నామినేషన్ల సందర్భంగా సభలు నిర్వహించడంతో పాటు ర్యాలీ లు చేశారు. ఈ కార్యక్రమాలకు పెద్దపెద్ద నాయకులే వచ్చారు. మధ్యలోనూ సభలు జరిగాయి. పోలింగ్ 13న జరగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు సైతం సర్వం సిద్ధం చేశారు. రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలోనే ఇవిఎంలను పరిశీలిం చి నియోజకవర్గ కేంద్రాలకు పంపారు. ఒకవైపు రాజకీయ పార్టీ ల ప్రచార సరళిని గమనిస్తూనే మరోవైపు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ముగిసిన అగ్రనాయకుల ప్రచారం**

వరంగల్, భువనగిరి పార్లమెంట్ పరిధిలో అగ్ర నాయకు ల ప్రచారం ముగిసింది. వరంగల్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ కు మద్దతుగా మామునూర్‌లో జరిగిన సభలో ప్రధానమంత్రి మోదీ పాల్గొన్నారు. అంతకు ముందు పెద్దపెద్ద నాయకులే ప్రచారం నిర్వహించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన భుజాలపై వేసుకున్నారు. మడికొండ, రేగొండ, భూపాలపల్లిలో సభలు నిర్వ హించడంతోపాటు హన్మకొండ, వరంగల్‌లో రోడ్‌షోలు చేశారు. కడియం శ్రీహరి తనదైన శైలితో కాంగ్రెస్ నాయక త్వం, క్యాడర్‌ను ఏకంచేసి ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. ఇక బిఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కాంక్షిస్తూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు రోజులు వరంగల్ నగరంలోనే కెప్టెన్ లక్ష్మి కాంతారావు ఇంట్లో మకాం వేశారు. వరంగల్‌లో రోడ్డుషో చేయడంతో పాటు ఖమ్మం, మహబూబాబాద్, కరీంనగర్‌కు ఇక్కడి నుండే వెళ్లారు. ఇక భువనగిరి పార్లమెంట్ పరిధిలోనూ మూడు పార్టీలు ముమ్మర ప్రచారం చేశాయి. అయితే క్యామ మల్లేశం ఎక్కడా కనిపించకపోడంతో బిజెపికి అనుకూలంగా మారాడన్న ప్రచారం జరిగిం ది. మల్లేశంకు మద్దతుగా కెసిఆర్ భువనగిరిలో రోడ్‌షో నిర్వహించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు మరికొందరు తమ భుజాలపై వేసుకొని ప్రచారం చేశారు. ఇక బిజెపి అభ్యర్థికి బూర నర్సయ్యగౌడ్ నామినేషన్ రోజునే కిషన్‌రెడ్డి, లక్ష్మ న్‌తో పాటు కేంద్ర మంత్రి వచ్చారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో పెద్ద సభనే నిర్వయించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరన్‌కుమార్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో నిర్వయించారు. తరువాత పలు చోట్ల సభలు జరిగా యి. మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్ని తానై ముందుకు నడిపిస్తున్నారు. దీప్తి హోటల్ కేంద్రంగా కుల, మత, వృత్తి సంఘాల సమావేశాలు నిర్వయించారు. సోషల్ మీడి యా వేదికగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. భువనగిరిలోనూ చామల కిరన్‌కుమార్‌రెడ్డి ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. బూత్ స్థాయిలోనూ కాంగ్రెస్ క్యాడర్ గత 15 రోజుల నుండి ప్రచారం చేస్తుంది. ఇలా వరంగల్, భువనగిరిలో అగ్రనేతల ప్రచారంతో పాటు స్థానికంగా బూత్ స్థాయి ప్రచారం సైతం బలంగా జరిగింది.

**క్యాడర్‌పైన నమ్మతోనే :** అభ్యర్థులు అన్ని హంగుల్లో ప్రచారం చేశారు. ఉదయం, రాత్రి రోడ్ షోలు పెట్టారు. మధ్యాహ్నం వేల ఇంటర్నల్ మీటింగ్‌లు నిర్వయించారు. కుల, వృత్తి, మత సంఘాలను కలిసి ఓట్లు అడిగారు. వారికి కావల్సినవి ఏర్పాటు చేశారు. బూత్ స్థాయిలోనూ ప్రచారం నిర్వయించారు. ప్రతి బూత్‌కు ఖర్చుల కోసం డబ్బులు పంపిణీ చేశారు. ఇక పోలింగ్ సమయం దగ్గర పడడంతో పూర్తిగా క్యాడర్‌పైనే నమ్మకం పెట్టుకున్నారు. ఓటర్లకు డబ్బులు, మద్యం ఇస్తారా..లేదా అన్నది పక్కకు పెడితే అన్ని పార్టీలు తమ క్యాడర్‌ను నమ్ముకొని పనిచేస్తున్నాయి. పోలింగ్ చివరి వరకు వారే గెలిచినా..ఓడినా..బూత్ స్థాయిలో మెజార్టీ వచ్చినా..రాకపోయినా కారణం అంటు సంకేతాలు ఇచ్చేశారు. దీనితో మండల, గ్రామీణ స్థాయి క్యాడర్ సైతం బలంగా పనిస్తుంది.

**ఇక మిగిలింది మూడు రోజులే**

ఎన్నికల ప్రచారం దగ్గర పడింది. మూడు రోజులు మాత్రమే మిగిలి ఉంది. 13వ తేదీ సోమవారం పోలింగ్ జరగనుండగా 48 గంటల ముందే ప్రచారం నిలిపివేయాలి. అంటే 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగుస్తుంది. గురు, శుక్ర, శని వారం వరకు మాత్రమే సమయంంపండడంతో చివరి అంకంగా అన్ని పార్టీలు ప్రచారంలో కుస్తీ పడుతున్నాయి. ఎక్కడికైతే వెళ్లలేదో అక్కడ ప్రచారం నిర్వయించేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. ఏదీ ఏమైనా ఈ ఎన్నికల్లో బిజెపి, బిఆర్‌ఎస్‌కు ధీటుగా కాంగ్రెస్ మాత్రం గ్రామం, బూత్, ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్‌ను కలిసేందుకు మాత్రం ప్రచారం చేసింది.

## హైదరాబాద్‌లో విజయం ఎవరిదో?









**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎంఐఎంకు కంచుకోటైన హైదరాబాద్ లోకసభ నియోజక వర్గంలో ఈసారి పోటాపోటీ నెలకొంది. ఈ ఎన్నికల్లో ఎంఐఎంను ఎలాగైనా ఓడించి కాషాయం జెండా ఎగురవేయాలన్నదే లక్ష్యంగా బిజెపి, ఈ నియోజకవర్గంలో పూర్వ వైభవం దిశగా అడుగులు వేయాలని కాంగ్రెస్, మూడు పార్టీలకు గట్టి పోటి ఇవ్వడం ద్వారా తన ఉనికిని చాటుకోవాలని బిఆర్‌ఎస్ పార్టీలు ఎవరికీ వారే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ప్రచారం ముగిసేందుకు కేవలం 4 రోజల గడువు మాత్రమే మిగిలి ఉండడంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత ఉధృత్తం చేశారు. మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత, కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ సమీర్ వల్లీ ఉల్లా, బిఆర్‌ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లు తమ ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. అయితే గత ఎన్నికల వరకు ఏకపక్షంగా ఎంఐఎం గెలుపు జెండా ఎగురవేయగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గెలుపు ఎవరిదన్నది ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితులు ఈ నియోజవర్గంలో నెలకొన్నాయి. అయితే పార్లమెంట్ పరిధిలో ఉన్న7 సెగ్మెంట్లలో 6 ఎంఐఎం ఖాతాలోనే ఉండగా, గోషామహల్ మాత్రం బిజెపి ఎమ్మెల్యే ఉన్నారు. అంతేకాకుండా 7 సెగ్మెంట్లలో అత్యధికంగా మైనార్టీ ఓటర్లే ఉండడంతో ఎంఐఎంకు కొంత కలిసి వస్తుందని ఆశాభావంతో ఆపార్టీ నేతలు ఉన్నారు.

**బిజెపి వ్యూహాత్మక ప్రచారం...** హైదరాబాద్ పార్లమెంట్‌లో పాగా వేయాలన్న లక్ష్యంగాఈసారి వ్యూహాత్మకంగా మహిళ అభ్యర్థిని బరిలో దింపిన బిజెపి తద్వారా 2004 నుండి వరుసగా నాలుగుసార్లు ఎంపిగా గెలుపొందిన అసదుద్దీన్ ఓవైసీని కట్టడి చేయాసేందుకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికలకు ముందు నుండే ఆ పార్టీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ప్రజలతో మమేకమై 7అసెంబ్లీ సెగ్మెంట్లలో కలియ తిరుగుతున్నారు.పెద్దగా రాజకీయ అనుభవం, వారసత్వం లేకపోయిన వాక్చాతుర్యం, పాతబస్తీ నివాసిగా ఉన్న అనుభవంతో అక్కడి ప్రజలను ఆకట్టుకుంటున్నారు. సిట్టింగ్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి సవాల్‌కు ప్రతి సవాలు విసురుతూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

**ఎంఐఎం నేత విస్తృత్త ప్రచారం :** స్వర్గీయ సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ రాజకీయ వారసుడుగా,రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఎంఐఎం అధినేత, ఆ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ గత ఎన్నికలతో పోల్చితే ఈసారి విస్తృత్తంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. బిజెపి అభ్యర్థి మాధవి లత మైనార్టీ ఓటర్లను ఆకర్షించేందుకు తీవ్ర స్థాయి ప్రయత్నిస్తుండడంతో ఓవైసీ సైతం హిందువుల ఓట్లను ఆకట్టుకునేందుకు ఏకంగా పూజార్ల ఆశీర్వాదం సైతం తీసుకుంటున్నారు.

**హైదరాబాద్ లోకసభ ప్రస్థానం..** హైదరాబాద్ లోకసభ నియోజక వర్గం 1951 లో ఏర్పడగా ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ మొహియుద్దీన్ తొలి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైయ్యారు. ఇదే క్రమంలో 1984లో ఎంఐఎం అభ్యర్థిగా బరిలోకి దిగిన సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ 1989, 1991, 1996, 1998, 1999 వరకు వరసగా 6 సార్లు విజయం సాధించి హైదరాబాద్ లోకసభ నియోజక వర్గం ఎంఐఎం కంచుకోటగా మార్చారు. అనంతరం 2004లో తండ్రి అండదండలతో, రాజకీయ వారసుడుగా బరిలోకి దిగిన అసదుద్దీన్ ఓవైసీ సునాయసంగా విజయం సాధించారు. 2009, 2014, 2019 వరసగా గెలు పొందిన అసదుద్దీన్ 5వ సారి సైతం ఆయన బరిలో నిలిచారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు బాధ్యత సిపిఐదే

### పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి సిపిఐ మద్దతుతో పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీ దేవిపల్లి మండలాల పరిధి లో బుధవారం విస్తృతంగా ప్రచా రం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రచార కరపత్రాలు, కాంగ్రెస్ హామీల గ్యారంటీ కార్డులు, గుర్తు లు పంపిణీ చేస్తూ రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరారు. ఏడో రోజు ప్రచార కార్యక్రమాల ను ప్రారంభించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా మాట్లాడుతూ మతోన్మాదంతో దేశాన్ని విచ్చిన్నం చేస్తున్న బిజెపి గెలుపును అడ్డుకొని తీరుతామని, పదేళ్ళ బిజెపి పాలనలో పేద, మధ్యతరగతి వర్గాలకు ఒరిగిందేమి లేదని, కేవలం ఆదాని, అంబాని కార్పొరేట్ పెట్టుబడిదారులకు మాత్రమే మోడీ ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించే బాధ్యతను సిపిఐ మోస్తుందని, లక్షకు పైగా మెజారిటీని అందిస్తామని స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీనివాస్, యూసఫ్, గడ్డం ప్రభాకర్, పల్నాటి ప్రశాంత్, గొనె సురేష్, నిమ్మాడ్డ వెంకటేశ్వర్లు, కిలారు ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వరదలతో బ్రెజిల్ అతలాకుతలం 90 మంది మృతి



**బ్రసిలియా :** దక్షిణ వర్షాలు, భారీ వరదల కారణంగా బ్రెజిల్ దేశం వారం రోజులుగా అతలాకుతలం అవుతోంది. దక్షిణ అమెరికాలాటిన్ అమెరికాలలో విస్తరించి ఉన్న ఐదవ అతిపెద్ద దేశం బ్రెజిల్‌ను గత చరిత్రలో లేనిరీతిలో భారీ వరదలు చుట్టుముట్టాయి. ఈ వరదల కారణంగా దేశంలో 90 మంది మరణించారు. మరో 130 మంది గల్లంతయ్యారు. వీధుల్లో కార్లు బదులుగా పడవలు తిరుగాడుతున్నాయి. దక్షిణ బ్రెజిల్‌లో లక్షా 50 వేల మంది ప్రజలు ఈ భారీ వర్షాల కారణంగా నిరాశ్రయులయ్యారు. అనేక ప్రాంతాలలో చిన్న చిన్న కుటుంబాలు సర్వ కోల్పోయాయి. ఎంతో కష్టపడి సమకూర్చు కున్న మౌలిక సౌకర్యాలను, ధనాన్ని ఈ వరదల్లో పోగొట్టుకున్నామని కుటుంబాలు వీధుల్లో తిరుగుతూ రోదిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. వీధులన్నీ పూర్తిగా నీటితో నిండిపోయాయి. కార్లు తిరుగాడే రోడ్లపై ప్రభుత్వం వారం రోజులుగా పడవలను రంగంలోకి దించింది. వరదల ప్రభావం వల్ల సహాయ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం వస్తోందనీ, ప్రజలు సహనంతో ఉండాలని ప్రభుత్వం కోరింది. దక్షిణ బ్రెజిల్ అంతటా ఎక్కడా చూసినా శాటిలైట్ పిక్చర్స్‌లో వరదనీరే కనిపిస్తున్నది. రియో గ్రాండ్ డో సల్ రాష్ట్రం ఈ వరదల కారణంగా అందరికంటే చాలా ఎక్కువగా నష్టపోయింది. రాష్ట్రరాజధాని పోర్టో అలెగ్రే నగరానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. బస్ స్టేషన్లు, విమానాశ్రయాలు, రోడ్లు అనీ పీకలోతు నీట మునిగాయి. వరదల్లో చిక్కుకున్న వారిని బయలకు తీసుకువచ్చేందుకు సహాయ బృందాలు నిరంతరాయంగా శ్రమిస్తున్నాయి. హెలికాప్టర్లను రంగంలోకి దించారు. వరదల్లోంచి బయటపడిన ప్రజలు సర్వం కోల్పోయి సురక్షిత ప్రాంతాలకు వచ్చి రోడ్ల పక్కనే నిద్రిస్తున్నారు. కొందరు తమ కార్లను ఇళ్ళుగా మార్చుకుని రోడ్లపక్కనే ఉంటున్నారు.

## నెదర్లాండ్స్‌కు వ్యాపించిన నిరసనలు



**ఆమ్‌స్టర్‌డామ్ :** నెదర్లాండ్ రాజధాని ఆమ్‌స్టర్‌డ్యామ్ యూనివర్సిటీకి పాలస్తినా అనుకూల ప్రదర్శనలు వ్యాపించాయి. ఆమ్‌స్టర్‌డ్యామ్ విశ్వవిద్యాలయంలో వందలాదిమంది విద్యార్థులు బుధవారంనాడు నిరసన ప్రదర్శనలు జరిపారు. పాలస్తినా ప్రజలపై యుద్ధం ఆపాలని, వారి మానవహక్కులు కాపాడాలని, ఇజ్రాయిల్‌ను యుద్ధ నేరస్తురాలుగా నిలబెట్టాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి విద్యార్థులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. తాజాగా బ్రిటన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, అమెరికా చికాగో యూనివర్సిటీలో కూడా వందలాదిమంది విద్యార్థులు పాలస్తినాకు సంఘీభావంగా నిరసన ప్రదర్శనలు కొనసాగిస్తున్నారు. బెర్లిన్ విశ్వవిద్యాలయంలో పాలస్తినా అనుకూల విద్యార్థులు పోలీసులపై తిరగబడ్డారు. పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఇదిలా ఉండగా అమెరికా వాషింగ్టన్ డిసిలో ఉన్న జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీలో పాలస్తినా అనుకూల ప్రదర్శకులు వేసుకున్న గుడారాలను బుధవారం పోలీసులు తొలగించారు. వారిని యూనివర్సిటీ ఆవరణ నుండి బలప్రయోగంతో తరిమికొట్టారు. దాంతో నిరసన ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు యూనివర్సిటీ అధ్యక్షుడు ఎల్లెన్ గ్రాన్‌బెర్గ్ నివాసం వద్దకు వెళ్ళి నిరసన తెలియజేశారు. ఐతే విద్యార్థుల హక్కుల రక్షణకు యూనివర్సిటీ కట్టుబడి ఉందని యాజమాన్యం చెబుతున్నది. పాలస్తినాను విముక్తి చేయండి అని విద్యార్థులు నినాదాలు చేశారు. ఏప్రిల్ 18 నుండి అమెరికాలోని 50 విశ్వవిద్యాలయాలలో పాలస్తినా అనుకూల నిరసన ప్రదర్శనలు చెలరేగాయి. సుమారు 2,600 మంది పైగా విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసినట్లు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజన్సీ వెల్లడించింది.

# రఫా క్రాసింగ్ ముట్టడిపై అమెరికా ద్వంద్వ వైఖరి

ప్రపంచం

**టెల్అవీవ్ :** రఫాపై పూర్తిస్థాయి దాడికి సన్నద్ధమవుతున్న ఇజ్రాయిల్ విషయంలో అమెరికా రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తున్నది. రఫా సరిహద్దుల్లో ఉన్న ప్రధాన రహదారిని ఇజ్రాయిల్ సైన్యం (ఐడిఎఫ్) స్వాధీనం చేసుకోవడాన్ని అమెరికా చిన్న విషయంగా చెబుతున్నది. తూర్పు రఫా నుండి ఖాళీచేయాలనని లక్షమంది పాలస్తీనియన్లకు ఐడిఎఫ్ గడచిన సోమవారమే హుకుం జారీ చేసింది. రఫాలో 15 లక్షమంది పాలస్తీనియన్ల రక్షణపై ఐక్యరాజ్యసమితి, యూనిసెఫ్ సహా పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ఇజ్రాయిల్‌కు తాత్కాలికంగా ఆయుధ సరఫరా ఆపేస్తామని అమెరికా ఒకవైపు ప్రకటిస్తూ, మరోవైపు మాత్రం, రఫా క్రాసింగ్ స్వాధీన చర్య పరిమితస్థాయిలో జరిగే సైనికచర్యే అని సమర్థిస్తున్నది. ఈజిప్టు వైపు నుండి రఫా క్రాసింగ్‌ను, ఇజ్రాయిల్ వైపు నుండి ప్రధాన మార్గమైన కెరెమ్ షాలోమ్ ద్వారా గాజాలోకి సహాయం నిలిపివేసి



పూర్తిస్థాయి దాడి చేస్తే భయంకరమైన కరువు, ఆహార కొరత వస్తుందని ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తున్నది. ఈ నేపథ్యంలో గాజా–ఈజిప్టు సరిహద్దు వెంబడి తూర్పు రఫాపై సైనిక చర్య పూర్తిస్థాయి దాడి కాదని వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి జాన్ కిర్బీ ఇజ్రాయిల్ చర్యను సమర్థించారు. అదేసమయంలో, ఇజ్రాయిల్‌కు తాత్కాలికంగా ఆయుధ సరఫరాకు విరామం ఇవ్వాలని అమెరికా నిర్ణయించడం కంటితుడుపు చర్యగా మారింది. 1800 2,000 పౌండ్ల బాంబులు ఈ షిప్‌మెంట్‌లో ఉంటాయని అంచనా వేస్తున్నారు. రఫా సరిహద్దుల్లో యుద్ధ టాంకులను ఇజ్రాయిల్ మోహరించడంతో బైడెన్ ఈ నిర్ణయానికి వచ్చారు. ఎగుమతి కొనసాగించాలా వద్దా అనేవిషయంపై అమెరికా విదేశాంగ శాఖ పరిశీలన చేస్తున్నది. అంతర్జాతీయస్థాయిలో ఇంటా బయటా తీవ్ర ఒత్తిడికి గురవుతున్న అమెరికా చివరకు ఇజ్రాయిల్‌ను నియంత్రించేందుకు బాహాటంగా ప్రకటనలు చేయక తప్పలేదు. అమెరికా చేస్తున్న బెదిరింపులను ఇజ్రాయిల్ లెక్కచేయకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ఆయుధాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయాలని అమెరికా ఆలోచనలో పడింది. రఫాలో మూడు బెటాలియన్ల హమాస్ ఉగ్రవాదులు తలదాచుకున్నారని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి నేతన్యాహూ సహా ఐడిఎఫ్ వార్ రూమ్ గట్టి అభిప్రాయంతో ఉంది. రఫాలో సామాన్య ప్రజలను అడ్డం పెట్టుకుని హమాస్ ఉగ్రవాదులు చిట్ట చివరి ఆశ్రయంగా సురక్షితంగా ఉన్నారనీ, కైరోలో ఒప్పందంతో సంబంధం లేకుండా వారిని మట్టుపెట్టడమే తమ లక్ష్యమని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ పదే పదే



ప్రకటిస్తున్నారు.

**ఇజ్రాయిల్‌పై ఒత్తిడి చేయండి ప్రపంచదేశాలకు హమాస్ పిలుపు**

కాగా ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంలో కైరోలో కొనసాగున్న చర్చలు బుధవారం తిరిగి ప్రారంభమయ్యాయి. రఫా క్రాసింగ్‌ను ఇజ్రాయిల్ ముట్టడించడంతో గాజా లోపలికి ఆహార సరఫరా ఆగిపోయింది. ఒకవైపు రఫాపై యుద్ధ సన్నాహాలు చేస్తూనే కెరెమ్ షాలోం నుండి పరిమితస్థాయిలో గాజా లోకి నిత్యావసరాలు తీసుకువెళ్ళేందుకు ఇజ్రాయిల్ బుధవారం దారి వదిలింది. రఫా సరిహద్దుల్లో ఆయుధాలను మోహరించడంతో హమాస్ కూడా వెనక్కు తగ్గింది. కైరో చర్చల ప్రతిపాదనల మేరకు బందీల విడుదలకు అంగీకరించింది. కానీ ఏ క్షణంలోనైనా రఫాపై దాడికి రంగం సిద్ధం కావడంతో మరో మానవ విలయం జరగకుండా అడ్డుకోవాలని, ఇజ్రాయిల్ దుశ్చర్యలు ఆపాలని ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావాలని హమాస్ నాయకత్వం ప్రపంచ దేశాలకు పిలుపు ఇచ్చింది.

# రణరంగంగా మారిన లాహోర్ హైకోర్టు

### లాయర్లు – పోలీస్ ఘర్షణ, అరెస్టులు

**లాహోర్ :** పాకిస్థాన్ లాహోర్ నగర హైకోర్టు బుధవారం రణరంగంగా మారింది. న్యాయవాదులు లాహోర్ హైకోర్టు ఆవరణలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. దాంతో పోలీసులు, న్యాయవాదులమధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో అనేకమంది న్యాయవాదులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు రెచ్చిపోయి న్యాయవాదులపై బలప్రయోగం చేశారు. వారిపై నీటి గొట్టాలతో దాడి చేశారు. లాఠీచార్జితోపాటు బాష్పవాయు ప్రయోగం చేశారు. వారితోపాటు పోలీసులు, పత్రికా విలేకరులు, దారిన పోయే సామాన్య ప్రజలు కూడా గాయపడ్డారు. ఈ ఘటనవల్ల దజన్ల సంఖ్యలో న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. కొంతమంది న్యాయవాదులపై పోలీసులు ఉగ్రవాద కేసులు పెట్టడంతో ఈ వివాదం మొదలైంది. ఈ కేసులు రద్దు చేయాలంటూ న్యాయవాదులు డిమాండ్ చేస్తూ లాహోర్ హైకోర్టు బార్ అసోసియేషన్ (ఎల్‌హెచ్‌సిబిఎ) ఆధ్వర్యంలో పెద్ద నిరసన ర్యాలీ చేశారు. దీంతోపాటు లాహోర్ హైకోర్టును ఉన్నచోటు



నుండి మరో ప్రాంతానికి తరలించవద్దని కూడా డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నిరసన ప్రదర్శన చేస్తూ హైకోర్టు ఆవరణలోకి ప్రవేశించే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో పరిస్థితి అదుపు తప్పి హింస చెలరేగింది. వారి మధ్య ఘర్షణతో ఆ ప్రాంతం రణ రంగంగా మారింది. ఐతే పోలీసులు–న్యాయవాదుల మధ్య చర్చలు జరుగుతన్నప్పటికీ ఆ చర్యలు బుధవారం సాయంత్రం వరకూ ఓ కొలిక్కి రాలేదు. తమ డిమాండ్లు నెరవేరేవరకూ ఆందోళన కొనసాగుతుందని (ఎల్‌హెచ్‌సిబిఎ అధ్యక్షుడు అసద్ బట్ చెప్పారు. పోలీసుల దుశ్చర్యపై పాకిస్థాన్ సుప్రీంకోర్టుబార్ అసోసియేషన్ కూడా తీవ్రంగా స్పందించింది. ఘటనను ఖండించింది. తక్షణం ప్రధాన న్యాయమూర్తి తనకు తానుగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరింది. కాగా పంజాబ్ ముఖ్యమంత్రి మర్యం షరీఫ్ ఈ ఘటనపై ఒక ప్రకటన చేస్తూ, న్యాయవాదులపై బల ప్రయోగం చేయవద్దనిఆదేశించానన్నారు.

కాగా పాకిస్థాన్ బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు రియాజత్ అలీ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.

## స్కాట్‌లాండ్ ప్రధానమంత్రిగా వృద్ధనేత స్విన్నీ



**ఎడింబర్గ్ :** అవిశ్వాస తీర్మానానికి ముందుగానే ఓటమికి భయపడి యువ నాయకుడు యూసుఫ్ స్కాట్‌లాండ్ దేశ నాయకత్వానికి రాజీనామా చేయడంతో తలపండిన వృద్ధ నాయకుడు జాన్ స్విన్నీ (60)ని ఆ బాధ్యతలు వరించాయి. యువనాయకుడు హమ్జా యూసఫ్ (39) పదవికి రాజీనామా చేయడంతో రాజకీయాల్లో విజయవంతమైన నాయకుడు సిన్నీని స్కాట్‌లాండ్ పార్లమెంటు ప్రధానమంత్రిగా (ఫస్ట్‌మినిస్టర్)గా ఎన్నుకుంది. స్కాట్‌లాండ్ పార్లమెంటులో 64 మంది సభ్యులు ఆయనకు అనుకూలంగా ఓటు వేయగా ఆయన సమీప ప్రత్యర్థి స్కాటిష్ కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు డొగ్లస్ రోస్‌కు 31 ఓట్లు లభించాయి. ఏకాభిప్రాయంతో పార్లమెంటు ఆయనకు ఫస్ట్ మినిస్టర్‌గా పట్టం కట్టింది. ఆయన గతంలో 2000–2004 మధ్య కాలంలో స్కాటిష్ నేషనల్ పార్టీ (ఎస్‌ఎన్‌పి) తరపున అధికారం నిర్వహించిన అనుభవం ఉంది. రాజకీయంగా తీవ్ర విభజనలు వచ్చిన పరిస్థితుల్లో అటు పార్టీని, ఇటు దేశాన్ని తిరిగి స్విన్నీ మాత్రమే ఓ కొలిక్కి తీసుకురాగలరని పార్లమెంటు సభ్యులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం ఈ ఎన్నికల పూర్తయిన తర్వాత స్విన్నీ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ వయసులో ఇది తనకు ఒక అసాధారణమైన అవకాశమని అన్నారు. గ్రేట్ బ్రిటన్‌లో ఉత్తర దీవుల ప్రాంతం స్కాట్‌లాండ్. వాతావరణ విధానంపై ఎస్‌ఎన్‌పి పార్టీ సారథ్యంలోని కూటమిలో స్కాటిష్ గ్రీన్ పార్టీతో వచ్చిన విభేదాల కారణంగా యూసుఫ్ రాజీనామా చేశారు.

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు (3వ పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డే తెలంగాణ సిఎంగా ఉంటారని ఆయన తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తనలాంటి సీనియర్స్ అంతా రేవంత్ రెడ్డికి సహకరిస్తూ మంచి టీంవర్క్ చేస్తున్నామని ఆయన వెల్లడించారు. తనకు ముఖ్యమంత్రి లాంటి పెద్ద పదవులపై ఆశ లేదని రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని గౌరవిస్తూ పనిచేస్తున్నాని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిలాగా సిఎం రేవంత్ రెడ్డి కూడా చాలా స్వేచ్ఛ ఇస్తున్నారని అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డియే కూటమి ఓటమి లక్ష్యంగా పనిచేస్తున్నామని, తెలంగాణలో పక్కాగా 14 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఆయన చెప్పారు. డీలిమిటేషన్ లో రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 154కి పెరగనున్నాయని, అందులో 125 చోట్ల కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన తెలిపారు.

**కెసిఆర్ చచ్చినపాము లాంటోడు ....**పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం రెండు స్థానాల్లోనైనా డిపాజిట్లు దక్కుంచుకునేందుకు కెసిఆర్ బస్సు యాత్ర చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. కెసిఆర్ చచ్చినపాము లాంటోడని, బిఆర్‌ఎస్ కు ఒక్క ఎంపి సీటు కూడా దక్కదన్నారు. తెలంగాణ ఉద్యమంలో దొంగదీక్షలు చేసిన చరిత్ర కెసిఆర్ ది అని ఆయన మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ లో ఢిల్లీ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వలన తెలంగాణ రాష్ట్ర పరువు పోయిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు అని చెప్పుకోవడం ఎలా ఉంటుందో ఆమెనే సమాధానం ఇవ్వాలన్నారు. కెసిఆర్ హాయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు, కాళేశ్వరం ఎత్తిపోతల అవకతవకలు సహా అన్ని అవినీతి అక్రమాలపై విచారణ జరిపిస్తున్నామని ఆయన చెప్పారు. సీనియర్ ఐఎఎస్ సోమేష్ కుమార్ లాంటి అవినీతి అధికారిని రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా మార్చి రాష్ట్రంలోని 100 ఐఎఎస్ అధికారులకు పనిలేకుండా కెసిఆర్ చేశారని ఆయన దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ప్రతిరోజు సెక్రటేరియట్ కు వచ్చి మొత్తం పరిపాలన వ్యవస్థను చక్కబెట్టారని చెప్పారు. ధనిక రాష్ట్రాన్ని కెసిఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని, తాము అధికారంలోకి వచ్చాక చాలవరకు దుబారా ఖర్చును తగ్గించామన్నారు. మొత్తం అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని , రాష్ట్ర అభివృద్ధి కోసం మంచి ప్రణాళిక రూపొందించి ముందుకు పోతున్నామని చెప్పారు. మూసీ నది ఆధునీకరణ కోసం సుమారు రూ. 50 కోట్ల నిధులను ఖర్చు పెట్టబోతున్నామని చెప్పారు. మూసీనదిలోకి 5 టీఎంసీల గోదావరి నీటి తరలించి, ఆ నదిపై మధ్యలో వంతెనలను నిర్మిస్తామన్నారు. 5 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు కట్టించబోతున్నామని చెప్పారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అకాల వర్షాలకు తడిచిన ధాన్యంను కొనుగోలు చేయల్సిందిగా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశామన్నారు. పంద్రాగస్టు నాటికి రైతు రుణ మాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**డబుల్ ఆర్‌ఆర్ కాదు డబుల్ ఏఏ:** బిజెపి నేతలు ఆరోపిస్తున్నట్లుగా తెలంగాణలో డబుల్ ఆర్‌ఆర్ ట్యాక్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ డబుల్ ఏఏలకు దోచిపెడుతుందని ఆయన మండిపడ్డారు. డబుల్ ఏఏ అంటే అదానీ,అంబానీ అని వివరించారు. 2013 దేశం రూపురేఖలు మార్చేస్తామని 500 సభలలో మోడీ చెప్పారని ఆయన గుర్తు చేశారు. దేశ జనాభాలో 25 కోట్లు ఉన్న ముస్లింల రిజర్వేషన్లు తొలగిస్తామని ప్రచారం చేస్తూ మత కలహాలను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## పుట్టెడు దుఃఖం (3వ పేజీ తరువాయి)

రోజులు క్రితమే కోనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చినా తేమ పేరుతో అధికారులు వడ్లను కొనలేదని వాపోతున్నారు. ఎండల తీవ్రతను బట్టి ఎప్పుడైన అకాల వర్షం కురిసే అవకాశం ఉందని, తమ పంటను వెంటనే కొనుగోళ్లు చేయాలని తమ అనుభవంతో అధికారులకు పదే పదే విన్నవించినా పట్టించుకోలేదన్నారు. మరో 6 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో మళ్లీ గాలి వానలు వస్తే తమ పరిస్థితి ఏమిటాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని అధికారులు వెంటనే కొనుగోలు చేసి మమ్మల్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# నేటి నుండి జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు

**ప్రజాపక్షం/హైదరాబాద్:**రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో గురువారం నుండి తొలి దశ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 31 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. జూన్ 1న ఇంటర్ తరగతులు ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డ్ '2024 25' విద్యా సంవత్సరానికి గాను 'అడ్మిషన్ షెడ్యూల్'ను బుధవారం విడుదల చేసింది. పదో తరగతిలో వచ్చిన జిపిఎ ఆధారంగా ఇంటర్ ప్రవేశాలను కల్పించనున్నారు. ప్రవేశ పరీక్షల ద్వారా అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తే సదరు ఇంటర్ కళాశాలలపై చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ బోర్డ్ హెచ్చరించింది. అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఇంటర్‌నెట్ మార్కుల మెమోను, ఆధార్ కార్డు తప్పని సరిగా దరఖాస్తుతో జత చేయాలి..అడ్మిషన్ పూర్తయిన తర్వాత ఒరిజినల్ మెమోతో పాటు టిసి సమర్పించాల్సి ఉంటుంది. కాగా ఒక్కో సెక్షన్‌లో 88 మందికి మాత్రమే అడ్మిషన్లు ఇవ్వాలని, ఇంటర్ బోర్డ్ మంజూరు చేసిన సీట్ల సంఖ్యను సూచిక బోర్డ్‌లో పొందపర్చాలని ఇంటర్‌బోర్డ్ స్పష్టం చేసింది. అడ్మిషన్లలో రిజర్వేషన్లను పాటించాలని ఆదేశించింది. ఇంటర్ అడ్మిషన్లలో ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 10శాతం, బిసిలకు 29 శాతం(ఎ7,బి10,ఇ1,డి7,ఇ4 శాతం), వికలాంగులకు 5 శాతం, ఎన్‌సిసి,స్పోర్ట్స్ 5 శాతం, ఎక్స్ సర్వీస్ మెన్, డిఫెన్స్ 3 శాతం, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు(ఇడబ్ల్యుసి) 10 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేటు,ఎయిడెడ్‌తో పాటు గురుకులాలు, కెజిబివి, మాడల్ జూనియర్,టిఎంఆర్‌జెసి తదితర కళాశాలలో అడ్మిషన్లను స్వీకరించనున్నారు.



| | |
|---|---|
| **అడ్మిషన్ల ప్రారంభం,దరఖాస్తుల స్వీకరణ** | **: మే 9** |
| **అడ్మిషన్ల ప్రక్రియ ముగింపు** | **: మే 30** |
| **తరగతులు ప్రారంభం** | **: జూన్ 1న** |
| **మొదటి దశ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి** | **: జూన్ 30** |

## పౌర సరఫరాల శాఖ (3వ పేజీ తరువాయి)

స్వయంగా రంగంలోకి దిగారు. బుధవారం ఆయన సిద్దిపేట జిల్లా కొమ్మురవెల్లిలోని పీపీసీ కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అంతేకాకుండా అక్కడ ప్రైవేట్ భూముల్లో ఏర్పాటు చేసిన కొన్ని పీపీసీ కేంద్రాలు రైతుల నుంచి భూ యజమానులు అద్దె వసూలు చేస్తున్నా విషయాన్ని గమనించిన కమిషనర్ వెంటనే ఐకేపీ కేంద్రాల సొసైటీ కమీషన్ నుంచి పిసిసిల అద్దె చెల్లించాలని జాయింట్ కలెక్టరు ఆదేశించారు.ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంద్వారా అవసరమైన సహాయాన్ని అందించి, తద్వారా రైతుల ప్రయోజనాలను పరిరక్షించడంలో పౌరసరఫరాల శాఖ పూర్తి నిబద్ధతతో ఉందన్నారు. రైతుల సంక్షేమమే ప్రధానమని, వారికి మద్దతుగా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని చెప్పారు.తడిసిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పీపీసీల వద్దకు వచ్చిన ప్రతి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పునరుద్ఘాటించారు. రైతులు భయపడాల్సిన పనిలేదని ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల నష్టపోయిన పంటలకు కూడా కనీస మద్దతు ధరకే వరిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ సిద్దంగా ఉందని ఆయన తెలిపారు.

## 'ఎంఎస్‌పి'కే కొంటాం (3వ పేజీ తరువాయి)

ఎలాంటి లోపాలు లేవని, గత రెండు రోజుల్లో ప్రకృతి వైపరిత్యం వల్ల స్టం జరిగిందన్నారు. రైతులు ఏ విధంగా నష్టపోయిన వారికి నష్ట పరిహారం అందిస్తామని తెలిపారు. పిడుగు పడి చనిపోయిన వారికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రం అంతటా ఒకటే సారి వరి కోతలు జరగవని, ఒక్కో ప్రాంతంలో ఒక్కో సారి వరి కోతలు ఉంటాయని, కానీ తామయు ఒక్కసారి రాష్ట్రం అంతట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఘూన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 13.77 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారని, గతంలో కంటే ఈసారి రెట్టింపుగా 24.85 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వంమన రాష్ట్రంకి తాగు నీటి కోసం2.25టిఎంసిఇస్తున్నారనిమంత్రి తెలిపారు.

**బిజెపి, బిఆర్‌ఎస్ కలిసి రైతుబంధు నిలిపివేయించాయి**

బిజెపి, బిఆర్‌ఎస్ కలిసి రైతులకు రైతుబంధు నిలిపివేయించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. గతంలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లలో నిలపడ్డప్పుడు రైతుబంధు రైతులకు వచ్చిందని, అప్పుడు బిజెపి వారు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు.

**2019 బ్యారేజ్‌లో డ్యామేజ్ కనపడింది**

కాళేశ్వరం ప్రాజెక్టులో బాఘంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్‌లో డ్యామేజ్ 2019లో కనపడిందని ఎన్‌డిఎస్‌ఎ వారు చెప్పారని, అప్పుడే నీళ్ళు తొలగించి మరమ్మతులు చేస్తే బాగుండేదని వారి నివేదికలో పొందు పర్చారని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. ఇప్పుడు బ్యారేజ్‌లలో నీళ్ళు ఉంచకూడదని చెప్పారని, ఆ కట్టడం భవిష్యత్‌పై కొంత గ్యారంటీ లేదన్నారు. ఎన్‌డిఎస్‌ఎ పూర్తి నివేదిక వారం రోజుల్లో వస్తుందని, నివేదిక అందిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. బ్యారేజ్‌కు సంబంధించిన అన్ని పరీక్షలు చేస్తున్నారన్నారు.

**నిమిషం కూడా కరెంట్ పోవడంలేదు**

రాష్ట్రంలో నిమిషం కూడా కరెంట్ పోవడంలేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో కెసిఆర్ జెనరేటర్ కరెంట్‌పై సరఫరాపై ప్రెస్ మీట్ పెట్టాడని, జెనరేటర్ కరెంట్‌పై సరఫరాపై ప్రెస్ మీట్ పెట్టి కరెంట్ పోయిందంటే ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా అని ఆయన ప్రశ్నించారు.

**బిఆర్‌ఎస్‌కు సున్నా సీట్లు వస్తాయి**

లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు సున్నా సీట్లు వస్తాయని, కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయని ఉత్తం కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాని మోడీ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఉత్తం కుమార్‌రెడ్డి అన్నారు. అదానీ,అంబానీల కోసం మోడీ పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గురువారం, శుక్రవారాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని, ఇప్పటికే క్రిటికల్ సీట్లలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని అన్నారు. దేశం మొత్తంలో కాంగ్రెస్‌కు ఎక్కువ మెజారిటీ సీట్లు ఉమ్మడి నల్గొండ జిల్లాలో వస్తాయన్నారు. బిజెపికి గత ఎన్నికల కంటే తక్కువ సీట్లు వస్తాయని, బిజెపికి చార్ సౌ పార్ కాదు కదా 200 వచ్చుడు కూడా కష్టమే అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, జూన్ 9 వ తేదీన రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. గతంలో ప్రజాస్వామ్యయుతంగా కాంగ్రెస్ పాలన జరిగిందని, బిజెపి పాలనలో అప్రజాస్వామ్యంగా పాలన కొనసాగుతున్నదని ఆయన విమర్శించారు.

## కట్టుబడి ఉన్నాం (3వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ తాను ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని అన్నారు. మహిళలకు రూ.2500 వచ్చాయా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అనధికారికంగా డబుల్ ఆర్ ట్యాక్స్ అమలు అవుతున్నదని ఒకటి హైదరాబాద్‌కు, మరొకటి ఢిల్లీకి చేరుతున్నదన్నారు. తెలంగాణ రైతులకు 40 లక్షల మందికి కిషాన్ సమ్మాన్ నిధిని అందిస్తున్నామని, రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టామని చెప్పారు. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కు ఇచ్చామని, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ తెరిపించామని, పసుపు రైతులకు పసుపు బోర్డు తెచ్చామని అన్నారు. కాగా వరంగల్ సభలో ప్రసంగించిన మోడీ తెలంగాణ విభజన సమయంలో ఇచ్చిన హామీలపై మాత్రం మాట్లాడలేదు. ఈ సభలో వరంగల్ ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్, మహబూబాబాద్ ఎంపి అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్, బిజెపి జాతీయ, రాష్ట్ర నాయకులు మాజీ ఎంపి గరికపాటి మోహన్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంటా రవికుమార్, రావు పద్మ రెడ్డి, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ది ఫెవికాల్ బంధం**

వేములవాడలో నిర్వహించిన 'ఎములాడ జన సభ'లో మోదీ మాట్లాడుతూ అవినీతిలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ది ఫెవికాల్ బంధమని ప్రధాని మోదీ విమర్శలు చేశారు. ప్రజల ముందు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు, తెర వెనుక మాత్రం బిఆర్‌ఎస్, కాంగ్రెస్ అవినీతి సిండికేట్‌గా మారుతారని ఆరోపించారు. బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నపుడు ఓటుకు నోటు కేసు నమోదైందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ చెబుతోందన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం అవినీతిపై దర్యాప్తు చేయట్లేదని ప్రశ్నించారు. 'తెలంగాణ నుంచి ఢిల్లీ వరకు ఆర్‌ఆర్ ట్యాక్స్‌పైనే చర్చ జరుగుతోంది. దీని గురించి ప్రతి పిల్లవాడికీ తెలుసు. తెలుగులో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా వచ్చింది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా కంటే ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూళ్లు మించిపోయాయి. తెలంగాణలోని ఆర్ లూటీ చేసి ఢిల్లీలోని ఆర్‌కు ఇస్తున్నారు. ఈ ఆర్‌ఆర్ ఆటను ప్రజలు గమనిస్తున్నారు. ఐదేళ్లుగా అంబానీ, అదానీ పేర్లు జపం చేసిన కాంగ్రెస్ ఒక్కసారిగా ఆపేసింది. ఎన్నికల ప్రకటన రాగానే అంబానీ, అదానీపై విమర్శలు మానేసింది. అంబానీ, అదానీ జపం మానడం వెనక రహస్యాన్ని కాంగ్రెస్ ప్రజలకు చెప్పాలని' ప్రధాని మోదీ నిలదీశారు. 'కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌తో ఎంఐఎంకు సత్సంబంధాలు ఉన్నాయి. 'హైదరాబాద్‌ను కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఎంఐఎంకు లీజుకు ఇచ్చింది. హైదరాబాద్‌లో బలమైన అభ్యర్థిని బిజెపి నిలబెట్టడం వల్ల ఎంఐఎంకు వణుకు పుట్టింది. ఎంఐఎం గెలిచేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కృషి చేస్తున్నాయి' అని అన్నారు. ఇప్పటివరకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయని, మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమే కలుగుతుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన నాలుగు విడతల్లోనూ బిజెపి, ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని చెప్పారు. కరీంనగర్‌లో బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందని జోస్యం చెప్పారు. ఈ నియోజకవర్గంలో ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ బరిలోకి దింపినప్పుడే కరీంనగర్‌లో ఆ పార్టీ ఓటమి ఖాయమైందని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ ప్రభావం కరీంనగర్‌లో మచ్చుకైనా కనిపించట్లేదన్నారు.

## గవర్నర్, ప్రభుత్వానికి కాగ్ రిపోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ పద్దులపై భారత కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ ఆధ్వర్యంలో రూపొందించిన ఆడిట్ నివేదికలను (కాగ్ రిపోర్ట్) శాసనసభ, శాసనమండలిలలో ప్రవేశపెట్టుందుకుగాను రాష్ట్ర గవర్నర్‌తో పాటు ప్రభుత్వానికి సమర్పించినట్లు అకౌంటెంట్ జనరల్ (తెలంగాణ రాష్ట్రం) పి.మాధవి తెలిపారు. 2021 2022 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ సెక్టారు కార్యకలాపాలకు సంబంధించిన పద్దులు, లావాదేవీలపై ఆడిట్, పరిశీలనలు అదేవిధంగా రెవెన్యూ సెక్టార్‌పై ఆడిట్ నివేదిక (2024)తో పాటు 2022 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులు, పద్దులు, బడ్జెట్ ప్రక్రియలపై ఆడిట్, పరిశీలనలు 2024లో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికలను అందజేసినట్లు ఆమె ఒక ప్రకటనలో వివరించారు.

## విభజన హామీలపై నోరువిప్పని మోదీ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** వరంగల్‌లో జరిగిన బిజెపి ఎన్నికల ప్రచార సభలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విభజన హామీల అమలుపై నోరు విప్పకుండా మరోసారి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో తక్కళ్లపల్లి మాట్లాడుతూ వరంగల్ సభలో బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, తెలంగాణలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఫ్యాకేజీ గురించి మోదీ నోరు విప్పలేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడలేని మోదీ మతం, కులాల పేరుతో ఓట్లు దండుకుని అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి, బిఆర్‌ఎస్‌లను ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్, మద్దెల ఎల్లేష్, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, ఏశబోయిన శ్రీనివాస్, బాషబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాది బిజెపిని ఓడించండి

సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/టేకుమట్ల :** మతోన్మాద, కార్పొరేట్ విధానాలు అనుసరిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలలోని పిఆర్‌ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్‌తో కలిసి రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ గత 10 స్త్రండ్లలో దేశంలో, రాష్ట్రంలో నిర్బంధపాలన కొనసాగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చి బిఆర్‌ఎస్‌ను ఓడించారన్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. దేశంలో బిజెపి అధికారంలో వచ్చాక రాజ్యాంగ సంస్థల్ని తమ అధీనంలోకి తీసుకోని దుర్మార్గ పాలన చేస్తుందన్నారు. దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నారన్నారు. రాజ్యాంగ రక్షణకు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను వరంగల్ ఎంపిగా అత్యధిక మెజారిటితో గెలిపించాలని ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్క విజయ్‌కుమార్, దబ్బెట రమేష్,అప్పం కిషన్, యువజన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కత్తి సంపత్, తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి, వైనాల రవీందర్, కోయ్యల చిరంజీవి, వంగ నరేష్, పోలాల సరోత్తంరెడ్డి, దొంతుల శ్రీనివాస్, పెరుమాండ్ల క్రాంతి, రేణుకుంట్ల ప్రవీణ్, రాజయ్య ,పుష్ప, వెంకటేశ్వర్లు, మిత్రపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటయోధుల స్మారకాన్ని ఏర్పాటు చేయాలి

తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలి

'తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్మరణ, వారి వారసుల సన్మానసభలో వక్తల ఉద్ఘాటన




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ సాయుధ పోరాటయోధులు, తెలంగాణ భూదానయోధుల చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు వారి స్మారకాన్ని, విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఇందు కోసం హైదరాబాద్ నగరంలో రెండెకరాల స్థలాన్ని కేటాయించాలని, పోరాటయోధుల చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపర్చాలని పలువురు వక్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం పాలకులు రాజకీయ పార్టీలు, నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పోరాటయోధులను, వారి చరిత్రను రాజకీయాల కోసం ఉపయోగించుకుంటున్నారే తప్పా, వారికి తగిన గుర్తింపును ఇవ్వడంలేదని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ భూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్, ఆలిండియా సర్వసేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో 'తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్మరణ, వారి వారసుల' సన్మాన సభ బుధవారం హైదరాబాద్ దేశోద్ధారక భవన్‌లో జరిగింది. సభకు ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ ట్రస్టీ, తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు తోలుపునూరి కృష్ణా గౌడ్ అధ్యక్షత వహించారు. మగ్ధూం మోహియుద్దీన్ కుమారుడు జాఫర్ మోహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్‌రెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి కుమారుడు ప్రభాకర్‌రెడ్డి తదితరులను వెదిరె అరవింద్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. సభలో ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు, శ్రీభూదాన్ రామచంద్రారెడ్డి స్మారక సంస్థ ట్రస్టీ వెదిరె అరవింద్ రెడ్డి ప్రసంగిస్తూ రావి నారాయణ రెడ్డి, భూదాన్ రామచంద్రారెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, మగ్ధూం మోహియుద్దీన్, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, సురవరం ప్రతాప్ రెడ్డి తదితర పోరాటయోధుల వారసులతో ఒక ఫోరం ఏర్పాటు చేసి పోరాటయోధుల చరిత్రను భావి తరాలకు అందించేందుకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తామన్నారు. పోరాటయోధుల చరిత్రను పొందుపరుస్తూ సమగ్ర పుస్తకాన్ని ప్రచురించనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జాఫర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను హైదరాబాద్‌లో ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు. చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం మాట్లాడుతూ 4,400 మంది అమరులైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని, దాని నేపథ్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరుట్ల కమలాదేవి పుట్టిన చంటి బిడ్డను సైతం కుటుంబ సభ్యులకు వదిలిపెట్టారే కానీ పోరాటాన్ని మాత్రం వదిలిపెట్టలేదన్నారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ప్రశ్నించే లక్షణాన్ని ఇచ్చిందే తెలంగాణ సాయుధ పోరాటం, ఉద్యమాలని, ఈ స్ఫూర్తిని నేటితరంలోకి తీసుకుపోవాలన్నారు. ప్రొఫెసర్ గంట జలంధర్ మాట్లాడుతూ తెలంగాణ అమర వీరుల చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర జరుగుతున్నదన్నారు. తెలంగాణ పోరాటయోధుల చరిత్రతో పుస్తకాలను ప్రచురించామని, వాటిని విశ్వవిద్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఆలిండియా సర్వసేవా సంఘ్ కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి మాట్లాడుతూ పేదలకు భూమి దక్కాలనే మహోన్నత లక్ష్యంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని, ఇందులో భాగంగా భూదాన, ప్రభుత్వ భూములలో భూపోరాటం చేస్తున్నామన్నారు. ఆ దిశగా ఇప్పటికే తెలంగాణ పోరాటయోధుల పేరుతో నాలుగు కాలనీలను ఏర్పాటు చేసి వేలాది మంది పేదలకు భూములను పంచామని చెప్పారు. సభలో చాకలి ఐలమ్మ ముని మనుమరాలు శ్వేత, సంఘ్ నాయకులు దత్రపు చందులాల్ పటేల్, అనిగంటి దిలీప్‌కుమార్ నేత, తొలుపునూరి నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో మత వైషమ్యాలు రెచ్చగొడుతున్న మోదీ

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ముడోసారి ప్రధాని అవుతానన్న ఆశలు పోయి ఓటమిభయంతో ప్రధాని మోదీ దేశంలో మత వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశానికి కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్షీతో కలిసి హాజరయ్యారు. పార్లమెంట్ నియోజకవర్గం ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ విజయానికి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపికి ఓటు వేస్తే మన హక్కులు పోతాయన్నారు. ప్రజాస్వామ్య భారత రాజ్యాంగ పరిరక్షణకు దేశ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా రిజర్వేషన్లు తొలగించాలని కుట్ర చేస్తున్న మోదీకి ఈ ఎన్నికల్లో రాజ్యాంగ ప్రేమికులు ప్రజాసామికవాదులు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల పట్ల బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాయన్నారు. రైతు భరోసా రాకుండా బిజెపి, బిఆర్‌ఎస్‌లు కలిసి కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. 10ఏళ్ల అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం సాగు నీళ్ళు ఇవ్వకుండా ఆదిలాబాద్ ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ప్రాణహితను విస్మరించి కాళేశ్వరం నిర్మించి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కష్టాలను చూపించిందన్నారు. ఎన్నికల తర్వాత ప్రాణహితను కచ్చితంగా నిర్మిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. అకాలవర్షం, గాలిదూమరం వల్ల నష్టపోయిన రైతులను కచ్చితంగా ఆదుకుంటామని, పంటనష్టం అంచనా వేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, ఎన్నికల తర్వాత పరిహారం ఇస్తామన్నారు. అకాలవర్షంతో కల్లాల వద్ద, ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సమావేశంలో మంత్రి సీతక్క, నిర్మల్ డిసిసి అధ్యక్షులు శ్రీహరిరావు, ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎంఎల్‌ఎలు, మాజీ మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మోదీని ఓడించండి..కాంగ్రెస్‌ను గెలిపించండి : సిపిఐ

**పజాపక్షం/గద్వాల :** విపరీతంగా ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిన మోదీని ఎంపి ఎన్నికల్లో ఓడించాలని. కాంగ్రెస్‌ను గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి డా,మల్లు రవిని గెలిపించాలని సిపిఐ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. మోదీ హయాంలో సమాచార చట్టాన్ని అపహస్యం చేశారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వరంగ సంస్థను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారన్నారు. ప్రభుత్వరంగాన్ని ప్రైవేట్ రంగంగా



మార్చారని, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించారని మండి పడ్డారు. ప్రజలకు మంచి జరగాలంటే ప్రజలు ఏకతాటిపైకి వచ్చి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమలో సిపిఐ జిల్లా నాయకులు ఉప్పేరు కృష్ణ, రేకుల పల్లి కాశీం, కొండాపురం నగేష్, చెనిగోని పల్లి వెంకటేష్,టి కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి పెరిగిన ఆదరణ : కిషన్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో బిజెపికి ఆధారణ గణనీయంగా పెరిగిందని, తమ పార్టీ ప్రచారానికి ఊరూరా అద్భుతమైన స్పందన లభిస్తోందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి కేంద్ర కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ముందు కొచ్చి. బిజెపికే మా ఓటు అని చెబుతున్నారని తెలిపారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని, వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రిజర్వేషన్‌లు తొలగించరనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగాల్లో అసహనం కనబడుతోందని, ఆయన సిఎం అని మరిచి బాధ్యతారాహిత్యమైన విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సిఎం రేవంత్ చెప్పేదొకటి.. చేసేదొకటని, అందుకే కేంద్రప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఖరి ఒకటే. వీరికి ఏతేడా లేదని, బిజెపికి వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేయడంలో ఆ రెండు పార్టీలు పోటీపడుతున్నాయని పేర్కొన్నారు. ఎవరూ ఏమి మాట్లాడినా రాష్ట్రంలో బిజెపి అత్యధిక స్థానాలు గెలువబోతోందని, దీనిపై తమకు ఎటువంటి అనుమానాలూ లేవన్నారు.

## ఎన్నాళ్లీ మోసం? (3వ పేజీ తరువాయి)

పదేళ్లు నెరవేరకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలంటే మోదీకి చులకన, సులువుగా మోసం చేయొచ్చని భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఆర్మూర్‌కు కనీసం మున్సిపాలిటీ కార్యాలయం కూడా తేలేదని, నిజామాబాద్, ఆర్మూర్‌ను ఇక్కడి నేతలే మోసం చేశారని దుయ్యబట్టారు. పంజాబ్, హర్యానా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్, ఆర్మూర్ రైతులు కూడా ఉత్తరాది రైతుల వలే పోరాడాలని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. మే 9లోపు రైతుభరోసా పూర్తి చేస్తామని కెసిఆర్‌కు సవాలు విసిరానని, చెప్పిన తేదీ కంటే ముందే మే 6న రైతుభరోసా నిధులు వేసినట్లు పేర్కొన్నారు. పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సవాలు విసిరానని, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అన్నారని తెలిపారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ పూర్తవుతుందని, సిద్దిపేటకు హరీశ్‌రావు శని వదులుతుందని పేర్కొన్నారు. పసుపుబోర్డు తెచ్చుకోవాలంటే జీవన్‌రెడ్డిని ఎంపిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. చక్కెర పరిశ్రమను తెరిపించి చెరకు రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## కెసిఆర్‌ది దొంగ దీక్ష

ఆర్‌టిసి మాజీ చైర్మన్ గోనే ప్రకాశ్‌రావు ఆరోపణ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమ సమయంలో నాటి టిఆర్‌ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ దొంగ దీక్ష చేపట్టారని ఆర్‌టిసి మాజీ చైర్మన్ గోనే ప్రకాశ్‌రావు ఆరోపించారు. కెసిఆర్‌ది దొంగ దీక్ష కాకపోతే చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 4 తర్వాత కెసిఆర్ జైలుకు పోవడం ఖాయమన్నారు. న్యూఢిల్లీలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చావు నోట్ల తలకాయ పెట్టానని కెసిఆర్ అబద్దాలు చెబుతున్నారని, మినరల్ విటమిన్ తీసుకుని దీక్ష చేశారని ఆరోపించారు. దీనికి సంబంధించిన పత్రాలను తాను ఆస్పత్రి సిబ్బంది ద్వారా సేకరించానని వివరించారు. ఇప్పటికైనా కెసిఆర్ చావు నోట్ల తలపెట్టాననే వ్యాఖ్యలను సవరించుకోవాలని, లేదా నిజమైన దీక్ష చేపట్టినట్టు రుజువు చేసుకునేందుకు చర్చకు రావాలని సూచించారు. విటమిన్లు, ట్యాబ్‌లెట్లు తీసుకుని ఏళ్ల తరబడి దీక్ష చేయవచ్చని నిపుణులు చెబుతున్నారని గోనే ప్రకాష్‌రావు చెప్పారు. ఎన్నికల్లో జాదుగర్ చేయవద్దన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు జీరో లేదా ఒక్క సీటు వస్తుందన్నారు.

# ఏడుగురు కార్మికుల దుర్మరణం

(3వ పేజీ తరువాయి)

నంబరు 345 పార్ట్, 406 పార్ట్ లో సుమారు రెండు వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో సెల్లార్, స్టిల్ట్ ప్లస్ ఐదు అంతస్థులతో అప్పర్ ఫ్లోర్స్‌ని హెచ్‌ఎండిఏ అనుమతితో భవనాలను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనుల్లో భాగంగా చత్తీస్ గడ్, ఒడిషా, మహారాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారు. నిర్మాణానికి ఆనుకుని రిటైల్ వాల్‌కు తాత్కాలిక గుడిసెల్లో కార్మికులు ఉంటున్నారు. చత్తీస్ గడ్ రాష్ట్రం, నవాపరకు చెందిన రామ్ యాదవ్ (44), హట్స్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. రామ్ భార్య గీతబాల్ (40) కూలీగా పనిచేస్తుంది. వీరి బాబు హిమాన్షు (04), కచార, మార్తవాడి మహారాష్ట్రకు చెందిన సంకాడెబ్ గౌడ్ (18) కూలీ పనులు చేస్తుంటాడు. పునే, మహారాష్ట్రకు చెందిన బింద్రేశ్ భవాని చౌహాన్ (30) కూలీగా పనిచేస్తున్నాడు. బింద్రేశ్ భార్య కుషి(20) కూలీగా పనిచేస్తుంది. ఒడిషా రాష్ట్రానికి చెందిన శ్రీప మజహి (23) కూలి పనులు చేస్తుంటాడు. అయితే మంగళవారం సాయంత్రం నుండి కురిసిన భారీ వర్షానికి అర్ధరాత్రి ఒక్కసారిగా రిటైల్ వాల్ కుంగిపోయి కార్మికులు ఉంటున్న గుడిసెల పై కుప్పకూలింది. దీంతో గుడిసెల్లో ఉన్న ఏడుగురు ఒక్కసారిగా శిథిలాల కింద పడి దుర్మరణం చెందారు. మరికొంత మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బాచుపల్లి పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని శిథిలాల కింద పడిన కార్మికులను బయటికి తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి గాయాలకు గురైన మరికొంతమంది కార్మికులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కార్మికుల మరణానికి కారణమైన కన్‌స్ట్రక్షన్స్ బిల్డర్ అరవింద్ రెడ్డి, సైట్‌ఇంజనీర్ సతీశ్, ప్రాజెక్టు మేనేజర్ ఫ్రాన్సిస్, కాంట్రాక్టర్‌లు రాజేశ్, సింహాచలం, రాంరెడ్డిలపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు...** గోడ కూలి ఏడుగురు కార్మికులు దుర్మరణం పాలైన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునిత, మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కాంగ్రెస సీనియర్ నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, గాయాలకు గురైన కార్మికులకు మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఘటనకు కారణమైన నిర్మాణ సంస్థ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## శామ్ పిట్రోడా రాజీనామా (3వ పేజీ తరువాయి)

వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆ మాటలను చిలవలు పలవలు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభల్లో కాంగ్రెస్‌పార్టీపై విరుచుకుపడ్డారు. ప్రస్తుతం నాలుగోదశ ఎన్నికల ప్రచారంలో ఉన్న మోదీ శామ్ పిట్రోడా చేసిన తాజా వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. దేశంలో ప్రజలను శరీరం రంగు పేరుతో అవమాన పరిస్తే సహించేదిలేదంటూ కాంగ్రెస్‌పై దాడి చేసి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు.ఈ తరుణంలో శామ్ పిట్రోడా తనకు తానుగా రాజీనామా చేయడంతో మల్లికార్జున ఖర్గే ఆ రాజీనామాను తక్షణం ఆమోదించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జరిగిన ఎన్నికల సభలలో శామ్ పిట్రోడా చేసిన తాజా వ్యాఖ్యలనే నరేంద్ర మోదీ లక్ష్యంగా చేసుకున్నారు. భారతీయులను నీలిరంగు జాతివారుగా చెప్పే అమెరికాకు చెందిన తత్వవేత్తలు, రాజకుమారుడి(రాహుల్‌గాంధీ) మేనమామ జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారనీ, రాష్ట్రపతి ఎన్నికల్లో ద్రౌపదీముర్ము అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన ఆలోచనాధోరణిగల కాంగ్రెస్ రాష్ట్రపతిని నల్లరంగుతో ఉన్న ఒక ఆఫ్రికన్‌గా చూస్తున్నదని విమర్శించారు. ఐతే శామ్‌పిట్రోడా వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని కాంగ్రెస్‌పార్టీ చెప్పడాన్ని బిజెపి వ్యతిరేకించింది. 1984లో సిక్కు వ్యతిరేక అల్లర్ల సమయంలో కూడా ఉగ్రవాదంపై దారుణమైన, అవమాకరమైన వ్యాఖ్యలు చేసిన చరిత్ర శామ్ పిట్రోడాకు ఉందని బిజెపి విమర్శించింది.

## హర్యానా సర్కార్‌కు మరో దెబ్బ

(3వ పేజీ తరువాయి)

విశ్వాస పరీక్షలో నెగ్గిందన్నారు.

**ప్రభుత్వాన్ని డిస్మిసి చేయండి : కాంగ్రెస్**

హర్యానా పిసిసి అధ్యక్షులు ఉదయ్ భాన్ మీడియాతో మాట్లాడుతూ మైనారిటీలో పడిన సైనీ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలని, రాష్ట్రపతి పాలనను విధించి, తాజాగా శాసనసభకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గవర్నర్‌కు లేఖ రాసినట్లు వెల్లడించారు. జెజెపి, ఐఎన్‌ఎల్‌డి, స్వతంత్ర ఎంఎల్‌ఏ బాల్‌రాజ్ కుందూ కూడా ఇదే తరహాలో బిజెపికి వ్యతిరేకంగా గవర్నర్‌కు వేర్వేరుగా లేఖలు రాశారు. ప్రస్తుతం కురుక్షేత్ర ఎంపిగా ఉన్న సిఎం సైనీ లోక్‌సభ స్థానాలతో పాటు ఈనెల 25న జరగనున్న కర్నాల్ శాసనసభస్థానం ఉపఎన్నికల బరిలో ఉన్నారు.


**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

**Name and address of candidate : ANJAIAH VIRIGINENI**
H.No. 3-182, Main Road,
Nidmanoor. Pin: 508278

**Name of politicalparty : BAHUJAN SAMAJ PARTY**

**Name of Election : Lok Sabha General Election 2024**

**Name of Constituency : 13-NALGONDA**

**I, ANJAIAH VIRIGINENI,** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief descriptionof offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Nidmanoor, | CC 783/ 2021 | Pending | Section 143, 149, 353, 427 of IPC & Section 3 of the Prevention of Damage to Public Property Act (Unlawful assembly & wrongfully entered in Tehsildar office) |

**(B)** Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |

**FORMAT C-2**

(For political party to publish in website,newspapers, TV)

**Declaration about criminal antecedents of candidates set up by the party**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **Ind**
Name of Election : **GENERAL ELECTION TO LOKSABHA-2024**
*Name of State/UT : **TELANGANA STATE**

| 1 | 2 | 3 | 4 | | 5 | | |
|---|---|---|---|---|---|---|---|
| **Sl. No** | **Name of Constituency** | **Name of candidate** | **(A)Pending criminal cases** | | **(B) Details about cases of conviction for criminal offences** | | |
| | | | Name of Court,case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
| | 12-NGKL | Karne Shireesha Kollapur & Barrelakka | | 505(2) | N.A | N.A | N.A |


Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని మాజీ గవర్నర్‌పై ఇసికి బిఆర్‌ఎస్ ఫిర్యాదు

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని మాజీ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ పైన ఎన్నికల కమిషన్‌కు బిఆర్‌ఎస్ ఫిర్యాదు చేసింది. సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా ఎంఎల్‌ఎ కాలనీలో ప్రచారం చేసిన తమిళి సై సౌందర రాజన్, ఓటర్లకు అయోధ్య రామ మందిర నమూనాలను పంపిణీ చేశారని బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు మాజీ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎన్నికల విధులకు హాజరు కానీ.. 40మంది పిఓ, ఎపిఓల సస్పెన్షన్

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎన్నికల విధులకు గైర్హాజరైన 40 మంది పిఓ, ఎపిఓలను సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ విధుల నిర్వహణ డ్యూటీలు కేటాయించిన వివిధ శాఖలకు చెందిన 40 మంది పిఓ, ఎపిఓలు శిక్షణ తరగతులకు గైర్హాజరవడంతో పాటు ఎన్ని మార్లు ఎస్‌ఎంఎస్ పెట్టిన, రిమాండర్ చేసిన శిక్షణ తరగతులకు హాజరు కాలేదని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ఉల్లంఘన కింద వారందరినీ సస్పెండ్ చేశామన్నారు. పిఓ, ఏపిఓలకు ఈ నెల 9,10 వ తేదీలలో మూడవ దశ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నందున గైర్హాజరైతే వారిపై కూడా ఇదే తరహా చర్యలు ఉంటాయన్నారు.

# శిథిల భవనాలపై జిహెచ్‌ఎంసి నజర్

### కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనాల గుర్తింపు సర్వే
### ఈనెల 18వ తేదీలోపు నివేదిక అందజేయాలన్న
### జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్ : కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న శిథిలావస్థకు చేరిన భవనాలపై మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) దృష్టిసారించింది. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ పట్టణ ప్రణాళిక(టౌన్‌ప్లానింగ్) విభాగాన్ని ఆదేశించారు. ఈనెల 18వ తేదీలోపు శిథిల భవనాలపై సర్వే చేపట్టి, నివేదిక అందచేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారులోని బాచుపల్లిలో మంగళవారం కురిసిన వర్షానికి గోడకూలి ఎడుగురు మృతి చెందిన సంఘటనతో జిహెచ్‌ఎంసి యంత్రాంగం అప్రమత్తమైంది. టౌన్ ప్లానింగ్ యంత్రాంగాన్ని కమిషనర్ రోనాల్డ్ రోస్ అప్రమత్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించేందుకు సర్వే చేయాలని ఆదేశించారు. చీఫ్ సిటీప్లానర్ రాజేంద్ర ప్రసాద్ నాయక్‌తో కలిసి బుధవారం కమిషనర్ అధికారులతో వర్షాకాల సన్నద్ధతపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాల కారణంగా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సర్కిళ్ల వారీగా శిథిలావస్థకు చేరుకున్న భవనాలను, నిర్మాణాలను గుర్తించాలన్నారు.



కూలేపోయేందుకు సిద్ధంగా ఉన్న భవనాలను కూల్చివేతలు చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సెల్లార్‌లను గుర్తించి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. శిథిలావస్థకు చేరిన నిర్మాణాలు, ప్రహరీ గోడలు, సెల్లార్‌ల తవ్వకం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందుగా వాటిని యుద్ధ ప్రతిపాదికన గుర్తించాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న వాటిపై తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తగిన జాగ్రత్తలు తీసుకునేలా సంబంధిత భవన నిర్మాణదారులు, యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే జరిగే దురదృష్టకరమైన సంఘటనలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని కమిషనర్ రోనాల్డ్ రోస్ హెచ్చరించారు. తమ తమ సర్కిళ్ల పరిధిలో ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్యలతో పాటు శిథిలావస్థకు చేరిన నిర్మాణాల పట్ల పూర్తి నివేదికను ఈ నెల 18వ తేదీలోగా అందజేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గత సంవత్సరంలో గుర్తించి, తీసుకున్న చర్యలు, ఈ సంవత్సరంలో గుర్తించి, తీసుకోబోయే ముందస్తు చర్యలపై పూర్తి నివేదిక అందజేయాలన్నారు. ఈ విషయంలో చీఫ్ సిటీప్లానర్ తగిన చర్యలు తీసుకోవాలి కమిషనర్ ఆదేశించారు.

## దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

ప్రజాపక్షం/హైదరాబాద్: దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో శైలజా రామయ్యర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావుతో పాటు అడిషనల్ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ప్రధాన దేవాలయాల కార్యనిర్వాహక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆధీనంలోని దేవాలయాల భూముల వివరాలను సేకరించి ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇదివరకు అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాలలో సందర్శించే భక్తులకు తగిన మౌలిక సదుపాయాలు, తాగు నీరు, గ్రీన్ మ్యాట్స్ , కార్పెట్స్‌ఏర్పాటుచేసి, భక్తులకు ఎండా ప్రభావం తగలకుండా చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని,అలాగు దేవాలయాలకు చెందిన నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కాంగ్రెస్‌ను గెలుపించుకుందాం.. అభివృద్ధికి బాటలు వేసుకుందాం

### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



ప్రజాపక్షం/వనస్థలిపురం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపించుకొని, అభివృద్ధికి బాటాలు వేసుకుందామని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. బుధవారం హస్తినాపురం డివిజన్‌లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మమత మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

### అన్నివర్గాలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం
### టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కీ గౌడ్



రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కీ గౌడ్ అన్నారు. ఎల్‌బి నగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురంలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోవచ్చిన తరువాత ప్రతి వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డిని గెలుపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోసారి మోడీ వస్తే దేశ సంపదను మొత్తం కార్పొరేషన్ శక్తుల చేత్తులో పోతుందని, అందుకే మోదీని, బిజెపి బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, డాక్టర్ సెల్ వైస్ చైర్మన్ కొండోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటేయండి.. భారత రాజ్యాంగాన్ని కాపాడండి

### పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి



ప్రజాపక్షం/షాద్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటు వేసి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి కోరారు. బుధవారం షాద్‌నగర్ మున్సిపాలిటిలోని సాయిరాజా గార్డెన్‌లో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్‌తో పాటు మాజీ ఎంఎల్‌ఎ చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ముదిరాజ్‌లు కాంగ్రెస్ పార్టీ వెంట ఉండటం ఎంతో సంతోషమని, ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. దేశ ప్రతిష్టకు సంబంధించిన ఎన్నికల కాబట్టి ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేన్లు రద్దు చేయడంతోపాటు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు సాగుతున్నాయని వివరించారు. మతాల మధ్య చిచ్చుపెడుతున్న బిజెపిని తరిమి కొట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, బాబర్, రఘు,లింగారెడ్డి గూడ అశోక్‌లతోపాటు ముదిరాజ్ సంఘం నేతలు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ప్రచారం



ప్రజాపక్షం/నార్సింగి : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బిఆర్‌ఎస్ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును చేవేళ్ల ఎంపిగా భారీ మెజార్టీతో గెలిపించాలని మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణా రెడ్డి, మాజీ ఎంపిపి మల్లేష్‌లు కోరారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ కేంద్రంలో కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు ధనరాజ్ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లెలగూడలో 22వ డివిజన్‌లో...

రంగారెడ్డి : చేవేళ్ల బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయాన్ని కాంక్షిస్తూ మీర్‌పేట జిల్లెలగూడ కార్పొరేషన్ 22వ డివిజన్‌లో కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను బిఆర్‌ఎస్ పార్టీ చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మేకల రవీందర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, నర్సింహా, నరసింహా, రాజు, కోటేష్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, రఘు, లోకేష్, కుమార్, హుస్సేన్, లక్ష్మణ్, శ్రీరామ్, సంజయ్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



## రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కార్యకర్తల విస్తృత ప్రచారం



ప్రజాపక్షం/షాబాద్ : చేవేళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు తొంట వెంటయ్య అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు తమ్మళి రవీందర్ పార్టీ నాయకులతో కలిసి గడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే సాధ్యం అన్నారు. చేవేళ్ల నియోజకవ్గ ఇంచార్జ్ భీంభరత్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దండు రాహూల్, వాజిద్ తదితరులు ఉన్నారు.

## రాజకీయాల్లోకి మతాన్ని తీసుకురావడం సరికాదు

### డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: మతం వ్యక్తిగత విశ్వాసమని, రాజకీయాల్లో దాన్ని తీసుకురావడం సరికాదని కాంగ్రెస్ పార్టీ చేవేళ్ల ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. తన రాజకీయ ప్రత్యర్థి ఏం అభివృద్ధి చేశారో...ఏం అభివృద్ధి చేస్తానో చెప్పకుండా...వట్టి మాటలు చెబుతున్నారని ఆయన విమర్శించారు. బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రజల బాధలపై మాట్లాడకుండా భావోద్వేగ అంశాలపై మాత్రమే మాట్లాడుతున్నారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రంజిత్‌రెడ్డి బుధవారం శేరిలింగం పల్లి,వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తాను చేవేళ్ళ ప్రజలకు మంచి చేశానని, మళ్ళీ గెలుస్తనంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. తన ప్రత్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈ ప్రాంతం ప్రగతి మరచి లోకల్, నాన్ లోకల్ అంటూ భావోద్వేగ రాజకీయం లేదా మతోన్మాద ఉద్వేగంతో రాజకీయం చేస్తున్నారని రంజిత్ రెడ్డి మండిపడ్డారు.తాను 40 ఏండ్లుగా ఇక్కడే ఉంటున్నానని, తనను నాన్ లోకల్ అనడం ఏంటని ప్రశ్నించారు.ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రజల ద్వారా ఓట్లను దండుకునేందుకు రకరకాల కుట్రలు చేస్తున్న బిజెపి నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని కాంగ్రెస్ పార్టీ చేవేళ్ల ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరు

నార్సింగి: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆ పార్టీ



గండిపేట మండల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం కోకాపేటలోని పిసిసి అధికార ప్రతినిధి ముంగి జయపాల్ రెడ్డి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి , తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఫహిమోద్దీన్ ఖురేషి హాజరైనారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఆరు గ్యారంటీలను ప్రజలలోకి తీసుకెళ్లి ఎన్నికల భారీ మెజార్టీకి కృషి చేయాలని కోరారు. ఓటింగ్ శాతం పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి కాంగ్రెస్ విజయం కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేసి చేవేళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ,కాంగ్రెస్ పార్టీ గండిపేటమండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ,ఓం ప్రకాష్ రెడ్డి, సాయి రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, విజయబాబు, దుర్గేష్ యాదవ్, అమరేందర్ రెడ్డి,నరేశ్ , మైలారం శ్రీనివాస్, ప్రవల్లిక కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు

### రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ ప్రభంజనం కొనసాగుతుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గగన్‌పహాడ్‌లోని సెలబ్రిటి కన్వెన్షన్‌లో చేవేళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో "ప్రవాసి సమ్మేళన్" పేరిట నిర్వహించిన చాయ్‌పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలో నివసించే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవేళ్ల నుండి బిజెపిఅభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని చేవేళ్ల బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. తమ పెట్టుబడులు, వ్యాపారాలతో తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడంలో ఉత్తరాధి రాష్ట్రాలకు చెందిన వారి పాత్ర ఉందన్నారు. కార్యక్రమంలో రాజస్థాన్ చీఫ్‌విప్ నారాయణ్‌లాల్ పంచారియా, రాజస్థాన్‌లోని అహోర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఛగన్ సింగ్ రాజ్పుతోహితో పాటు చేవేళ్ల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుత్వం మారిన ప్రజల బతుకుల్లో మార్పు రాలేదు
### తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై

తెలంగాణలో ప్రభుత్వం మారిన ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని బిజెపి తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై అన్నారు. రంగారెడ్డి శేరి






లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి సంధ్యా కన్వెన్షన్ సెంటర్ 19 ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ (ఫ్రైట్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవేళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి అన్నామలై పాల్గొన్నారు. ఫ్టవేర్ ఉద్యోగులతో లెట్స్ యునైట్ వికసిత్ భారత్ పేరుతో ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలల క్రితం తెలంగాణలో ప్రభుత్వం మారినప్పటికీ, ప్రజల జీవన విధానంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. అవినీతిలో, ప్రజలను దోచుకోవడంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల మధ్య ఎలాంటి తేడాలేదని ఎద్దేవాచేశారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మోదీ తీసుకొచ్చిన ఆర్థికసంస్కరణలతో ప్రభుత్వరంగ బ్యాంకులన్నీ లాభాల బాటలో పయనిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో రవి కుమార్ యాదవ్, విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి, ఆయన సోదరి అనితారెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్స్‌లో బిజెపిదే హవా

ప్రభుత్వ ఉద్యోగుల సైతం భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని బిజెపి చేవేళ్ల నియోజకవర్గం ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సిర్పూర్ యాదయ్య ప్లే గ్రౌండ్‌లో వాకర్స్‌తో కలిసి భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వం మంచి స్కీంలను అందించిందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎంఎలఎ అందేల శ్రీరాములు, బిజెపి ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్న నరేంద్ర మోదీ

### చిలుకూరులో కొండా సంగీతరెడ్డి ఎన్నికల ప్రచారం



ప్రజాపక్షం/రంగారెడ్డి: యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్న నరేంద్ర మోదీని మరోసారి ప్రధాని పదవి చేపట్టేందుకు బిజెపి ఎంపి అభ్యర్థులను అత్యధికంగా గెలిపించాలని బిజెపి చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతరెడ్డి కోరారు. బుధవారం మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సంగీతారెడ్డి మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో విశ్వేశ్వర్ రెడ్డి రెండు లక్షల భారీ మెజారిటీతో పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

### రాజేంద్రనగర్‌లో కొండా రోడ్ షో



రాజేంద్రనగర్ : చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బుధవారం సాయంత్రం రాజేంద్రనగర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేవేళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లో రెండులక్షల కోట్ల మెజారిటీతో తాను విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. రోడ్‌షోలో రాజేంద్రనగర్ బిజెపి నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మట్లే

### మాజీ మంత్రి, ఎంఎల్ఎ సబితా ఇంద్రారెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి: ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడంలేదని మాజీ మంత్రి, ఎంఎల్ఎ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం చేవేళ్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కందుకూరు, మహేశ్వరం, సరూర్నగర్, బాలాపూర్ మండలాల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన రోడ్ షోలో అభ్యర్థి జ్ఞానేశ్వర్, స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా జరిగిన సభల్లో మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు, హామీలను పక్కకు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఎంపి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎక్కడికెళ్తే అక్కడ దేవుళ్ళపై ప్రమాణాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన తనకు ఎంపిగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిశ్శబ్ద విప్లవంతో గెలుపు నాదే

### చేవెళ్ల బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: తెలంగాణ ప్రజల్లో వచ్చిన నిశ్శబ్ద విప్లవం ఊహించని రీతిలో తన గెలుపునకు కారణం అవుతుందని చేవెళ్ల బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన 'ప్రజాపక్షం'తో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పది ఏండ్లలో తెలంగాణకు చేసిన అభివృద్ధి తన గెలుపునకు దోహదపడుతుందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి చేవెళ్లలో కెసిఆర్ పాల్గొన్న తొలి సభకు ఊహించని రీతిలో చేవెళ్ల నలుమూలల నుండి పెద్ద ఎత్తున జనం పాల్గొనడం జరిగిందన్నారు. దీనికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధే దీనికంతటికీ కారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి నేటికీ ఏ ఒక్క ఆమె కూడా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చినవన్నీ అమలుకాని హామీలని, రెండు లక్షల రుణమాఫీ విషయాన్నే తీసుకుంటే ఇప్పటికే ఎన్నోసార్లు మాట మారుస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మా పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు ముఖ్యంగా యువకులు ఎన్నికల ప్రచారం బ్రహ్మాండంగా నిర్వహిస్తూ కాంగ్రెస్, బిజెపి వైఫల్యాలను వివరించడం జరుగుతుందన్నారు. చేవెళ్ల స్థానంలో బిఆర్‌ఎస్ గెలుపు ఖాయమైపోయిందని చేవెళ్లతో పాటు తెలంగాణ మెజారిటీ స్థానాలను కూడా బిఆర్‌ఎస్ గెలుస్తుందని, ఇప్పటికే అనేక నివేదికలు చెబుతున్నాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వంద రోజుల పాలన, బిఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో రెండు పార్టీల పాలనకు ఎలాంటి తేడా ఉందని ప్రజలు గమనించారని తెలిపారు. అప్పుడే ఏర్పడిన తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా పదేండ్లు పనిచేసిన కెసిఆర్ పని చేసిన కాలంలో పదేండ్లు నిరాంతరాయంగా కరెంట్ ను అందించారు. మిషన్ భగీరథతో ప్రతీ గ్రామానికి తాగు నీరందించారు. రైతులకు పెట్టుబడి అందిందనే విషయాన్ని ఒక రైతు మాత్రమే గుర్తించగలడు. ఈ విషయాన్ని గమనించి రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చారు. విత్తనాలు, దున్నకాలు, ఎరువులు కూలీలకు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇలాంటి సమయాల్లో రైతులు అప్పులు తెచ్చుకుంటారు. రైతుబంధు ఇచ్చి వాళ్లను అప్పుల బారిన పడకుండా చూశారు. ఇలా ఏ పథకం తీసుకున్నా.. ప్రజలకు మేలు చేయడంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని బిఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వివరించారు.



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అనేక సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న తనకు రాజకీయ పదవులతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా, ప్రజాసేవ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో 93 బిసి కులాలను ఏకం చేయడం జరిగిందని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు.దీంతో పాటు చేవెళ్ల ప్రాంతానికి చెందిన 84 గ్రామాలకు గుదిబండగా మారిన కెసిఆర్ కు ప్రాంత ప్రజలు రుణపడి ఉన్నారని, ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన కెసిఆర్‌కు కానుకగా భారీ మెజార్టీతో గెలిపిస్తారని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు.




## డబ్బు, మద్యం పంపిణీపై గట్టి నిఘా

**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ ప్రతినిధి :** మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం పంపిణీ, ఉచిత కానుకల పంపిణీ పై గట్టి నిఘా ఉంచాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాం గ్ గ్యాచ్ భూటియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి లు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి నాయక్ తో కలిసి ఎక్సైజ్, పోలీస్, వాణిజ్య పన్నుల శాఖ, ఇన్ కం టాక్స్ శాఖల అధికారులు, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి, ఎల్.డి. యం తో సమావేశం నిర్వహించి ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యల పై చర్చించి సూచనలు చేశారు. చెక్ పోస్ట్ ల వద్ద అన్ని వాహనాలు తనిఖీ నిర్వహించాలని అన్నారు. బ్యాంక్ లలో అనుమానిత లావాదేవిలు, గూగుల్ పే, యు.పి . ఐ. ఫోన్ పే ద్వారా మల్టి పుల్ ట్రాన్సాక్షన్ లపై బ్యాంక్ అధికారులు పరిశీలించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు . బస్ స్టాండ్, రైల్వే ల ద్వారా డబ్బు, మద్యం రవాణా పై కూడా నిఘా ఉంచాలని అన్నారు. క్యూ ఆర్ కోడ్ కూ పన్స్ ద్వారా చెల్లింపులు పై కూడా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల లో వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి కృషి



**ప్రజాపక్షం /మహబూబ్‌నగర్ :** యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . యాదవ సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . యాదవులు అంటేనే గోవు లాంటి వ్యక్తిత్వం లాంటి వారని ఇతరులకు ఎలాంటి హాని చేయడం తెలియని మంచి మనసున్న మా రాజులు అని ఆయన చెప్పారు . ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తానని ఎప్పుడూ ఏ అవసరం వచ్చిన మన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని ఆయన చెప్పారు . సొంత పనులకు కాకుండా , అందరికి ఉపయోగపడే విషయంలో నన్ను సంప్రదించవచ్చు అని ఆయన చెప్పారు.యాదవులు కమ్యూనిటీ హాల్ పెంచుకొనుటకు సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు . ఈకార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ , బెక్కెరి మధుసూదన్ రెడ్డి , గొర్ల కాపరులు సంఘం అధ్యక్షుడు శాంతన్న , పెద్ద గొల్ల శ్రీకాంత్ , లక్ష్మన్ యాదవ్ , బండి మల్లేష్ యాదవ్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో ప్రచారం



**ప్రజాపక్షం/జడ్చర్ల:** బుధవారం మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీ మన్యం శ్రీనివాస్ రెడ్డి మద్దతు 15 వ వార్డులో రాఘవేంద్ర టెంపుల్ ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. కారు గుర్తుకు ఓటు వేసి మన్యం శ్రీనివాస్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మాజీ ఏఎంసి డైరెక్టర్ మచ్చల శ్రీను సింగిల్ విండో డైరెక్టర్ జీవన్, గుండప్ప ప్రజలను కోరారు. బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రవిశంకర్ , సలీం , నరసింహులు, రామనంద్, అసదు, లడ్డు, రాజు పాల్గొన్నారు.

## బిజెపిలోకి మాజీ సర్పంచుల చేరిక




**ప్రజాపక్షం/మహ్మదాబాద్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మాజీ సర్పంచులు జిల్లా కార్యవర్గ సభ్యులు అయిన తిరుపతి రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన పరమేశ్ రెడ్డి, ఆధ్వర్యంలో చేరడం జరిగింది. సంగయ్యపల్లి తండా మాజీ టీఆర్ఎస్ సర్పంచు చాంది భాయ్, వెంకటరెడ్డి పల్లికి చెందిన మాజీ కాంగ్రెస్ సర్పంచు వెంకటరెడ్డి, కంచంపల్లి గ్రామానికి చెందిన మాజీ టిఆర్ఎస్ సర్పంచు అంజిలయ్య తదితరులు టీఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బిజెపి యువ నాయకులు తిరుమలేష్, మైబయ్యా, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు షేవకు, మున్నూరు చందు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ కోసం పడిగాపులు



**ప్రజాపక్షం / మల్దకల్ :** బిజ్వారం గ్రామంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పింఛన్ సొమ్ము కోసం పడిగాపులు కాస్తున్నారు. మల్దకల్ మండలం పరిధిలోని దాసరిపల్లి,మేకలపల్లి వృద్దాప్య, వితంతు, దావ్యాంగులు ఒంటరి మహిళలు తదితర వర్గాల వారికి ప్రతినెల ప్రభుత్వం పింఛన్ లు ఏ ఊరిలో ఉన్న వారికి పింఛన్లు పింపిన్లు పంపిణీ చేస్తుంటే ఈ నెల మాత్రం బిజ్వారం పంచాయతీ కార్యాలయం దగ్గర 200 మంది పింఛన్ సొమ్ము కోసం దివ్యాంగులు వయస్సు పై బడిన వారు ,రోగులు పింఛన్ సొమ్ములు కోసం కావాలంటే ఒక కిలోమీటర్ దూరం వెళ్లి పింఛను సొమ్ములు కోసం ఉదయం నుంచి పడిగాపులు పడి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎర్పడిందని పింఛన్దారులు ఆందోళన చెందుతున్నారు.



## బిజెపికి మద్దతుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి రోడ్ షో

**ప్రజాపక్షం / మల్దకల్ :** మండల కేంద్రంలో నిడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ భరత్ ప్రసాద్ కి మద్దతుగా బుధవారం మల్దకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నడిగడ్డ పోరాట హక్కుల సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ పోతుగంటి భరత్ ప్రసాద్ ,జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రోడ్ షో ర్యాలీని ప్రారంభించారు. రోడ్‌షో లో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ కి,బిజెపి పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ కి గ్రామ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.ఈ ర్యాలీలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకుల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం



**ప్రజాపక్షం /మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మీరు ఆశీర్వాదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏనుగొండ , బికె రెడ్డి కాలనీ , బండమీద పల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి తో కలిసి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేస్తున్నాం అని ఎన్నికల కోడ్ వల్లనే కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు . పాలమూరు అభివృద్ధి కి మీ అమూల్యమైన ఓటు వేసి వంశీచంద్ రెడ్డి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు .మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు నెలల లోపే మన పాలమూరు బిడ్డ గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 10 వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు అని, రానున్న రోజుల్లో ఇంక ఎన్నో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పథకాలు మన కోసం ఎదురు చూస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు .అలాంటి అభివృద్ధి మన భవిష్యత్తు తారాలకు అందాలంటే మన మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు . ఈ పార్లమెంట్ ఎన్నిక సాధారణమైనది కాదని , రేపటి పాలమూరు భవిష్యత్తు అని ఆయన చెప్పారు . కాబట్టి కాంగ్రెస్ పార్టీ గెలుపు కేవలం ఒక పార్టీ కి సంబందించినది కాదని , అది మన మహబూబ్‌నగర్ భవిష్యత్తు అని ఆయన స్పష్టం చేశారు . కాబట్టి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, మీ ఒక్క ఓటు పాలమూరు భవితవ్యాన్ని నిర్ణయిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు నూతి శ్రీకాంత్ గౌడ్ ,ఎన్ పి.వెంకటేష్ ,మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎపి మిథున్ రెడ్డి , రాధ , రాధ అమర్ , కౌన్సిలర్ గిరిధర్, మాజీ కౌన్సిలర్ లింగమయ్య , ప్రిన్స్ అక్బర్, పీర్ సాధిక్,శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## వంశీచంద్ రెడ్డి గెలుపుకోసం ప్రచారం

**ప్రజాపక్షం / కొత్తకోట :** దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నిర్వేన్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి వివరిస్తూ బ్యాలెట్ నమూనా చూయిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విశ్వనాథం, రామకృష్ణ, నరేందర్ గౌడ్ , పుల్లన్న, రవి, సోషల్ మీడియా కో ఆర్డీనేటర్ శివ, జానకి రాముడు, బాలరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశ అభివృద్ధి

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని మండల ఇంచార్జీ పెద్దిరాజు అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌కు మద్దతుగా బుధవారం మండల పరిధిలోని చిట్యాల గ్రామం ఉపాధి హామీ క్షేత్రంలో మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కరపత్రాలను అందజేసి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంభవ వెంకటేష్ , మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్‌గౌడ్ , సీనియర్ నాయకులు జంగిది బాలరాజ్ , ప్రదీప్ కుమార్ , పరికి శ్రీనివాసులు, భాస్కరావు, వెంకటసాగర్ , బూత్ కమిటీ అధ్యక్షుడు జంగిడి యాదగిరి, పెద్దమ్మకుల వెంకటేష్ , అంజి తదితరులు పాల్గొన్నారు.

## బలగాల వసతి ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** ఈ నెల 13న జరగబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో వనపర్తి జిల్లా ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు వస్తున్న కేంద్ర సాయుధ బలగాల వసతి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె. రక్షిత మూర్తి బుధవారం పర్యవేక్షించారు. సంఘం ఫంక్షన్ హాల్ , గంజిలో గల మార్కెట్ యాడ్‌ను మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. బలగాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు , సిఐ నాగభూషణంలకు ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత
### మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**ప్రజాపక్షం / మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం హన్వాడ మండల పరిధిలోని మునిమోక్షం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులని పట్టించుకోవడం లేదని, పంటలు ఎండి ఒకవైపు రైతులు ఇబ్బంది పడుతుంటే చేతికి వచ్చిన కొంచెం పంట కూడా కొనుగోలు చేయడం లేదన్నారు. బీజేపీ దేవుని పేరుతో ఓట్ల కోసం ప్రయత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో మరో మారు ఓట్ల కోసం వస్తున్నారన్నారు. వీరికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తే మీ పక్షాన పోరాడి మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి గురించి ఆలోచన చేయమని కాంగ్రెస్ బీజేపీలకి ఎన్నికల బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ , సీనియర్ నాయకులు రమణరెడ్డి, చెన్నయ్య, నరేందర్ , కొండా బాలయ్య, కృష్ణయ్యగౌడ్ , నాగయ్య, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలు నమ్మవద్దు
### ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి



**ప్రజాపక్షం / మహబూబ్‌నగర్ :** బీజేపీ, బీఆర్ఎస్ చెప్పే మాయమాటలు నమ్మవద్దని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టి ఆనంద్, కెంద్యాల తమ్మప్ప, దుప్పల్లి అరవింద్ కిశోర్ ల ఆధ్వర్యంలో భూత్పూర్ మున్సిపాల్టీ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ యాదగిరి దయానంద్, శాలివాహన సంఘం అధ్యక్షులు కుమ్మరి బందెన్న, కోర్ శేఖర్‌లతో పాటు 25 మంది ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలుపించుకోవాలన్నారు. వంశీచంద్ రెడ్డి గెలుపుతోనే పాలమూరు జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పతాక స్థాయికి ప్రచారం

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ గడువుకు కేవలం నాలుగు రోజులే మిగిలి ఉండటంతో ఎన్నికల బరిలో ఉన్న మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు, నియోజకవర్గ , మండల, గ్రామ స్థాయి నాయకులు తమ పార్టీ అభ్యర్థికే ఓట్లు వేయాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి పార్టీ నాయకులు ఉపాధి హామీ పని జరిగే ప్రదేశాలకు వెళ్లి ఉపాధి హామీ కూలీలకు తమ పార్టీ హామీలను గుర్తు చేస్తూ ఉపాధి హామీ కూలీలను కూడా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గ్రామ, మండల స్థాయి డీలర్లు తమ కార్యకర్తలకు అన్ని సౌకర్యాలను కల్పిస్తూ ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.



## మాటలగారడీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** మాటలగారడితో కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లను మోసంచేసి అధికారంలోకివచ్చిందని బిఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎంఎల్ఎ కెటిఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోభాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంటుపరిధి కల్వకుర్తిలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపిసీటుతోపాటు 11 ఎంపిసీట్లలో బిఆర్ఎస్‌పార్టీని గెలిపిస్తే సంవత్సర కాలంలో రాష్ట్రంలో రాజకీయాలను కెసిఆర్ శాసిస్తారని కెటిఆర్ అన్నారు. హామీల సంగతి ఏమోకాని కాంగ్రెస్‌లూటిమాత్రం చాలా చేసిందన్నారు. కరెంటుకోతలు పెరిగాయని, ఇన్నాళ్లుగా కనిపించని ఇన్వర్టర్లు జనరేటర్లు మళ్లీ కనిపిస్తున్నాయని అన్నారు. 2014లో మోడి అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్‌ధర రూ.400 ఉంటే ప్రస్తుతం 1200లకు చేరిందన్నారు. ఈసారి మోడికి ఓటేస్తే సిలిండర్‌ధర రూ.5వేలకు చేరుతుందన్నారు. పెంచిన ధరలతో సామాన్య ప్రజలనుంచి నరేంద్రమోడి రూ.30లక్షలకోట్లు దోచుకున్నారన్నారు. ఆమొత్తంనుంచి ఆదాని అంబానిలకు రూ.14.50లక్షలకోట్ల రుణమాఫీ చేశారని తెలిపారు. రోడ్‌షోలో మాజీ ఎంఎల్ఎ జైపాల్‌యాదవ్, రాష్ట్రపుడ్ కమీషన్‌చైర్మన్ గోలిశ్రీనివాస్‌రెడ్డి, మిషన్‌భగీరథ మాజీవైస్‌చైర్మన్ ఉప్పలవెంకటేష్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, జడ్పిటిసి విజితారెడ్డి పాల్గొన్నారు.

# కెటిఆర్ చిల్లరమాటలు మానుకోవాలి
### ప్రజాభిమానం కోల్పోయిన బిఆర్ఎస్ : టిపిసిసి అధికారప్రతినిధి బాలాజిసింగ్



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** ప్రజాపాలన అందిస్తున్న ప్రభుత్వంపై టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చిల్లరమాటలు మానుకోవాలని జిల్లా జడ్పివైస్‌చైర్మన్, టిపిసిసి అధికారప్రతినిధి బాలాజిసింగ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ ఇందిరాశోభన్ తోకలిసి బుధవారం పట్టణంలోని యుటిఎఫ్‌భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో టిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్‌షో కార్యక్రమం ప్రజలులేక విలవిలపోయిందని, ప్రజాభిమానాన్ని కోల్పోయినపార్టీ టిఆర్ఎస్‌పార్టీ అని కల్వకుర్తి ప్రజలకు క్షమాపణ కోరినప్పుడే పార్టీ అభ్యర్థి ఓటమిని ఒప్పుకున్నట్లేనని ఆయన తెలిపారు. తొమ్మిదిన్నరఏళ్ల బిఆర్ఎస్‌పాలనలో అహంకారం అవినీతితో కొనసాగించి ప్రజాస్వామ్యాన్ని గాల్లో కలిపారని పత్రిక సమావేశాలలో రాజ్యాంగాన్ని మార్చుకోవాలని అనడంతోనే మీనియంతపాలనను రాష్ట్ర ప్రజలు గమనించారని కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలుపట్టంకట్టారని ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. మీ ప్రభుత్వంలో కుటుంబపాలన కుటుంబసభ్యులకే పదవులు ఏకపక్షంగా నిర్ణయాలు ఉండేవని ఆరోపించారు. ఆగస్టు15లోపు రుణమాఫీచేసి తీరుతామన్నారు. పార్లమెంట్ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ ఇంద్రశోభన్ మాట్లాడుతూ దళితుల ఓట్లుచీల్చేందుకే చీకటి ఒప్పందంతో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను బిఎస్‌పిలోకి పంపించి అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే పార్టీలో చేర్చుకున్నారని ఆమె విమర్శించారు. గడిని బద్దలుకొట్టేందుకు రాజకీయ అరగ్రేటం చేస్తున్నానని చెప్పిన ఆర్ఎస్పి అసెంబ్లీ ఎన్నికలుకాగానే గడిలోచేరడం దళితులను మోసంచేయడమేనని ఆర్ఎస్‌పిని నమ్ముకున్న యువత రోడ్డుపై పడ్డారని అన్నారు. దళితులను మోసంచేసిన టిఆర్ఎస్‌లో ఆర్ఎస్‌పి ఎలా చేరుతారని ఆస్తిత్వంకోసమే టిఆర్ఎస్ ఆరాటపడుతుందని అన్నారు. కుటుంబపాలనకు వ్యతిరేకమన్న బిజెపి నాయకులు ఎంపి కుమారునికి ఎంపి టికెట్ ఎలా ఇచ్చారని ఇది వారసత్వరాజకీయంకాదా అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణరాష్ట్రంలో పదినుంచి 14సీట్లు గెలుస్తామని , అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుదిశగా అడుగులు ఉంటాయన్నారు. చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి అండ కాంగ్రెస్‌జెండా అనే నినాదంతో ప్రజల్లోకి వెళుతున్నామని అన్నారు. కుల రాజకీయాలకు పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు వ్యతిరేకంగా తీర్పు ఇస్తారని ఎంపిరాములువలన మాదిగలకు ఒరిగిందేమిలేదని ఓటుహక్కుఅడిగే నైతికహక్కు వారికి లేదని ఆయన అన్నారు. ఆర్ఎస్‌పి వ్యక్తిగత స్వార్థంతోనే బిఆర్ఎస్‌లో చేరారని అన్నారు. ఈసమావేశంలో కల్వకుర్తి మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్, జడ్పిటిసి అశోక్‌రెడ్డి, రామస్వామి,సంతు యాదవ్, పడకంటివెంకటేష్ ఉన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో పోలింగ్ సన్నద్ధతపై అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, డిఎంహెచ్ఓ, ఎస్ఇ ఎలక్ట్రిసిటి, ఈఈ ఆర్‌డబ్ల్యుఎస్, డిఇఓ, డిపిఓ, డిడబ్ల్యుఓ, మున్సిపల్ కమీషనర్‌లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల13న నిర్వహించే ఎన్నికల విధులలో పాల్గొనేసిబ్బందికి 12న ఎన్నికల సామాగ్రి అందించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలవద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులు రిజర్వు ఇవియం యంత్రాలతో భర్తీ చేయాలన్నారు. ప్రతి పోలింగ్‌కేంద్రంలో అన్ని మౌలికవసతులు, టెంటు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు ఉండేలా సరిచూసుకోవాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** దేశంలో ఇందిరమ్మరాజ్యంవస్తేనే కాంగ్రెస్‌పార్టీ అర్హులందరికి సంక్షేమ పథకాలను అందిస్తుందని పెద్దకొత్తపల్లి ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ ఉపాధికూలీలను ఉద్దేశించి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోభాగంగా ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ బుధవారం మండలంలోని మరికల్, వెన్నచర్ల గ్రామాలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రప్రజలకు అందుతాయని ఈఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరపాక రాధాబాలస్వామి, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, కాంగ్రెస్‌పార్టీ యువ నాయకులు వంగూరు రాంప్రసాద్, జంగంపెద్దరాజు, బాలింగాచారి, గడ్డిగోపులనాగేందర్, ముచ్చిపోతుశంకర్, కోళ్లసుదర్శన్ పాల్గొన్నారు.



## రైతులను అప్రమత్తం చేయాలి
### జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** అకాలవర్షాల నేపథ్యంలో బుధవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌నుండి ఆర్‌డిఓలు, తహసీల్దార్లతో అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి కలెక్టర్ ఉదయ్‌కుమార్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణమార్పులతో జిల్లాలో అకాలవర్షాల కారణంగా ఎక్కడైనాపంటనష్టం వాటిల్లితే పంటనష్టం వివరాలను పక్కాగా అందజేయాలని అధికారులకు సూచించారు. వచ్చే రెండు మూడురోజుల్లో వర్షాలువచ్చే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించిందని చెప్పారు. బలమైన ఈదురుగాలులకు జరిగిన పంటనష్టం, ఆస్తినష్టం వివరాలను ఎప్పటికప్పుడు నివేదించాలని ఆయన సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు టార్పాలియన్స్‌తోకప్పి ఉంచాలన్నారు. ధాన్యం తడవకుండా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## పోస్టల్ బ్యాలెట్ 10వరకు పొడిగింపు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా పోస్టల్‌బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈనెల10వతేదివరకు గడువును పొడిగించిందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. బుధవారంనాటికి గడువు ముగియగా ఎన్నికలసంఘం మరోరెండు రెండురోజులపాటు గడువు పొడిగించిందని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్‌బ్యాలెట సదుపాయాన్ని వినియోగించుకునేందుకు మరో రెండురోజులగడువు పెంచిందని ఈనెల 8వతేదివరకు గడువు ఉండగా మే 10వరకు రెండురోజుల అవకాశం కల్పించినందున ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గారడీ గ్యారంటీలతో మోసపోయాం
### మాజీ ఎంఎల్ఎ బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలలో ఇచ్చిన గారడీ గ్యారెంటీలతో రాష్ట్రప్రజలు మోసపోయి ఇప్పుడు గోసపడుతున్నారని మాజీ ఎంఎల్ఎ బీరంహర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోభాగంగా మాజీ ఎంఎల్ఎ బీరంహర్షవర్ధన్‌రెడ్డి , ఎన్నికల ఇంచార్జీమాజీస్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, కొల్లాపూర్, ముష్టిపల్లి, మరికల్ గ్రామాలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్ఎ బీరం మాట్లాడుతూ బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ మెడలువంచి ఆరు గ్యారంటీలను అమలుచేస్తారని అన్నారు. కార్యక్రమంలో మరికల్ సర్పంచ్ పుట్టకృష్ణవేణి, టిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, కొత్తపేటసింగిల్‌విండోచైర్మన్ కట్టరాజాగౌడ్, పెద్దకొత్తపల్లి ఎంపిటిసి రేణుకనాగరాజు, టిఆర్ఎస్‌పార్టీ నాయకులు సింగారం వెంకటయ్య, పిల్లిగండ్ల నాగరాజు, జక్కులనర్సింహ్మా పాల్గొన్నారు.



## మల్లురవి గెలుపే లక్ష్యంగా ప్రచారం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** మండలపరిధిలోని జిల్లెల్ల గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మల్లురవి గెలుపుకోసం ఎంఎల్ఎ కసిరెడ్డినారాయణరెడ్డి ఆదేశానుసారం మాజీసర్పంచ్ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో గడపగడపకుతిరిగి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ చేయిగుర్తుకు ఓటువేసి మల్లురవిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల శ్రీకాంత్‌రెడ్డి, హనుమాన్‌దేవాలయం చైర్మన్ కొమ్మగొనిరవిగౌడ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు ఎముకరవి, అరుణమ్మ,గుమ్మకొండమహేందర్, బాల్‌జంగయ్య, ఎముకమహేష్, రంగారెడ్డి, శ్రీహరి,బాలకృష్ణ, చిక్కొండబీరయ్య, నాపమల్లయ్య, సుల్తాన్,చిక్కొండశ్రీశైలం, కుమ్మరి శ్రీరాములు, కుమ్మరిబాలకృష్ణ, యారరాధచిక్కొండజంగయ్య, బాల్‌రాజు, జంగయ్య, మంగలి నర్సింహ్మా, నితిన్,పవన్, శ్రీశైలం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట మండలంలోని చెర్లపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసిఆర్ హయాంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేశారని గుర్తు చేశారు. కేసిఆర్ పాలనలో రైతులకు సకాలంలో రైతుబంధు, రుణమాఫీ, నిరంతరం కరెంట్ ఇచ్చేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలు తలెత్తాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , ఎంపీపీ గుంత మౌనిక మల్లేష సిడిసి చైర్మన్ చెన్న కేశవరెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంకుమార్ , శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ , నాయకులు బ్రహ్మయ్య, రవీందర్ రెడ్డి, వినోద్‌కుమార్ రెడ్డి, నర్సింహగౌడ్ , బాలకృష్ణ, శరవంద, లక్ష్మారెడ్డి, శ్రీనివాసులు, రాములు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జోరు.. ప్రచారంలో హోరు



ప్రజాపక్షం/ జవహర్‌నగర్: మల్కాజిగిరి పార్ల మెంట్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డికి గెలుపు పక్కా గెలుస్తుందని అని కార్పొరేటర్ పల్లపు రవి అన్నారు. బుధవారం సునీతామహేందర్‌రెడ్డి గెలుపును కోరుతూ కార్పొరేషన్‌లోని 6వ డివిజన్‌లో ఇంటింటా ప్రచార కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లపు ఉపేంద్ర, ప్రశాంత్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కిరాణాషాప్ దగ్ధం



ప్రజాపక్షం/దౌల్తాబాద్ : దౌల్తాబాద్ మండల కేంద్రంలో ముస్లిం సోదరుడు ఎండి సలీం కిరాణ షాప్ షార్ట్ సర్క్యూట్ తో సాప్ పూర్తిగా దగ్ధమైంది. దాదాపు 4లక్షల పై ఆర్థిక నష్టం జరిగిందన్నారు. మానవత దృక్పథం చూపి దౌల్తాబాద్ మాజీ సర్పంచు శిరీష రమేష్ ,బిఆర్ఎస్ నాయకులు వెంకటేషం తన వంతు సహయంగా 10వేల అర్థిక సహయం బాధిత కుటుంబానికి ఆర్థిక సహయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైపాల్‌రెడ్డి ,నరోత్తంరెడ్డి , మల్కరాజ్, ఆశప్ప ,కిష్టప్ప రాములు , దస్తప్ప, చెన్నప్ప, బాలరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్‌రెడ్డిని ఆశీర్వదించండి

### స్పీకర్ ప్రసాద్‌కుమార్



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ మండల పరిధిలోని మైలరందేవరంపల్లి గ్రామంలో బుదవారం నాడు స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లి ఎన్నికల్లో తనను దీవించినట్లుగానే 13న జరుగబోవు లోక్ సభ ఎన్నికల్లో రంజిత్‌రెడ్డి ని దీవించాలని అన్నారు. ఎలక్షన్‌కోడ్ అనంతరం గ్రమంలో సీసీ రోడ్లకోసం 200లచ కోట్ల రూపాయలు మంజురుకై కృషి చేస్తానని గ్రామ ప్రజల కోరక మేరకు గ్రామానికి చెరువు తీసుకువచ్చే కార్యక్రమం చేస్తానని ,చుట్టు పక్కల గ్రామాలన్నింటికి ఉపయోగపడేలా గ్రామంలో గ్రామీణ బ్యాంక్ ,పిఎచ్‌సి సెంటర్‌ను తీసుకువస్తామని అన్నారు. నెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థీ రంజిత్‌రెడ్డి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి , మహిపాల్‌రెడ్డి , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



ప్రజాపక్షం/నవాబుపేట్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, కిసాన్ సేల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిలు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను గురించి వివరిస్తూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు పూర్తి చేశామని,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ ఆగష్టు 15 లోపు పూర్తి చేస్తారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో న్యాయం చేసే ఏకైక ప్రభుత్వమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనందం, నహీం, మహేష్, పరమేష్,హైమత్, అజుమొద్దీన్, కుమార్, శంకరయ్య, కైసర్ కిష్టయ్య నర్సింలు, షాకీర్, ఖాజా, జఫ్ఫార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/చర్లపల్లి: పారిశ్రామిక వేత్తల అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి,మాజీ ఎంఎల్ఓ మైనంపలి హనుమంతరావులు అన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెం టు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం బుధవారం చర్లపల్లి పారిశ్రామిక వాడలోని సిఐఎ భవనంలో పారిశ్రామిక వేత్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.మల్కాజ్‌గిరి పార్లమెంటు అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డికి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని,పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పరమేశ్వరరెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి, సిఐఎ అధ్యక్షులు గోవిందారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి, కొత్త అంజిరెడ్డి,రాఘవరెడ్డి,సురేందర్‌రెడ్డి,స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డమ్మీ ఇవిఎం మిషన్ల ద్వారా బిజెపి కార్పొరేటర్ శ్రావణ్ ప్రచారం



ప్రజాపక్షం/ మల్కాజిగిరి: ఎన్నికల ప్రచారంలో భా గంగా మల్కాజిగిరి డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ శ్రావణ్ ఆధ్వర్యంలో డమ్మీ ఈవిఎం మిషన్ల ద్వారా ఈటెల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. బలరాంనగర్ ప్రాంతంలో పార్టీ నేతలు సూరజ్‌సింగ్, హిమావంత్, శ్రీనివాస్, సునీత తదితరులతో ఇంటింటికి తిరుగుతూ డమ్మీ ఈవిఎం మిషన్ చూపిస్తూ కమలం గుర్తును చూపిస్తూ ఓట్లు వేయాలంటూ కోరారు.

## బిజెపిని గెలిపించాలి



ప్రజాపక్షం/మర్పల్లి : వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బిజెపి అభ్యార్థీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుకోసం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామల్లో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న పథకాలను ప్రజలకు వివిరించారు. చేవేళ్ల లోక్ సభ ఎన్నికల్లో కొండ కు 13న ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జంగం జైపాల్, బలరాం గౌడ్, శ్రీమంత్‌కుమార్, నర్సింలు యాదవ్ , రాజు , చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

## ఈటల గెలుపు కోసం ప్రచారం



ప్రజాపక్షం/మల్కాజిగిరి: మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటలను గెలిపించటం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలంటూ వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్‌లోని శివసాయినగర్, రేణుకానగర్, వినోభానగర్ ప్రాంతాల్లో ఇంటింటికి తి రుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకా లు, ఈటెల ఎంపిగా చేయను న్న అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. మౌలాలి డివిజన్‌లోని ద్వారకమే కాలనీ, విగ్నేశ్వర కాలనీ, మొగల్ కాలనీ ప్రాంతాల్లో బిజెపి సీనియర్ నేత మోహన్‌యాదవ్, మధు, రాజు, మహేష్ యాదవ్, మేకల దీప్తి, అర్చన, ప్రవలిక, నిఖిల్ యాదవ్, శేఖర్, హర్షిత్, సురేష్ తదితరులతో కరపత్రాల పంపిణీతో ఈటెలను భారీ మెజారిటీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు.

# రేవంత్‌రెడ్డితోనే కొడంగల్ అభివృద్ధి

### టిపిసిసి సభ్యుడు మహ్మద్ యూసుఫ్



ప్రజాపక్షం / కొడంగల్ : కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి రేవంత్‌రెడ్డి హయంలోనే జరిగిందని టీపీసీసీ సభ్యులు మహ్మద్ యూసుఫ్ అన్నారు. బుధవారం కొడంగల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు ఎంపీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంగళవారం రాత్రి బిజేపీ అభ్యర్థి డికె అరుణమ్మ కొడంగల్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేయడమే కాకుండా నియోజకవర్గ అభివృద్ధి బిజేపీ హయంలోనే జరిగిందంటు హస్యస్పద వాఖ్యాలు చేయడం జరిగిందన్నారు. బిజేపీ పార్టీ ఎనాడైన అధికారంలో వచ్చిందా అని ప్రశిన్ంచారు. కొడంగల్‌లో బిజేపీ పార్టీనే లేదు అసలు నాయకులు కార్యకర్తలు లేరు అంటు వాఖ్యానించారు. గతంలో రేవంత్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఎంఎల్‌ఏగా ఉండి ప్రతిపక్ష పార్టీలో ఉన్న ఎంతో అభివృద్ధి తీసుకురావడం జరిగిందన్నారు. కొడంగల్‌లో ప్రతి మండల కేంద్రాలలో డబుల్ రోడ్లు, జూనియర్ కాలేజీలు, డిగ్రి కాలేజీలు పాలిటెక్నిక్ కాలేజీలు, విద్యుత్ సభ్‌స్టేషన్‌లు, వైద్య ఆసుపత్రిలు, ఇలా ప్రతి అభివృద్ధిలో రేవంత్‌రెడ్డి కృషి ఉందన్నారు. ప్రతి అభివృద్ధికి అడ్డుపుల్లలు వేసింది నీవు కాదా అని ప్రశ్నిస్తు అభివృద్ధిపై డికె అరుణకు సవాల్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అడ్రస్ గల్లంతు అయిందని ఎద్దెవ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి దెబ్బకు బిఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోయిందని గత 5 ఎళ్లలో ఎంపీగా ఉన్న మన్నె శ్రీనివాస్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి గాని, పాలమూర్ జిల్లాకు గాని ఎమైనా ఉపయోగం ఉందా అని ప్రశ్నించారు. మీటింగ్‌లో గాని, సమావేశాలలో గాని సరిగ్గా మాట్లాడటం చేతగాని ఎంపీని ఎందుకు గెలిపించాలని ప్రశ్నించారు. ఇప్పటికైన పార్లమెంట్ మన పాలమూర్ జిల్లా అభివృద్ధిపై గలం విప్పి సమస్యలపై ప్రభుత్వాలపై చర్చించి నిధులు తీసుకురాగల సత్తా ఉన్న నాయకుడికి ఓటు వేసి అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ఎందుకు పనికిరాకుండా పోతుందని మన ఓటును వృధా చేసుకోవద్దని కోరారు. సమావేశంలో మాజీ జేడ్పీటీసీ ఎనుగుల భాస్కర్, అసీఫ్‌ఖాన్, మురళీధర్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌లో చేరనున్న మేడ్చల్ చైర్‌పర్సన్ మర్రి దీపికారెడ్డి



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: బిఆర్ఎస్‌కు చెందిన మేడ్చల్ పురపాలక సంఘ చైర్‌పర్సన్ మర్రి దీపికా రెడ్డి ఆ పార్టీకి వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే ఈ పు ర పాలక సంఘానికి చెందిన 12 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో తనపై రెండ వ సారి అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే అవకాశాన్ని తిప్పికొట్టే లక్ష్యంగా తన పదవిని కాపాడుకొనేందుకు కాంగ్రెస్ పా ర్టీలో చేరనున్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీని కోసం బుధవారం చైర్‌పర్సన్ దీపికా రెడ్డి భర్త బిఆర్ఎస్‌కు చెందిన సీనియర్ నేత మర్రి నర్సింహారెడ్డి ఘట్‌కేసర్‌లోని ప్రతాపసింగారంలో ఉంటున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కల్సి కాంగ్రెస్‌లో చేరేందుకు చర్చలు జరిపినట్లు వారి అనుచరులు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరి ప్రవేశ పెట్టినప్పటిన అవిశ్వాస తీ ర్మానం నానా కష్టాలు పడి వీగి పోయేలా చేసుకొన్నారు. గత రెండు మాసాలుగా రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా మేడ్చల్ జిల్లాలోనూ బిఆర్ఎస్ పార్టీ నుం డి పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలు, ప్రజా ప్రతినిధులు ప్రతి రోజు రాజీనామాలు చేస్తుండటంతో మారుతున్న రాజకీయ సమీకరణాలే కాకుండా మరో సారి తనపై కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టనున్నారన్న సమాచారంతో దాన్ని ఎదుర్కొనేందుకు తాను సైతం కాంగ్రెస్‌లోనే చేరటం ద్వారా సులభమవుతుందని భావిస్తూ కాంగ్రెస్‌లో చేరనున్నారని తెలుస్తోంది.

## కేంద్రంలో బిజెపిని ఓడించాలి




ప్రజాపక్షం/చర్లపల్లి: బిజెపిని ఓడించడమే ప్రస్తుత కర్తవ్యమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు పిలుపునిచ్చారు. బుధవారం చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 138వ మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా పార్లమెంటు ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చుక్కా రాములు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ 138 సంవత్సరాల క్రితం కార్మికుల ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న పని గంటల దినం మేడే అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం నాలుగు కోడ్‌లను అనేక రకాలుగా మార్పులు చేసి సిద్ధం చేసిందన్నారు.బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చేప్పాలంటే బిజెపిని ఓడించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐలా చైర్మన్ రోషిరెడ్డి,సిఐటియు జిల్లా నాయకులు చంద్రశేఖర్,జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



ప్రజాపక్షం/ నిజాంపేట్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునిత గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేయాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలోని సిటీ ప్యాలెస్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సన్నాహక సమావేశం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తమిళనాడు ఎంపి సిన్నమలై జ్యోతి మణి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునిత గెలుపు కోసం బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేయాలని, నియోజకవర్గం నుండి లక్ష మెజారిటీ ఇచ్చి సునితను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. సబ్బండ వర్గాలను అక్కున చేర్చుకుని సమ న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికి సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పట్నం సునితని గెలిపించుకుని మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్‌ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కుత్బుల్లాపూర్‌ని ప్రత్యేక నియోజకవర్గంగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, రాబోవు రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జ్యోత్స్నా, పున్నారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రవన్ కుమార్, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, జహంగీర్, రంగారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిలిస్తే పలికే బిఆర్ఎస్ అభ్యర్థికే మద్దతివ్వండి : కెటిఆర్



ప్రజాపక్షం/మల్కాజిగిరి: అధికారమే లక్ష్యంగా ఓట్ల కోసం హామీలిచ్చి పీఠ మెక్కగానే ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మాయమాటలతో ప్రజలను మోసం చేసే కాంగ్రెస్, బిజెపిలకు ఈ ఎన్నికల్లో ఓటర్లు బుద్ధి చెప్పాలంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి నియోజకర్గంలోని మౌలాలి ప్రాంతంలో ఉన్న బంజారా ఫంక్షన్ హాలులో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బుధవారం నిర్వహించిన ముస్లిం మైనారిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పిలిస్తే పలికే స్థానిక అభ్యర్థి అయిన రాగిడిని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఎన్నికల్లో పోటీ చేసేందుకే ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులను వారిని ఓడించి వారి స్వస్థలాలకే తిప్పి పంపాలన్నారు. తమ ప్రభుత్వ పాలనలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు పరచిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న దశాబ్ద కాలంలో ఏ నాడైనా నీటి కొరత, విద్యుత్ కష్టాలు ఎనాడైనా, కనపించాయా అని ఆయన ప్రశ్నిస్తూ అదే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కేవలం నాలుగు మాసాల్లోనే ఆ కష్టాలు ప్రారంభమయ్యాయన్న విషయం ప్రజలు ఆలోచించాలని కోరారు. మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖరరెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబిసి చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీతా రాము యాదవ్, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నేతలు రావుల అంజయ్య జెఎసి వెంకన్న అమీనుద్దీన్, జెకె హన్మంతరావు, చిన్న యాదవ్, ఇబ్రహీం, ఉస్మాన్, ఖలీల్ భాయ్, ఉపేందర్‌రెడ్డి, పరమేష్, లక్ష్మ ణ్ యాదవ్ వద్దం పరమేశ్వరరెడ్డి, చాంద్ పాషా, డైమండ్ షేక్, రెహమత్, అతిక్ పాషా, ఆరిఫ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎంఎల్‌ఏ బిఎల్ఆర్ ఇంట్లో భోజనం చేసిన కెటిఆర్

ప్రజాపక్షం/చర్లపల్లి: బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల సరళిని తెలుసుకోవడానికి కుశాయిగూడకు విచ్చేనిస ఆయన స్థానిక శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి సైనిక్ పురిలోని నివాసానికి విచ్చేసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయనతో పాటు మాజీ మంత్రి,మేడ్చల్ ఎంఎల్‌ఏ చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,ఎంఎల్‌ఏలు మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్, మర్రి రాజశేఖర్‌రెడ్డి,ఎన్నికల ఇన్‌చార్జ్ జహంగీర్, రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి,కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి,ప్రభుదాస్,గీతప్రవీణ్,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,శ్రీనివాస్ రెడ్డి,అంజయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు ఎగిరిపోయిన ఇంటి పైకప్పు

### ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీరు పెట్టుకున్న బాధిత కుటుంబం



ప్రజాపక్షం/నవాబుపేట్ :తీవ్రమైన ఎండకు ప్రజలు బేజారెత్తిపోయి. మరో వైపు రాత్రి ఒక్క సారిగా గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులకు వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ముబారక్ పూర్ గ్రామానికి చెందిన వడ్డె నాగమణి బుచ్చయ్య ఇంటి రేకులు మొత్తం ఎగిరి అల్లంత దూరాన పడడంతో రేకులు మొత్తం పనికిరాకుండ పోయాయి. ఇటివలనే అప్పు చేసి మరి ఇంటికి రేకులు నిర్మించునట్లు వారు తెలిపారు. ఇంటిపైన గల రేకులు అన్ని గాలికి లేచిపోవడం వల్ల వీలువైన నిత్యావసర వస్తువులు సుమారుగా 50వేల వరకు ఆస్తి నష్టం కావడం జరిగిందన్నారు. వర్షానికి భార్యపిల్లలతో కలిసి ఇంట్లో ఓ మూల బిక్కు బిక్కుమంటూ తలదాచుకున్నారు. ఉన్న గూడు కాస్త చెదిరిపోవడంతో నిరుపేద కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కన్నీరు పెట్టుకొని వేడుకున్నారు. అంతే కాకుండ ఈ రేకులు ఎగిరి విద్యుత్ స్తంభం విరిగి గుట్టమీది మనీలసత్తయ్య ఇంటిపై పడడంతో వారి ఇంటి పై ఉన్న రేకులు కూడ పాడైపోయాయి. కావున అధికారులు ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రైతు ఎజెండా.. జాతీయ ఎజెండా లేని పార్టీ బిఆర్ఎస్

### తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు



ప్రజాపక్షం / కొడంగల్ : తెలంగాణలో రైతుల ఎ జెండా.. జాతీయ ఎజెండా లేని బిఆర్ఎస్ పార్టీకి ఎంపీలుగా ఎందుకు గెలిపించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మండల పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అధ్యక్షతన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్వామినాథన్ రిపోర్ట్ ప్రకారం రైతులు పండించిన పంటలకు ఎంఎస్‌పి (MSP) నిర్ణయించడం జరుగుతుందని తద్వారా పంటలకు క్వింటాలుకు 1000 నుంచి 3000 రూపాయల మ ద్దతు ధర వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. బిజేపీ పార్టీ అధికారంలోకి వస్తే మరో 5 సంవత్సరాల వరకు మనందరము వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు లేక కాక పుట్టేడు అప్పులతో దినదినగండంగా బ్రతకాల్సి వస్తుందని ఆరోపించారు. తెలంగాణలో రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుపరిపాలనతో పాటు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు అనేక రకాలుగా సకల సదుపాయాలు సబ్సిడిలు, మద్దతు ధరలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నరేంద్రమోది రైతుల పాలిట శాపంగా మారి రైతు ఆత్మహత్యలకు కారకుడైయ్యాడని తీవ్ర విమర్శలు చేశారు. దేశానికి రైతే రాజు కావాలంటే చేతి గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. సమావేశంలో టీపీసీసీ సభ్యులు మహ్మద్ యూసుఫ్,. మాజీ జేడ్పీటీసీ ఎనుగుల భాస్కర్, అసీఫ్‌ఖాన్, అన్నారం మురళీధర్‌రెడ్డిలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంల, గిడ్డంగిలో గల వివిప్యాట్ యూనిట్, కంట్రోల్ యునిట్లను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో నియోజకవర్గంలకు కేటాయించడం జరిగింది అన్నారు. వికారాబాద్ కు 12 బి.యులు, 14సియులు, 6వివి ప్యాట్‌లు, కేటాయించగా, పరిగి నియోజకవర్గానికి 13 బియులు, 20 సియులు ,14 వివిప్యాట్ లు ,తాండూర్ కు 12 బియులు , 19సియులు, 8వివిప్యాట్‌లు కేటయించడం జరిగింది అని కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ ఉమా హరతి, సుగుణ బాయ్ ,శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు మే 10వరకు గడువును పొడగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి నారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట ఎన్నికల కమిషన్ రెండు రోజుల పాటు సమయం పోడగిస్తు మే 10వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగింది అని తెలిపారు.

## గంగారాంలో ఇంటింటికీ ప్రచారం



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ మున్సిపాల్ పరిధిలోని గంగారాంలో ఎన్నికల ప్రచారం స్థనిక మాజీ కౌన్సిలార్ వెంకటేష్ ,పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతు బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థీ కాసాని జ్ఞనేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తి గా విపలం అయింది అని తెలిపారు. కళ్యాణ లక్ష్మి తో పాటు ,తులం బంగారం ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు డబ్బులు లేక చేక్ బోన్స్అయినట్లు తెలుస్తుంది. అధికారంలోకి వచ్చిన వేంటనే మహిళలకు 2500 , 18సంవత్సరలు పైబడిన వరికి స్కూటీ , మండలనికి ఒక ఇంటర్‌నేషనల్ స్కూల్ ,4000వృద్దులకు పెన్షన్ , గుడిమీద ఓట్టు వేసి చేప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎంపి ఎలక్షన్‌లో ఓట్లు ఎలా అడుగుతున్నారని విమార్శించారు. గ్రామల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమిలను నిలదియలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి ,గోపాల్ , రాములు, రామస్వామి, రమణ, నర్సింలు ,మేక చంద్రశేఖర్‌రెడ్డి , పండు, లక్ష్మ ణ్ , సత్యనారయణ.శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌కు మరోసారి మద్దతివ్వాలి

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



ప్రజాపక్షం/మల్కాజిగిరి: అభివృద్దే లక్ష్యంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతున్న కాంగ్రెస్ పార్టీకి గతంలో మాదిరిగానే పార్లమెంటు ఎన్నికల్లోనూ మద్దతివ్వాలంటూ మల్కాజిగిరి మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన పలువురు మహిళా నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి సునీతా రె డ్డి విజయానికి పార్టీ శ్రేణులంతా సమిష్టి కృషి చేస్తూ గెలిపించాలని కోరారు. భగత్‌సింగ్ నగర్‌కు చెందిన శ్యా మల సాయినాథ్, జయమ్మ, రాజలక్ష్మి , సుప్రజ, రాజేష్ గౌడ్, రాములు గౌడ్, హరీష్ కుమార్, బ్రహ్మప్రసాద్, బాలమణి, భాగ్య, చంద్రకళ, ప్రమీల, రూపారాణి, శారదన జ్యోతి, మాధవి, సులోచన, బాలమహేందర్, రమాదేవి తదితరులు మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సంపత్ గౌడ్, సతీష్ కుమార్, శంకర్, యూత్ విభాగ అధ్యక్షుడు చరణ్‌జిత్ గౌడ్, సంతోష్, రాందాస్, కొండ గౌడ్, నాగేందర్ గౌడ్, సాయినాథ్ గౌడ్, సయ్యద్ మబ్బు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ




## చెలరేగిన హెడ్, అభిషేక్..
# హైదరాబాద్ అద్భుత విజయం

**హైదరాబాద్ :** సొంత గడ్డపై హైదరాబాద్ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. లక్నోను 10 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి ప్లే ఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ ఓపెనర్లరిద్దరే 9.4 ఓవర్లలోనే కరిగించేశారు. అభిషేక్ శర్మ (75*; 28 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు), ట్రావిస్ హెడ్ (89*; 30 బంతుల్లో 8 ఫోర్లు, 8 సిక్స్‌లు) ఊచకోతతో ఉప్పల్ స్టేడియం బౌండరీలతో తడిసిముద్దయింది. హెడ్ 16 బంతుల్లో, అభిషేక్ 19 బంతుల్లో హాఫ్ సెంచరీలు అందుకున్నారు. వీరిద్దరి ధాటికి పవర్ ప్లేలోనే హైదరాబాద్ 107/0 స్కోరు చేసింది. అనంతరం కూడా ఈ జోడీ పట్టుసడలించకుండా మ్యాచ్‌ను వేగంగా ముగించేసింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. 64 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఆయుష్ బదోని (55*; 30 బంతుల్లో 9 ఫోర్లు), నికోలస్ పూరన్ (48*; 26 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును ఆదుకున్నారు. కెప్టెన్ రాహుల్ (29), కృనాల్ పాండ్య (24) ఫర్వాలేదనిపించారు. భువనేశ్వర్ (2/12) అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కమిన్స్ ఒక వికెట్ పడగొట్టాడు.

# 'నాకు టెస్ట్‌ప్లేయర్ ట్యాగ్' : కెఎల్



**న్యూఢిల్లీ :** లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న విమర్శలు గుర్తుచేసుకున్నాడు. అప్పట్లో తనకు 'టెస్టు ప్లేయర్' అనే ట్యాగ్ ఇచ్చారని అన్నాడు. రీసెంట్‌గా ప్రముఖ స్పోర్ట్స్ బ్రాడ్‌కాస్ట్ స్టార్‌స్పోర్ట్ ఇంటర్వ్యూలో రాహుల్ మాట్లాడాడు. ఇందులో తన కెరీర్ గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నాడు. కెరీర్ ప్రారంభంలో టెస్టు ప్లేయర్ అనే ముద్ర పోగొట్టుకోడానికి రాహుల్ ఎంతో కష్టపడ్డట్లు చెప్పాడు. తాను కూడా టీ20, వన్డేల్లో ఆడగలనని అందరిలో నమ్మకం క్రియేట్ చేయడానికి చాలా కష్టపడ్డట్లు తెలిపాడు. ఎన్నో రోజుల శ్రమ వల్ల వైట్‌బాల్ (వన్డే, టీ20) ప్లేయర్‌గా గుర్తింపు పొందినట్లు చెప్పాడు. 'కెరీర్ ప్రారంభంలో ఓ సిక్స్ బాదితే నేనే షాక్ అయ్యేవాడిని. అప్పట్లో నేను బలమైన టీ20, వన్డే ప్లేయర్ కాదు. దీంతో నాకు టెస్టు ప్లేయర్ అనే ట్యాగ్ ఇచ్చారు. నేను టెస్టు ప్లేయర్ అని టీ20, వన్డే మ్యాచ్‌లు ఆడలేనని అనేవారు. కానీ, 2016 ఐపిఎల్ నా కెరీర్‌లో టర్నింగ్ పాయింట్. ఆ సీజన్‌లో ఆర్‌సిబి తరఫున నేను బాగా (397 పరుగులు) ఆడాను. అప్పట్నుంచే నేను వైట్‌బాల్ క్రికెట్ కూడా బాగా ఆడగలనని ప్రేక్షకులు నమ్మారు. చాలా రోజులు కష్టపడిన తర్వాత నాకు ఈ గుర్తింపు దక్కింది' అని రాహుల్ అన్నాడు. కాగా, 2016కు ముందు ఐపిఎల్‌లో రాహుల్ పెర్ఫార్మెన్స్ కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. 2014, 2015 సీజన్‌లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన రాహుల్ ఘోరంగా విఫలమయ్యాడు. 2014లో 166 పరుగులు, 2015లో 142 పరుగులు మాత్రమే చేసి ఫ్రాంచైజీకి దూరమయ్యాడు. ఆ తర్వాత రెండేళ్లు ఆర్‌సిబికి ఆడిన రాహుల్ మంచి ప్రదర్శన చేశాడు. 2018లో పంజాబ్ ఫ్రాంచైజీతో చేరిన రాహుల్ జట్టులో కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. ఇక 2022లో లక్నో సూపర్ జెయింట్స్‌కు మారిన రాహుల్ కెప్టెన్ అయ్యాడు. ఇక ప్రస్తుత సీజన్‌లోనూ రాహుల్ బ్యాటుతో అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు 11మ్యాచ్‌ల్లో 141.31 స్ట్రైక్ రేట్‌తో 431 పరుగులు చేశాడు. ఇందులో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# 'రాత్రంతా డ్యాన్స్ చేస్తూనే ఉన్నా': రషీద్ ఖాన్

**న్యూఢిల్లీ :** 2023 వన్డే వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్‌పై తమ జట్టు చారిత్రక విజయం సాధించిన రోజు రాత్రంతా డ్యాన్స్ చేసినట్లు అఫ్గానిస్థాన్ ఆల్‌రౌండర్ రషీద్ ఖాన్ చెప్పాడు. ఆ రోజు తన సంబరాలకు అడ్డులేకుండా పోయిందని గుర్తుచేసుకున్నాడు. ప్రస్తుతం ఐపిఎల్‌లో ఆడుతున్న రషీద్ రీసెంట్‌గా ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం షేర్ చేసుకున్నాడు. 'పాకిస్థాన్‌పై గెలవడాన్ని మేం గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నాం. ఆరోజు నా సంతోషానికి అడ్డు లేదు. గ్రౌండ్ నుంచి హోటల్‌కు నేను డ్యాన్స్ చేస్తూనే వెళ్లాను. అర్ధరాత్రి దాటినా నేను డ్యాన్స్ చేయడం ఆపలేదు. నేను గాయపడ్డ విషయాన్ని కూడా మర్చిపోయి సెలబ్రేట్ చేసుకున్నా. నా సంబరాలు చూసి మా ఫిజియో జాగ్రత్తగా ఉండాలంటూ పలుమార్లు గుర్తుచేశాడు. ఎవరి మాటా వినలేదు. మా జట్టు సభ్యులంతా నా సెలబ్రేషన్స్ చూసి ఆశ్చర్యపోయారు. నేను అంతలా సంబరాలు చేసుకోవడం వాళ్లెప్పుడూ చూడలేదు' అని రషీద్ అన్నాడు.



# రీల్




# 'మిస్టర్ బచ్చన్'
## ఇంట్రెస్టింగ్ అప్డేట్

**డా**షింగ్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో, మాస్ మహారాజ రవితేజ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మిస్టర్ బచ్చన్'. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా, టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబందించిన మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్‌ను నేడు హరీష్‌శంకర్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్న మిక్కీ జే మేయర్‌తో ఒక అద్భుతమైన సెషన్ పూర్తి అయ్యింది అని పేర్కొన్నారు. మీ సహనానికి, పనికి ధన్యవాదాలు అని తెలిపారు. మీతో సంగీతాన్ని పంచుకోవడానికి వేచి ఉండలేము అంటూ చెప్పుకొచ్చారు. త్వరలో చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వీలైనంత త్వరగా ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రంను తీసుకువచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# నేడు చిరంజీవికి పద్మవిభూషణ్‌తో సత్కారం



**మె**గాస్టార్ చిరంజీవి తన నటనతో, ప్రతిభతో ఎంతో మందికి మార్గదర్శిగా మారారు. మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డును ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. రేపు ఢిల్లీలో చిరును పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించనుంది. ఈ ప్రత్యేకమైన వేడుక కి మెగాస్టార్ చిరంజీవితో పాటుగా, సురేఖ, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, ఉపాసన కూడా హాజరుకానున్నారు. ఇది మెగాఫ్యామిలీకి ప్రత్యేకమైన వేడుక అని చెప్పాలి. చిరుకి దక్కిన ఈ అరుదైన గౌరవం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి తదుపరి బింబిసార ఫేమ్ డైరెక్టర్ మల్లిడి వశిష్ఠతో విశ్వంభర చేస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 10 వ తేదీన సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానుంది.

# 'ప్రతినిధి 2' సెన్సార్ పూర్తి




**నా**రా రోహిత్ ప్రధాన పాత్రలో, ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దర్శకత్వం లో తెరకెక్కిన పొలిటికల్ డ్రామా ప్రతినిధి 2. ప్రతినిధి ఫ్రాంచైజీలో ప్రతినిధి 2 రెండవ చిత్రం. ప్రతినిధి 2 చిత్రం మే 10న థియేటర్ల లోకి రానుంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు మూడు రోజుల ముందు ఈ చిత్రం విడుదల కాబోతోంది. మరి ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందో లేదో చూడాలి. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు వారు యూ/ఏ సర్టిఫికెట్‌ను ఇచ్చారు. ఈ చిత్రం రన్‌టైమ్‌ను ఫిక్స్ చేసుకుంది.136 నిమిషాల నిడివి తో సినిమా ఉండనుంది. చిత్రం నుండి రిలీజైన టీజర్, ట్రైలర్కు మంచి ఆదరణ లభించింది. నారా రోహిత్ నిజాయితీ గల న్యూస్ రిపోర్టర్గా నటించాడు. సిరీ లెల్లా కథానాయికగా నటించగా, దినేష్ తేజ్, సప్తగిరి, జిషు సేన్గుప్తా, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో నటించారు. పొలిటికల్ యాక్షన్ డ్రామాని వానరా ఎంటర్టైన్మెంట్స్ మరియు రానా ఆరట్స్ బ్యానర్లపై కుమార్ రజ బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మించగా, మహతి స్వర సాగర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.

# 'బ్రహ్మా ఆనందం' టైటిల్‌తో బ్రహ్మానందం తనయుడు రీఎంట్రీ




**టా**లీవుడ్ హాస్యబ్రహ్మ బ్రహ్మానందం ఫోటోకానీ తన ఎక్స్ ప్రెషన్‌కానీ లేకుండా తెలుగులో ఒక నెటిజన్‌కి గడవని రోజు లేదు అలా మీమ్‌గాడ్‌గా మారిపోయిన బ్రహ్మానందం రీసెంట్ గానే కీడా కోలా సినిమాలో కనిపించారు. అయితే తన వారసుడు రాజా గౌతమ్ టాలీవుడ్ మొదటి సినిమాతోనే మంచి హిట్ అందుకోగా అక్కడ నుంచి కాస్త తక్కువ సినిమాలే చేస్తూ వచ్చాడు. మెయిన్‌గా కంటెంట్ కోసమే ఇంత గ్యాప్ తీసుకుంటూ మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత ఓ సినిమా ఓకే చేసాడు. దీనిపై హాస్య నటుడు వెన్నెల కిషోర్‌తో కలిసి ఒక ఆసక్తికర అనౌన్స్మెంట్ వీడియోని కూడా వారు చేశారు. ఇందులో గౌతమ్ చేయనున్న తదుపరి సినిమా ఏంటి దర్శకుడు నిర్మాతలు ఎవరు వంటివి యూనిక్‌గా రివీల్ చేశారు. ఈ చిత్రాన్ని దర్శకుడు ఆర్‌విఎస్ నిఖిల్ తెరకెక్కించనుండగా మసూద బ్యానర్ స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్ వారు నిర్మాణం వహిస్తున్నారు అలాగే శాండిల్య పీసపాటి ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా ఈ అనౌన్సమెంట్ వీడియోలో తన స్కోర్ మంచి రిఫ్రెషింగ్‌గా ఉంది. అన్నట్టు ఈ సినిమాకి ఆసక్తికర టైటిల్ 'బ్రహ్మా ఆనందం' అనే పేరు పెట్టడం గమనార్హం. అలాగే ఇందులో నిజజీవితంలో తండ్రీకొడుకులు అయినటువంటి బ్రహ్మానందం, గౌతమ్‌లు తాత మనవడుగా కనిపించనుండం మరింత ఆసక్తి రేకెత్తిస్తుంది. వీటితో అయితే ప్రామిసింగ్ ట్రీట్ వీరి నుంచి వచ్చేలా అనిపిస్తుంది. ఇక ఈ చిత్రానికి రెలీయే డేట్‌ని కూడా అనౌన్స్ చేసేసారు. ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్ 12న వస్తున్నట్టుగా తెలియజేసారు.

## ఖలిస్థానీ నిరసనల మధ్య...
# కోర్టుకు హాజరైన నిజ్జార్ హత్యకేసు నిందితులు



**ఒట్టావా :** ఖలిస్థానీ వేర్పాటువాది హరదీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసులో అరెస్టయిన ముగ్గురు భారతీయులూ బుధవారనాడు ఖలిసస్థానీయుల నిరసనల మధ్య కెనడా కోర్టులో హాజరయ్యారు. బ్రిటిష్ కొలంబియా రాష్ట్రం సుర్రే ప్రొవెన్షియల్ కోర్టు వద్ద వందలాది సంఖ్యలో సిక్కులు కోర్టువద్ద హల్‌చల్ చేశారు. నిందితులు కరన్ బ్రార్ (22), కమల్ ప్రీత్ (22), కరన్ ప్రీత్ సింగ్ (28) ముగ్గురూ భారత జాతీయులే. వారు ఎడ్మంటన్‌లో నివసిస్తున్నారు. నిజ్జాన్ హత్యకు కుట్ర చేశారన్న ఆరోపణలపై ఈ ముగ్గురినీ కెనడా పోలీసులు గడచిన శుక్రవారంనాడు అరెస్టు చేశారు. జైలు ఇచ్చిన ఎరుపు రంగు టీ షర్టులు ధరించిన ముగ్గురు నిందితులూ వేరు వేరుగావెళ్ళి కోర్టులో హాజరయ్యారు. ఆంగ్లభాషలో కేసు వాదనలు వినేందుకు, తమ అభిప్రాయాలు చెప్పేందుకు వారు కోర్టులో అంగీకరించారు. వారిపై పెట్టిన కేసులను కూడా న్యాయమూర్తి వారికి తెలియజేశారు. వందలాదిమంది మంది సిక్కులు కోర్టు వద్ద గుమిగూడారు. వారంతా ఖలిస్థాన్ జెండాలు ఊపుతూ నిరసనలు తెలియజేశారు. 2023 జూన్ 18 వ తేదీన కెనడా పౌరుడు నిజ్జార్‌ను కొందరు సుర్రే వద్ద ఉన్న గురుద్వార వెలుపల కాల్చి చంపారు. ఈ కేసులో అరెస్టయిన ఈ ముగ్గురు నిందితులూ ఐదేళ్ళ క్రితం కెనడాలో ప్రవేశించారనీ, వీరు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాతోపాటు హింసాకాండకు కూడా పాల్పడుతున్నారనీ స్థానిక పోలీసులు చెబుతున్నారు.

# వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్న రాహుల్

**రాయ్‌బరేలీ :** రాహులగాంధీ ఈ మధ్య అంబానీ, అదానీ పేర్లను లేవనెత్తడం లేదని ప్రధాని మోదీ అంటున్నారని, ఆయన ప్రతి రోజు వారి పేర్లు చెబుతున్నారని, ప్రతి రోజు వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతున్నాడని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. బడా పారిశ్రామికవేత్తలతో బిజెపికి సంబంధాలు ఉన్నాయని, వారికి సంబంధించి రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని విమర్శించారు. బిజెపి యంత్రాంగమంతా రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా అబద్ధాలను వ్యాప్తి చేయడంలో నిమగ్నమైందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న రాయ్‌బరేలీలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక ప్రసంగించారు. బడా శతకోటీశ్వరులకు మాఫీ చేసిన రూ.16 లక్షల కోట్ల డబ్బు ఎవరివని, అవేమి మోదీ డబ్బులు కావని, ఈ దేశ డబ్బేనని అన్నారు.బిజెపి నేతలు దేశంలో ద్రవ్యోల్బణం , నిరుద్యోగం గురించి అసలే మాట్లాడడం లేదన్నారు. వారు కేవలం మతం, కులం, గుళ్ళు, మసీదులు గురించి మాట్లాడుతారే తప్ప అసలు సమస్యలపై మాట్లాడబోరని చెప్పారు. మోదీ ప్రభుత్వం రైతులు, ఉద్యోగ సమస్యలపై సరిపడ దృష్టి సారించడం లేదని, పేదలకు 5 కిలోల బియ్యం ఇస్తూ , వారిని ఆధారపడేలాగే చేస్తోందని ఆరోపించారు. రాయ్‌బరేలీలో రాహల్‌గాంధీ గెలిస్తే ఇద్దర ఎంపిలు ఉంటారని, ఒకరు తన సోదరుడు కాగా, మరొకరు తానేనని, తాను ఇక్కడి ప్రజల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. రాయ్‌బరేలీ ప్జలు నాయకులను బాగా అర్థం చేసుకుంటారని, ఇంది రాగాంధీ విధానాలు కొన్ని నచ్చనందుకు ఆమెనే ఓడించారని గుర్తు చేశారు. అయితే ఇందిరాగాంధీ ప్రజలపై కోపం తెచ్చుకోకుండా, ఆత్మపరిశీలన చేసుకున్నారని, దీంతో తిరిగి ఎన్నికయ్యారని, అదే రాయ్‌బరేలీ ప్రజల ప్రత్యేకత అని ప్రియాంక గాంధీ అన్నారు.

# భారత ప్రజాస్వామ్యం బహుళ పార్టీల వ్యవస్థ

## శరద్‌పవార్ వ్యాఖ్యలకు సిపిఐ నేత డి.రాజా తిరస్కృతి

**న్యూఢిల్లీ :** భవిష్యత్‌లో దేశంలో ఉన్న కొన్ని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌లో విలీనమైపోతాయంటూ ఎన్‌సిపి (ఎస్‌పి) నాయకుడు శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలను సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తిరస్కరించారు. ఆయన చేసిన వ్యాఖ్య ఆయన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. ఆయనతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ కూడా శరద్ పవార్ వ్యాఖ్యలను తోసిపుచ్చుతూ, ఇది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని స్పష్టం చేసింది. ఒక ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శరద్ పవార్, ''రాబోయేకాలంలో దేశంలో ఉన్న కొన్ని ప్రాంతీయ పార్టీలు లేదా ప్రస్తుతం కాంగ్రెస్‌తో సన్నిహితంగా మెలగుతూ అనుసంధానం నెరపుతున్న ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌లో విలీనమైపోతాయని వ్యాఖ్యానించారు. అదే తమ పార్టీకి అత్యుత్తమ మార్గమని భావించినట్లయితే ఆ పార్టీలు కాంగ్రెస్‌లో విలీనమైపోతాయని ఆయన వ్యాఖ్యానించడాన్ని బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ భాగస్వామ్య పార్టీలు కూడా తప్పుపట్టాయి. ఈ వ్యాఖ్యలు శరద్ పవార్ రాజకీయ బలహీనతను ప్రతిబింబిస్తున్నాయని విమర్శించాయి. కాగా డి.రాజా ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ భారతదేశం కేవలం రెండు రాజకీయ పార్టీలకు మాత్రమే పరిమితమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కాదనీ, భారతదేశ ప్రజాస్వామ్యం బహుళ పార్టీలకు నిలయమైన ప్రజాస్వామ్య వ్యవస్థ అనీ అన్నారు. ''అది నిజమే, ప్రస్తుతం దేశంలో రూపుదిద్దుకుంటున్న పరిస్థితులు, ఎన్నికల అనంతరం పరిస్థితులను పరిశీలించిన తర్వాత శరద్ పవార్ ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారు, ఒకటి మాత్రం చాలా సుస్పష్టం, భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్న తర్వాత, మనకు రాజ్యాంగం అంటూ ఏర్పడిన తర్వాత నుండీ భారతదేశం బహుళపక్ష ప్రజాస్వామ్య వ్యవస్థగా కొనసాగుతున్నది, భారత ప్రజాస్వామ్యం రెండు రాజకీయపార్టీలకు మాత్రమే పరిమితమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కాదు'' అని డి.రాజా అన్నారు. ''ప్రాంతీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాలను రూపుదిద్దడంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో ఈ పార్టీలు భాగస్వామ్యంగా ఉంటాయి, అనేక ప్రాంతీయ పార్టీలు మనదేశంలో ఉన్నాయి, ఒకసారి ఎన్నికలు పూర్తయ్యాక ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయంలో ప్రజల తీర్పు వెలువడుతుంది, కాంగ్రెస్‌పార్టీ ఈ విషయంలో ఒక పాత్ర నిర్వహిస్తుదని అంచనాలున్నాయి, అదేసమయంలో అనేక ప్రాంతీయ పార్టీలు కూడా కీలకపాత్ర వహిస్తాయి'' అని డి.రాజా అన్నారు. ''బిజెపి యేతర లౌకిక ప్రభుత్వం కేంద్రంలో ఆవిర్భవించే అవకాశాలు ఉన్నాయి, ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీలతో కలిసి పనిచేస్తాయి, బహుశా శరద్ పవార్‌కు కొంత సమాచారం ఏదైనా అంది ఉండవచ్చును, ఎన్నికల తర్వాత ఏ ఏ పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అవుతాయి అనే విషయంపై ఆయనకు ఏదైనా తెలిసి ఉండి ఉండవచ్చు'' అని డి.రాజా అన్నారు. కాగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ కూడా శరద్ పవార్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, ఇది ఆయన సొంత అభిప్రాయమని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ నుండి బహిష్కృతులైన తర్వాత శరద్ పవార్, పి.ఎ.సంగ్మా, తారిఖ్ అన్వర్ కలిసి 1999లో నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీని ఏర్పాటు చేశారు. గడచిన ఫిబ్రవరిలో కేంద్ర ఎన్నికల సంఘం అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్‌సిపి చీలిక వర్గానికి పార్టీగా గుర్తింపు ఇచ్చిన తర్వాత ఎన్‌సిపి (శరశ్చంద్ర పవార్) కి శరద్ పవార్ అధ్యక్షుడయ్యారు. ఆయన పార్టీకి ఎన్నిక సంఘం గడియారం గుర్తును కేటాయించింది.



# ఉత్తరాఖండ్‌లో అడవిచిచ్చు సమస్యకు ముందస్తు చర్యలే పరిష్కారం

**న్యూఢిల్లీ :** ఉత్తరాఖండ్ అడవుల్లో చెలరేగుతున్న అడవి చిచ్చు సమస్య పరిష్కారానికి ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టడమే తప్ప, మేఘ మథనం లేదా వరుణుడి కరుణా కటాక్షాలపైన ఆధారపడటం పరిష్కారం కాదని సుప్రీంకోర్టు బుధవారం స్పష్టం చేసింది. అడవిచిచ్చు వల్ల ఉత్తరాఖండ్‌లోని అడవుల్లో 0.1 శాతం వన్య మృగాలు ఆ పరిధిలోకి రావడంవల్ల తీవ్ర మనుగడ సమస్య వచ్చిందని ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఐతే ఉత్తరాఖండ్ అడవులలో రేగుతున్న అడవిచిచ్చు మానవ తప్పిదం వల్లే జరుగుతోందనీ, ఇది మనుషులు సృష్టించిన కార్చిచ్చేననీ, అవి చేసేవారిపై ఇప్పటికే 350 క్రిమినల్ కేసులు పెట్టామని, వీరిలో 62 మంది పేర్లు గుర్తించామని ప్రభుత్వం తరపున కోర్టుకు హాజరైన డిప్యూటీ అడ్వకేట్ జనరల్ జతిందర్ కుమార్ సేథి తెలియజేశారు. ''ప్రజలు ఏం చెబుతున్నారంటే ఉత్తరాఖండ్‌లో 40 శాతం అడవీ ప్రాంతం మంటల్లో రగిలిపోతోంది. అదేసమయంలో 0.1 శాతం వన్య మృగాలు కూడా ఈ అడవిచిచ్చు బారిన పడుతున్నాయని. ఇదంతా మనుషులు చేస్తున్నదేనని. గడచిన నవంబరు నుండి ఇప్పటివరకూ ఈ చర్యలు ఆగడంలేదు, ఇప్పటివరకూ 398 సార్లు అడవిచిచ్చు రేగింది'' అని జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఎదుట న్యాయవాది సేథి చెప్పారు. ప్రభుత్వం ధర్మాసనానికి ఇచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటివరకూ 398 సార్లు ఆడవి చిచ్చు రేగింది, ఐదుగురు మరణించారు. ఈ అడవిచిచ్చులపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్నది. మేఘ మథనం లేదా వరుణదేవుడి కటాక్షం మీద ఆధారపడటం సరైన చర్యలు కాదు, కేసు దాఖలు చేసిన పిటిషనర్ చాలా సరైన పద్ధతిలో ఆలోచించారు, ముందస్తు చర్యలు తీసుకోవాలి, నివారణ చర్యలు చేపట్టాలి అని విచారణ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ న్యాయవాదికి తెలియజేసింది. కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది ఒక తాత్కాలిక నివేదికనుఈ విషయంపై సమర్పించారు. హెలికాప్టర్ల ద్వారా వైమానికదళాన్ని కూడా రంగంలోకి దించామని ఆ నివేదికలో ఆయన తెలియజేశారు. ఎంతమంది మరణించారని ధర్మాసనం ప్రశ్నించగా ఐదుగురు మరణించారని న్యాయవాది సమాధానం చెప్పారు. ఎన్ని జంతువులు మరణించాయో కూడా చెప్పాలని ధర్మాసనం నిలదీసింది. ఐతే ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని పిటిషనర్ వాదించారు. పత్రికా వార్తలు ప్రభుత్వ ప్రకటనలకు భిన్నంగా ఉన్నాయని, వాస్తవాలు దారుణంగా ఉన్నాయని పిటిషనర్ చెప్పారు.

# రేవణ్ణకు జ్యుడిషియల్ కస్టడీ

**బెంగళూరు :** లైంగిక వేధింపుల బాధితురాలి అపహరణ కేసులో కర్ణాటక ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణను ఈనెల 14వ తేదీ వరకూ జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకోవాలని స్థానిక కోర్టు బుధవారంనాడు ఆదేశించింది. మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలను హెచ్‌డి రేవణ్ణ కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణ ఎదుర్కొంటుండగా, బాధిత మహిళను అపహరించిన కేసును హెచ్‌డి రేవణ్ణ ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో హెచ్‌డి రేవణ్ణకు విధించిన మూడు రోజుల పోలీస్ కస్టడీ బుధవారంతో ముగిసింది. దీంతో ఆయనను కోర్టు ముందు హాజరుపరచారు. కోర్టు ఈనెల 14వరకూ జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో ఆయనను పరప్పన అగ్రహార జైలుకు సిట్ తరలించింది. పోలీసు కస్టడీలో ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొన్నారా అని విచారణ సందర్భంగా కోర్టు ఆయనను ప్రశ్నించింది. కడుపునొప్పి కారణంగా తాను గత మూడు రోజులుగా నిద్రపోలేదని, విచారణ పూర్తయిందని వారు చెప్పారని తెలిపారు. తాను ఏదైనా తప్పుచేసి ఉండే అంగీకరించేందుకు సిద్ధమేనని అన్నారు. ఎమ్మెల్యేగా 25 ఏళ్ల కాలంలో తనపై ఎలాంటి ఆరోపణలు లేవన్నారు. కడుపునొప్పి విషయాన్ని అధికారులకు చెప్పినప్పటికీ తాను ఆసుపత్రిలో చేరలేదని తెలిపారు. తనకు నిరంతరాయంగా కడుపునొప్పి వస్తోందని, వారెంట్ లేకుండానే తనను అరెస్టు చేశారని చెప్పారు. తాను ఎలాంటి ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయలేదని, అది కూడా అరెస్టుకు ముందు ప్రెస్‌తో మాట్లాడానని అన్నారు.

**రాజకీయ కుట్ర..**

తనపై తప్పుడు ఆరోపణలు బనాయించడం ద్వారా రాజకీయ కుట్ర జరుగుతోందని రేవణ్ణ విచారణ సందర్భంగా పేర్కొన్నారు. రేవణ్ణ ఫామ్‌హౌస్‌లో గతంలో పనిచేసిన ఒక మహిళను ఏప్రిల్ 29న అపహరణకు గురి కాగా, ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో రేవణ్ణ, ఆయన సన్నిహితుడు సతీష్ బాబన్నపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై 10న తీర్పు

**న్యూఢిల్లీ :** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశంపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపిన సంగతి తెలిసిందే. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. దీనిపై మే 10వ తేదీన (శుక్రవారం) మధ్యంతర ఆదేశాలను వెలువరిస్తామని జస్టిస్ ఖన్నా బుధవారం వెల్లడించారు. అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ పైనా అదే రోజున వాదనలు వింటామని తెలిపారు. ఈ కేసులో మార్చి 21న ఇడి అధికారులు ఢిల్లీ సిఎంను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, అరెస్టు పిటిషన్‌పై విచారణకు సమయం పట్టే అవకాశం ఉన్నందున.. మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిగణిస్తామని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈక్రమంలోనే మంగళవారం దీనిపై విచారణ జరిపింది. ఒకవేళ, ఈ కేసులో కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. సిఎం బాధ్యతల్లో అధికారిక విధులు నిర్వర్తించేందుకు అనుమతించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. బెయిల్‌పై విడుదలైతే ఫైళ్లపై సంతకాలు చేయొద్దని తెలిపింది.

**కేజ్రీవాల్‌కు సౌకర్యాలు కోరుతూ పిటిషన్..**

మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కోసం జైలులో కార్యాలయం ఏర్పాటు చేయాలంటూ పిటిషన్ దాఖలైంది. దీనిని పరిశీలించిన కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్‌కు లక్ష జరిమానా విధించింది. జైలులో ఉన్న సిఎం అరవింద్ కేజ్రీవాల్ పరిపాలన సాగించేందుకు, కేబినెట్ మంత్రులతో వర్చువల్‌గా కాన్ఫరెన్స్‌లు నిర్వహించేందుకు వీలుగా సిఎం కార్యాలయం ఏర్పాటుకు అనుమతించాలని, ఆ మేరకు సౌకర్యాలు కల్పించాలని న్యాయవాది శ్రీకాంత్ ప్రసాద్ ఢిల్లీ హైకోర్టును కోరారు. దేశ రాజధానిలో ప్రస్తుత పరిస్థితులు ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. అలాగే సిఎం కేజ్రీవాల్ రాజీనామా కోసం ఒత్తిడి, దేశ రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించడం గురించి సంచలనాత్మక వార్తల కవరేజ్ నుంచి మీడియా సంస్థలను నిరోధించాలని ఆ పిటిషన్‌లో కోరారు. కాగా, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఆ పిల్‌పై బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్‌పై తీవ్రంగా మండిపడింది. 'మేం ఏం చేయాలి? ఎమర్జెన్సీ విధించాలా? సెన్సార్‌షిప్ లేదా మార్షల్ లా విధించాలా? పత్రికలు, రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఆదేశాలు ఎలా జారీ చేస్తాం?' అని కోర్టు ప్రశ్నించింది. ఈ పిల్‌ను తిరస్కరించడంతోపాటు పిటిషనర్‌కు లక్ష జరిమానా విధించింది. ఈ డబ్బును ఎయిమ్స్‌లో డిపాజిట్ చేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.

## కాంగ్రెస్ పేదల ప్రభుత్వం, బిజెపి కార్పొరేట్ ప్రభుత్వం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ప్రజాపక్షం/కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి, బావుసాయిపేట, భూక్యరెడ్డి తండా, మర్రిమడ్ల, ఆజ్మీర తండా, నిమ్మపల్లి గ్రామాలలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మద్దతుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, బిజెపి కార్పొరేట్ల ప్రభుత్వమని మోదీ దేశ సంపదను ఒక నలుగురి కార్పోరేట్ల చేతుల్లో పెట్టారని గతంలో రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పినట్లే ఈసారి బిజెపికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి నరేంద్ర మోదీని ఇంటికి పంపించాలని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారీ వరకు మణిపూర్ నుండి ముంబై వరకు సుమారు పదివేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ ఈ దేశంలో ఉన్న పలు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి వస్తున్నాడని, చేతి గుర్తుపై ఓటు వేసి రాహుల్ గాంధీకి అండగా ఉండాలని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో ప్రజలందరూ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లన్న, బాలరాజు, గొట్టె రుక్మిణి, అంజవ్వ, చందనగిరి గోపాల్, పెంతల శ్రీనివాస్, అజీం పాషా, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం



ప్రజాపక్షం/అలంపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపిద్దాం అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వేముల శ్యామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అడ్వకేట్ మహేష్, యువ నాయకులు జి రాజశేఖర్ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం అలంపూర్ నియోజకర్గవంలోని ఎర్రవల్లి మండలంలోని వేముల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం నాశనం అవుతుందని, బిజెపికి ఓటు వేస్తే దేశం నాశనం అవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే మొత్తం 11 గ్యారెంటీలతో పేదలను ఆదుకుంటుందని ప్రజలకు వివరించారు. అనంతరం కరప్రతాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ బాబు, సురేష్, సుందరాజు, మాల మాబు, మాజీ సర్పంచి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు రెడ్‌క్రాస్ సొసైటీ పునరంకితం

### ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంటా కవిత




ప్రజాపక్షం/గద్వాల : రెడ్‌క్రాస్ సామాజిక సేవకు పునరంకితం అని గద్వాల ప్రిన్సిపల్ సీనికయర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి గంటా కవిత పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవ సందర్భంగా బాల సదన్ నందు పండ్లు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆహ్వానం మేరకు ఆమె ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానకి విచ్చేసి న్యాయశాఖ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన జన్మదినము, రెడ్‌క్రాస్ సొసైటీ దినోత్సవంను పురస్కరించుకొని ఆయన్ను మన మందరం స్మరించుకోవడం అభినందనీయం అని అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా సమాజిక సేవకు పునరంకితం కావడం సంతోషించదగ్గవిషయమని తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు ఇంకా గద్వాల జిల్లాలో పురోగతి చెందాలని అందకు తమ వంతు సహాయ సహరం అందిస్తామని అన్నారు. అనంతరం వారు బాల సదన్‌లో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ జి.రమేష్,జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి,రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ప్రతినిధి డా,మోహన్‌రావు,జిలా లీగల్ సెల్ అథారిటీ కార్యాలయ అధికారి శ్రీమతి శోభ, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అనేక హక్కులు కల్పించింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### పెద్దపల్లి ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



ప్రజాపక్షం/ రామగిరి: సింగరేణి కార్మికులకు అనేక హక్కులు కల్పించి ఆదరించింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మీలో ఒకడిగా సింగరేణి గని కార్మికుడిగా పనిచేసిన నన్ను ఆదరించి ఓటు వేయాలని పెద్దపల్లి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం రామగిరి మండలంలోని సింగరేణి ఎఎల్‌పి మెన్‌లో జడ్పీ చైర్మన్ పుట్ట మధుతో కలసి గని కార్మికులతో గేట్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రభుత్వాల పాలనలో సింగరేణి కార్మికులు పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించి సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలు సాధించిన ఘనత కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. మళ్లీ ఓట్ల కోసం కార్మికులను మోసం చేసేందుకు కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు మీ వద్దకు వస్తున్నరని తస్మాత్ జాగ్రత్త అని కార్మికులు ఆలోచన చేసి మీ అమూల్యమైన ఓటును మీ కార్మికుడిగా కారు గుర్తుకు ఓటు వేసి నన్ను అధిక మెజారిటీతో గెలిపించాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. మిర్యల రాజిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు శంకేష్ రవి. మేదరవేన కుమార్, పూదరి సత్యనారాయణ గౌడ్, నాగేల్లి సాంబయ్య, కాపరబోయిన భాస్కర్, దామెర శ్రీనివాస్, తదితరున్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



ప్రజాపక్షం/బెల్లంపల్లి : దేశంలో అధికారంలోకి రానుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని బెల్లంపల్లి ఎంఎల్ఎ వినోద్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీలో మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బెల్లంపల్లి కోదండ రామాలయం చైర్మన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా ఉపాధ్యక్షుడు రేణికుంట్ల శ్రీనివాస్, కాసిపేట మండల ఎంపిపి రొడ్డ లక్ష్మి రమేష్ ఎంఎల్ఎ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, టిపిసిసి ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ బండి ప్రభాకర్, 32వ వార్డు కౌన్సిలర్ నీలి కృష్ణ, కాసిపేట మండల ఇంచార్జ్ గడ్డం జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం

### మంత్రి సీతక్క



ప్రజాపక్షం/లక్ష్మణచందా : ఇండియా కూటమి ఆధ్వర్యంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపడుతుందని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని బాబాపూర్ లో ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో సుస్థిర పాలనను అందించి అన్ని వర్గాలకు సమన్యాయం సమసంక్షేమమే చేసింది. బిజెపి అభివృద్ధి గురించి అడిగితే అక్షింతు ఇచ్చి రాముడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జల్లాలోని ఏ ఒక్క ఆలయానికి నయా పైసా ఇవ్వలేని ఘనత బిజెపి అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ అదిలాబాద్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు ఎవరుకైనా ఇక్కడ తెలుసా అని అడగగా.. అసలైన ఎవరో కూడా తెలియదని ప్రజల నుంచి జవాబు రావడంతో చప్పట్ల స్వరాలు మారుమోగాయి. జిల్లా ఇన్చార్జీ మంత్రిగా ప్రతి నియోజకవర్గంలో,ప్రతి ఊరిలో అభివృద్ధి పనులు చేయించుకునే బాధ్యత తనదని తనకు సహకరించాలని కోరారు. అదిలాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి నిరుపేద బిడ్డ ఆదివాసి ఆత్రం సుగుణను ఎంపిగా గెలిపించుకుంటే సుస్థిర, స్థానిక ప్రజాపాలన కొనసాగడం సులభం అవుతుందని చెప్పారు. ఉజ్వలమైన దేశ భవిష్యత్తు కొరకు,దేశ అభ్యున్నతి కొరకు త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ నాయకత్వాన్ని దేశానికి అందించడమే లక్ష్యంగా హస్తం గురుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సుగుణక్క మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని ఇప్పుడు కూలీలకు రోజుకు 400 రూపాయలు చెల్లించటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపిస్తే కూలీల సమస్యల పరిష్కారం కోసం మీ గొంతుగగా ఢిల్లీలో మాట్లాడుతానని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీ హరి రావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదానీ, అంబానీల కోసమే బిజెపి ప్రభుత్వం

### ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆర్‌కె 6 గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన చెన్నూరు నియోజకవర్గ ఎంఎల్ఎ గడ్డం వివేక్ వెంకటస్వామి, గుర్తింపు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ వ్యాప్తంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. లాభాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, టెలిగ్రామ్, సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం కాకుండా పెట్టుబడిదారులైన ఆదాని, అంబానీల కొరకే పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను లూటీ చేసిందని, కార్మికులకు ఏ విధంగా న్యాయం చేయలేదన్నారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వారు కార్మికులను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల అనంతరం కచ్చితంగా పెర్క్స్ పై ఐటి మినహాయింపు, సొంత ఇంటి పథకం, నూతన బొగ్గు బావులు తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. కావున కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సదానందం, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా, బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, గొర్రె నరసయ్య, సంఘం సదానందం,అఫ్రోజ్ ఖాన్, మురళి చౌదరి, బీర రవీందర్, గునిగంటి నర్సింగరావు, కుమారస్వామి, రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంలో భద్రంగా సింబల్ లోడింగ్ యూనిట్లు

### జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్ యూనిట్‌లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివి ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిట్లు అంటారని, సింబల్ లోడింగ్ యూనిట్‌లను ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సింబల్ లోడింగ్ యూనిట్‌లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచి సంబంధితవివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి అందరి సంతకాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తహసిల్దార్ లు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్ లు, ఈ.డి.ఎం. కవిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ముఖ్య ఉద్దేశం

### ఆసిఫాబాద్ ఎంఎల్ఎ కోవలక్ష్మి

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గొంతు వినిపించాలన్న, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించుకోవాలని ఆసిఫాబాద్ ఎంఎల్ఎ కోవలక్ష్మి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలోని జక్కులపల్లి, కొమురవెల్లి, నారాయణపూర్, నంబాల, రాజారాం, పులికుంట, రోల్లపాడు తదితర గ్రామాలలో తిరుగు తూ ప్రచారం చేశారు. తెలంగాణ ప్రజల కో సం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది బిఆర్ఎస్ అని, రైతులకు రైతుబంధు షాది ముబారక్ తదితర సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించింది కెసిఆర్ అని, రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సౌందర్య ఆ నంద్, పోటు శ్రీధర్ అహల్యాదేవి, రెడ్డి పల్లె రాజేశ్వరరావు, అన్నపూర్ణ అరుణ, పద్మ, వినోద్, భూమినేని శ్రీధర్, జైస్వాల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానం

### కలెక్టర్ అనురాగ్ జయంతి



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించి, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళిని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్ఠంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నా రు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, మాక్ పోలింగ్ ఇతర అంశాలను పరిశీలించాలని వివరించా రు. సమావేశంలో అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పూజారి గౌతమి, వేములవాడ ఆర్డీవో, ఏఆర్ఓ రాజేశ్వర్, సీపీఓ శ్రీనివాసాచారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున రావు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, వారం రోజుల పాటు అధికారులు అంతా అలర్ట్‌గా ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం జరకుండా చూడాలని సూచించారు. బుధవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ప్రతి రైతుకు సంబంధించిన సెల్ నెంబర్‌ను రిజిస్టర్‌లో కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నిబంధనను కచ్చితంగా అధికారులు , సిబ్బంది పాటించాలని సూచించారు. దీంతో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సరిగాతేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. తరుగు పేరిట మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులు గురిచేయవద్దని పేర్కొన్నారు. టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. అదనపుల కలెక్టర్ లక్ష్మి కిరణ్, సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, ఇంచార్జి డీఎస్‌వో సురేష్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డీసిఓ రామనుజ చార్య, డీఆర్డీవో శ్రీధర్ తదితరులున్నారు.

# యువతతోనే దేశాభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ అన్నారు. బుధవారం రోజున స్థానిక ఆర్కే గార్డెన్లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు సంఘీభావంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాముని పేరు చెప్పుకొని ఓట్లు ఆడడం సిగ్గుచేటని, మోదీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి దేశాభివృద్ధికి ఏం చేసిందని నిలదీశారు. ఒకపక్క నిరుద్యోగం మరోపక్క ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం తప్ప మోదీ దేశానికి చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, దుద్దిల శ్రీనుబాబు మాట్లాడుతూ యువత తలుచుకుంటే ఏమైనా సాధ్యమవుతుందని, గత ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి వంశీకృష్ణ గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో యువత తనకు సహకారం అందించాలని, మీ అందరి సహకారం తో ఎంపీగా గెలుపొందిన అనంతరం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ రంగ సంస్థలను తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతోపాటు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తాం



### ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

ప్రజాపక్షం/బైంసా : రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రత్యేక్షంగా కేంద్ర నిధులతోనే పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. ముధోల్ మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంగా ఇండ్ల మంజురు కాకపోవడం తో పేదల నివాస గృహాలకు నోచుకోలేదన్నారు. నియోజకవర్గంలో 50వేల ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఐదు సంవత్సరాలుగా నిరంతరం ప్రజా సేవలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా ముధోల్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ హాయంలో దేశం అన్ని రంగాలో అభివృద్ధి చెందిందన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాసర జెడ్పిటిసి వసంత రమేష్, బిజెపి మండల అధ్యక్షులు కోరిపోతన్న, మండల నాయకులు తాటివార్ రమేష్ తో పాలు పలువురు పాల్గొన్నారు.

## టిపిజెఎసి కరపత్రాల ఆవిష్కరణ



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపిజెఎసి)ఆధ్వర్యంలో రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మే 2 నుండీ మే 11 వరకూ రాష్ట్ర వ్యాపితంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కరపత్రాల పెద్దపల్లి జిల్లా కేంద్రం, అమరవీరుల స్తూపం వద్ద విడుదల చేయడం జరిగింది. సమావేశంలో కరపత్రాల ఆవిష్కరణలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికలలో ప్రచారంలోకి తీసుకురాకుండా, బిజెపి నాయకులు, ముఖ్యంగా దేశ ప్రధాని మోదీ ముస్లింలు, మంగళ సూత్రాలు లాంటి అంశాలను ప్రస్తావిస్తూ, చర్చను పక్కదారి పట్టిస్తున్నారని అని విమర్శించారు. గత పదేళ్ళలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందని, నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రజలు నిత్య జీవిత సమస్యలతో పోరాడుతున్నారని కానీ వీటిని పట్టించుకోకుండా మతం, దేవుడు, ముస్లిం ప్రజలపై విద్వేషం పునాదిగా మోదీ ప్రచారం సాగిస్తున్నారని, దీనిని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని వారు పిలుపు ఇచ్చారు. బిజెపి నాయకులు నైతిక విలువలు కూడా విస్మరిస్తున్నారని, బెంగళూర్‌లో బిజెపి భాగస్వామ్య పార్టీ నాయకుడు ఒక ఎంపి స్త్రీలపై జరిపిన అత్యాచారాలు జుగుప్సాకరంగా ఉన్నాయనీ, అటువంటి వ్యక్తికి మోదీ ప్రచారం చేశాడని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మత సామరస్యంతో శతాబ్దాల పాటు జీవించారని, ఇప్పుడు ఆ సామరస్య వాతావరణాన్ని బిజెపి నాయకులు విద్వేషంతో నింపుతున్నారనీ, ప్రజలు వాళ్ళ మాయలో పడకుండా ఉండాలని కోరారు. మోదీ ఆర్థిక విధానాల వల్ల, కోట్లాది మంది బిలియనీర్లుగా మారారని, దేశ సంపదను దోచుకున్నారని, మిగిలిన ప్రజలు పేదరికంలో కూరుకుపోయారని, దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు బాగా పెరిగిపోయాయని విమర్శించారు. స్థానిక యాత్రలు, ర్యాలీలు, సభలు, పత్రికా విలేఖరుల సమావేశాల రూపంలోనూ, కరపత్రాలు, పోస్టర్ల ప్రచారం రూపంలోనూ, వాస్తవ పరిస్థితులను, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించవలసిన అవసరాన్ని ప్రజలలోకి తీసుకు వెళ్తామని అన్ని మండల కేంద్రాలలో సమావేశాలు ఉంటాయని ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాధన కుమారస్వామి, గుమ్మడి కొమురయ్య, పొన్నం రాజమల్లయ్య, మార్వాడి సుదర్శన్, గాండ్ల మల్లేశం, రామిళ్ల బాపు, పులిపాక రవీందర్, డిటిఎఫ్ కారెంగల సరేందర్ పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు రుణ మాఫీ

### గ్రామాల్లో జోరుగా ఏలేటి అశ్విన్ రెడ్డి ప్రజాయాత్ర

ప్రజాపక్షం/ఇచ్చోడ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికి ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల రుణ మాఫీ చేసి విముక్తి కల్పిస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపే లక్ష్యంగా చేపట్టిన ప్రజా యాత్ర బుధవారం సిరికొండ మండలంలోని సుంకిడి, రాయిగూడ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రతి పల్లె ప్రగతి బాటలో పయనించేలా సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. గిరిజన గూడల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే ఉన్నాయని, గత బిఆర్ఎస్ పాలనలో మారుమూల పల్లెలు అభివృద్ధికి నోచుకోలేపోయాయని మండిపడ్డారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నదని స్పష్టం చేశారు. ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటేసి గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాధవ్ దేవిదాస్, షేక్ ఇమామ్, మాధ వ్ పటేల్, కుంట ప్రవీణ్ రెడ్డి, పవర్ ప్రవీణ్, సిడం బాలాజీ, విఠల్, సంజీవ్, శివ కుమార్, కిసాన్ సెల్, ఎస్టీ, ఎస్సీ, బీసీ సెల్ యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలో అధికారం చేపట్టగానే పాంచ్ న్యాయ్ పథకాలు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం/వెల్గటూర్ : కాళేశ్వరం లింక్ 2లో మూడు పంటలు పండే భూములు లాక్కున్న చరిత్ర మీదని, ఇక్కడి నీటిని సిద్దిపేట గజ్వేల్ తరలించిన చరిత్ర నియోజకవర్గ ప్రజలు మరువలేదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం వెల్గటూర్ మండలం ముత్తూనూర్, కొండపూర్, రాంనూర్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పాంచ్ న్యాయ్ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అన్నారు. వెల్గటూర్ మండల రైతాంగం వద్ద కాళేశ్వరం లింక్ 2 పేరుతో మూడు పంటలు పండే భూములను లాక్కున్న చరిత్ర మీదని, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని చూస్తే ఇక్కడి ప్రాంత ప్రజలు తిరగబడి పోరాటం చేస్తే వారికి మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపైన అక్రమంగా కేసుకు పెట్టించారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి ఏం చేశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి ఓట్లు వేయాలో చెప్పాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి వంశీని ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాడిపత్రి శైలేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ బొడుక మంజుల గంగయ్య, తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపు కోసం కృషి



**ప్రజాపక్షం/నెక్కొండ:** రాజ్యాంగ పరిరక్షణ కోసం సమాన అవకాశాల కోసం దేశంలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మానుకోట కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం నెక్కొండ మండలంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో అంబటి శ్రీను మాట్లాడుతూ తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తూ తనకు అనుకూలంగా మలుచుకొని ఓట్లు దండుకోవాలని చూస్తున్న వ్యక్తులకు పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్కి అశోక్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు జావిద్, టిజేఎసి రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, తెలంగాణ ఉద్యమ నేత సాంబరాతి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధుకు మద్దతుగా ప్రచారం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా మండలంలోని చిన్నగొట్టిముక్కుల, టిక్యాదేవమ్మగూడ, చెన్నాపూర్, పెద్దగొట్టిముక్కుల, గోమారం గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఆదరించి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించడం జరిగినదని, ఇచ్చిన ఆరు హామీలలో 5 హామీలను అమలుచేస్తూ, అన్నదాతలకు ఇచ్చిన ఆరో హామీ రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని పంద్రాగస్ట్ వరకు ఖచ్చితంగా చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మీ రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి,కరుణాకర్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ తాళ్ల రాజుగౌడ్,పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఉమా లక్ష్మీకాంతారావు, పులిమామిడి నవీన్ గుప్త, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, పెద్దపట్లోరీ మాధవరెడ్డి, కాముని శ్రీనివాస్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,జంగం వెంకటేష్,కమల పూల్ సింగ్, మన్నే నర్సిములు, బండారి గంగాధర్, శేరిపల్లి నరేష్, కొడకంచి గణేష్ గౌడ్, వజ్జ శ్రీనివాస్, బిస్కుంద నగేష్, కాముని నగేష్, భవన్నగారి శ్రీనివాస్, మల్లవరం వెంకట్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్, పాంబండ నర్సింహా చారి, పిల్లి మధు, పెద్దపులి సతీష్ బుర్ర మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కూలీలకు కాంగ్రెస్ భరోసా

### నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల్ ముట్రాజ్ పల్లి, వెంకటాపూర్ ఆర్, రాజీపేట గ్రామంలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా ఉపాధి హామీ పథకం కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించినా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం 100 రోజుల పని కల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్మే నని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఉపాధి హామీ రోజువారికి 200 నుండి 400 రూపాయలు పెంచుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, కౌడిపల్లి మాజీ సర్పంచ్ శివ ఆంజనేయులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్రం దుర్గ గౌడ్, శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి చర్ల శ్రీనివాస్ గౌడ్, రాజిపేట తాజ మాజీ సర్పంచ్ లింగం గౌడ్, మండల ముదిరాజ్ నాయకులు గాండ్ల కృష్ణ, మండల మైనార్టీ నాయకులు మహమ్మద్ అజారుద్దీన్, జఫర్ ముటాక్పల్లి మాజీ ఉప సర్పంచ్ వెంకటేశం, గొల్ల మల్లేష్ యాదవ్, మోహన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**ప్రజాపక్షం/కొల్చారం:** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా కొల్చారం మండలంలో పోచారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులూరి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిలుముల సుహాసిని రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. మండలంలోని కిష్టాపూర్, పోతం శెట్టిపల్లి, అప్పాజీపల్లి గ్రామాలలో ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి పార్లమె ంట్ అభ్యర్థి నీలం మధు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హంసి బాయ్, కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం యాదవ్, పొతం శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు, అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్, అంసానిపల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, రంగంపేట సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, పైతర మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలరాం గెలుపుతో రైతులకు మేలు

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



**ప్రజాపక్షం/వాజేడు:** కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట అభ్యర్థి బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా మాట్లాడుతూ గెలుపు ఎలాగో కాంగ్రెస్ పార్టీదే కానీ మెజార్టీ అత్యధికంగా సాధించాలని ఆయన అన్నారు. పోదెం వీరయ్య, తెల్లం వెంకట్రావులు ఇద్దరు కూడా సమన్వయంతో పనిచేసి భద్రాచలం డివిజన్‌లో అన్ని నియోజకవర్గాల కంటే అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. రైతుల సమస్యలను గుర్తించి అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపడతామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్‌లో అత్యధిక మెజార్టీ తెచ్చే బాధ్యత మీది అని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఆయన అన్నారు. అటవీశాఖ చైర్మన్ మాజీ ఎంఎల్‌ఎ పోదెం వీరయ్య, భద్రాచలం నియోజకవర్గం ఎంఎల్‌ఎ తెల్లం వెంకట్రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర రవిశంకర్, నల్లపు దుర్గాప్రసాద్, వెంకటాపురం జడ్పిటిసి పాయం రమ ణ, చర్ల జడ్పిటిసి ఇర్పశాంత, వెంకటాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు చిడం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరావు, కాంగ్రెస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ చేరిన బిఆర్‌ఎస్ నేతలు:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాజేడు మండలంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో వాజేడు మండలం బిఆర్‌ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చెన్నం ఎల్లయ్య చేరారు. ఆయనకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ కం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాంపురం గ్రామానికి చెందిన 15 మంది బిఆర్‌ఎస్ పారీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నేడు రాహుల్ భారీ బహిరంగసభ



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్‌లో గురువారం జరిగే రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభనుపమమ విజయవంతం చేయాలని మంత్రి కొండా సురేఖ కోరారు. నర్సాపూర్‌లో బహిరంగ సభ స్థలాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ రేపు నర్సాపూర్ వస్తున్నందున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు మధ్యాహ్నం 3 గంటల వరకు సభ స్థలానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా అంటే రాహుల్ గాంధీకి ఎంతో గౌరవమని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా గెలిచి ప్రధాని మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం బిసి బిడ్డ నీలం మదును ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంచినందున ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మదును భారీ మెజార్టీ గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, కేరళ ఎంపీ కే సురేష్, నాయకుడు శేష సాయి రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మహిళ నాయకురాలు సుహాసిని రెడ్డి కరుణాకర్ రెడ్డి, నవీన్ గుప్తా, మండల నాయకులు, కార్యకర్తలు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** నియోజకవర్గాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో గొప్పగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని కళ్లెం, నెల్లుట్ల, లింగాలఘణపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, కవిత లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కొని రూ.100ల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. నియోజకవర్గానికి సీఎం ఎక్కువ నిదులు ఇస్తారన్నారని వాటితో ఇందిరమ్మ ఇండ్లను అధిక సంఖ్యలో అందించడం జరుగుతుందన్నారు. బీజేపి మరోసారి అధికారంలోకి వస్తే దేశం ఆగం అవుతుందని అందుకే బీజేపిని, అవినీతి బీఆర్‌ఎస్‌ను చిత్తుగా ఓడిచాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియో జకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర, మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, జెడ్పీటీసీ గుడి వంశీదర్‌రెడ్డి, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి, రాష్ట్ర యూత్ కాంగ్రెస ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్, మాజీ సర్పంచ్‌లు మార్పు శ్రీనివాస్‌రెడ్డి, ఇప్పారపు ఈరమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్, ఆంజనేయులు, అనిల్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సబ్బండవర్గాల మద్దతు కాంగ్రెస్‌కే

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** సబ్బండ వర్గాల ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే తెలుపుతున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పని చేయాలని, బీజేపీ, బీఆర్ఎస్‌ల నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 55వ డివిజన్ సీనియర్ నాయకుడు గడ్డం శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో భీమారంలోని వారి నివాసంలో గౌడ సంఘం నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది మహిళా నాయకులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో గౌడ సంఘం బూర వెంకటస్వామి, చింత శ్రీనివాస్, పెద్ద రవీందర్, రాజేందర్, శ్రీకాంత్, చిన్న సుభాష్, సాంబయ్య, పెద్ద సుభాష్, శ్రీధర్, గీత కార్మిక సంఘం సభ్యులు, భీమారం మైనార్టీ సోదరులు ఆరీఫ్ ముజాహిద్, జావిద్, ఖాసిఫ్ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు యాదవ కాలనీ డ్రైనేజీ, కరంటు సమస్య ఉందని దృష్టికి తీసుకరాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. యాదవ కులస్థులు పార్లమెంటు ఎన్నికల్లో పూర్తి మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. ఈ 55వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సంగాల ప్రేమ్, ఆకుల కుమార్, బూర సారంగపాణి, అటికె బిక్షపతి, మహేందర్, చల్లా సుమంత్ యాదవ్‌తోపాటు డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కావ్య గెలుపు సీఎం రేవంత్‌రెడ్డికి బహుమతి:** పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్య గెలుపును సీఎం రేవంత్‌రెడ్డికి బహుమతిగా అందచేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హసన్‌పర్తి మండల కేంద్రం తోపాటు పలు గ్రామాల్లో ఊరూరా ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో పార్లమెంటు ఎన్నికల్లో అంతకు రెట్టింపుగా కష్టపడి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటనర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు గొర్రె కిరణ్, మండల యూత్ అధ్యక్షుడు సౌరవ్ చరణ్, వీసం సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జోరిక పూల, చిర్ర విజయ్, నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పర్వతగిరి:** మండలంలోని బట్టుతండా గ్రామంలో ఉపాధి హామీ కూలీకి వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడి గాయాలైన వారిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారనే విషయం తెలియగానే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లి క్షతగ్రాతులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

# కాంగ్రెస్ గెలవగానే రోజుకి రూ.400 ఉపాధి కూలీ



**ప్రజాపక్షం/ కమలాపూర్ :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పనిచేసే ఉపాధీ హామీ పనులను అమలులోకి తెచ్చిన ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కాగానే ఉపాధీ కూలీల ధరలు రూ. 400 పెంచేలా చర్యలు తీసుకుంటారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. కమలాపూర్, గూడూరు, నేరేళ్ళ గ్రామాలలో జరుగుతున్న ఉపాధీ హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల అధికారంలో ఉండి పించన్లు ఇవ్వలేదని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వచ్చిన వారిని నిలదీయాలని ప్రజలను కోరారు. అదే విధంగా పదేళ్ళు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసింది ఏమి లేదని, ఎంపిగా ఉన్న బండి సంజయ్ సైతం వారి ప్రభుత్వంలో కేంద్రమంత్రితో మాట్లాడి కమలాపూర్ కు బ్రిడ్జిని ఎందుకు త్వరితగతిన పూర్తి చేయలేదని ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు అందరికి అందుతాయని, రెండు రోజుల క్రితమే రైతుబంధును అందరి ఖాతాలో వేయడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చరణ్ పటేల్, తవుటం రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, బొల్లం రాజిరెడ్డి, ఐలయ్య, వంశీధర్ రావు, అశోక్, ప్రభాకర్, నారాయణ రావు, శివ, గంధసిరి బిక్షపతి, పుల్ల మహేందర్, మౌటం రాంబాబు, రాజేష్, ప్రశాంత్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంలో రాబోయేది కాంగ్రెస్



**ప్రజాపక్షం/ఖానాపూర్:** దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నర్సంపేట ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మంగళవారిపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఏర్పాటుచేసిన పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి ముఖ్య అతి ధిగా నర్సంపేట ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇం దిరమ్మ రాజ్యం రావాలని, కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ ప థకాలను అమలు చేసిందన్నారు. జిఎస్‌టి తీసుకువచ్చి రూ.54లక్షల కోట్లను పేదల నుండి వసూలు చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉ ద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు పదేళ్లలో ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్‌రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్ల జగన్మోహన్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

# మతాలపేరుతో ప్రజలమధ్య బిజెపి చిచ్చు

### డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం /జనగామ ప్రతినిధి:** దేశ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీయే సాధ్యమని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఎ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దేశ సమగ్ర, సమైఖ్యతను బిజెపి దెబ్బతీసిందన్నారు. మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ లౌకిక విధానానికి వి ఘాతం కలిగించిందని మండిపడ్డారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం, రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడడం వంటివి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. బిజెపి కు ట్ర ల్ని తిప్పికొడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరు కంకనబద్ధులై పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు సర్వల నరసింగరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, జిల్లా ముస్లీం మైనార్టీ నాయకులు జాఫర్ షరీఫ్, సేవాదల్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగం నర్సింహరెడ్డి, మేడ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నూకల బాల్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, వగలబోయిన యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాయితాపురం మహేందర్‌రెడ్డితో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌కే సాధ్యం

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పేద అభ్యున్నతి కాంగ్రెస్‌పార్టీకే సాధ్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని బమ్మెర, గూడూరు గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారాల సభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 5 నెలల కాంగ్రెస్ పాలనను చూసి ఓర్వలేకనే బీజేపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులు విమర్శిస్తున్నారన్నారు. పదేళ్లుగా దేశాన్ని బీజేపి, రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వాలు సర్వనాశనం చేవాయన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలుచేసి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందన్నారు. బమ్మెర, గూడూరు గ్రామాలకు సాగునీరు అందించే బాధ్యత నాదేనని రైతులకు భరోసా ఇచ్చారు.అనంతరం బమ్మెర, మల్లంపల్లి, కిష్టాపురం తండా, గ్రామాల కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు రాపాక సత్యానారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సార య్య, ఆయా గ్రామ పార్టీల అధ్యక్షులు బత్తిని సురేష్, బెల్లి దేవేందర్, శ్రీనివాస్, నాయకులు జలగం కుమార్, ఆదినారాయణ, రాఘవరావు, యాక సోమయ్య, చక్రా ల రఘు, మల్లారెడ్డి, రవీందర్ రావు, నాగభూషణం, భాస్కర్, మణెమ్మ, గాదెపాక బాస్కర్, హరీష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేని హామీలు, అబద్దాలతోనే అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని ధర్మాపురం, కొలుకొండ, చౌడూర్, సింగరాజుపల్లి, నీర్మాల, చిన్నమడూర్, పెద్దమడూర్, దేవరుప్పుల గ్రామాలలో కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల సన్నాహాక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ప్రజలను అబద్దాలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్ర భుత్వం నాలుగు నెలల్లోనే వ్యతిరేకత మొదలైందని అన్నారు. రేవంత్‌రెడ్డి అం టేనే అబద్దాలకు నిదర్శనం అని, అగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానంటూ దేవుళ్లపై ఒట్లు పెడుతూ ప్రజలను మరోసారి మభ్యపెడుతున్నారని తెలిపారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో తీసుకెళ్లి ఎండగట్టాలని కోరారు. ఈ ఐదు రోజులు బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. తాను కార్యకర్తలను కంటికి రెప్పాలా కాపాడుకుంటానని, కార్యకర్తలపై ఈగ వాలిన తాను చూసుకుంటానని కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసుధనచారి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, బస్వ మల్లేశం,మాజీ ఎంపీపీ కోల్లూరి సోమయ్య, లాంగాల రమేష్‌రెడ్డి, ఇనుముల రంగయ్య, సుధాకర్, లాలు నాయక్, మల్లారెడ్డి, ఖాసీం , దశరథ, తోటకూరి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేటకే అంకితం

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతనిధి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలన రివర్స్ గేర్‌లో నడుస్తుందని... అద్భుతమైన రియల్ ఎస్టేట్ రంగం కు దేలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు అ న్నా రు. అలాగే విద్యుత్ రంగాన్ని సైతం నీరుగార్చారన్నారు. కల్యాణలక్ష్మి పథకం, కెసిఆర్ కిట్, రైతుబంధు పథకాల్లో సైతం మార్పు వచ్చిందన్నా రు. బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణకు గాడి ద గుడ్డు ఇచ్చాయన్నారు. రిజర్వేషన్లు, మ తం పేరిట బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివనుభవ మండపంలో బిఆర్‌ఎస్ కు మద్దతుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఆర్‌ఎం పి, పిఎంపి డాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఎంఎల్‌ఎ హరీష్‌రావు ముఖ్య అతిథిగా హా జరై మాట్లాడారు. బిజెపి పార్టీ కార్పొరేట్‌లకు రు ణాలు మాఫీ చేస్తది.. కాని కర్షకలకు ఏమిచేయదని ఎ ద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ తెలంగాణకు వచ్చి ఆరుగ్యారంటీలు అమలు చేశామని చెపుతున్నార ని. ఆరుగ్యారంటీలు అమలు చేసిన గ్రామా ల్లో వె ళ్లి ఓట్లు అడగాలన్నారు. ఈఎన్నికల్లో టి వీలు చూ స్తే దేవుడు మీద ఓట్లు, కెసిఆర్‌పై తిట్లు కనబడుతున్నాయని ఎద్దేవా చేశారు. వెంకట్రామ్‌రెడ్డి గెలు పు హరీష్‌రావు గెలుపు అన్నారు. సిద్దిపేట అభివృద్ధి కోసం వెంకట్రామ్‌రెడ్డి నిత్యం పనిచేస్తారన్నారు. సిద్దిపేటలో జరిగే హిందూ, ధర్మపరిరక్షణలో తాను ఉన్నానని, భవిష్యత్తులో ఉంటానన్నా రు. నాఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేట అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద కోపంతో బిజెపికి ఓటు వేస్తే..పొయ్యి మీద నుండి పెనంలో పడినట్లేనని నన్నారు. .సిద్దిపేట అభివృద్ధిని చూసి కాం గ్రెస్, బిజెపి పార్టీలు ఓర్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రాష్ట్రంలోనే మొదటి ఆర్‌ఎం పి, పిఎంపి భవనాన్ని సిద్దిపేటలో నిర్మించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 150 కోట్లు పనులు ఆపారని, నిర్మాణంలో వెటర్నరీ క ళాశాలను తరలించినట్లు తెలిపారు. మాజీ ఎంఎల్‌సి ఫారుక్‌హుస్సేన్, సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, లక్ష్మిరాజం, బచ్చురమేశ్, రాజలింగం పాల్గొన్నారు.

## గార్లలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

### ఎమ్‌ఎల్‌ఎ కోరం కనకయ్య




**ప్రజాపక్షం గార్ల :** పార్లమెంట్ ఎన్నికలలలో కాంగ్రెస్ పార్టీ జోరు పెంచింది. దేశంలో మతత త్వ బీజేపిని ఓడించాలని ఇల్లందు నియోజకవర్గ ఎమ్‌ఎల్‌ఏ కోరంకనకయ్య ఉపాధీ హామీ పనులవద్ద ఓటర్లను కోరారు. సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి బుదవారం గార్ల మండలంలో ఉపాధి హామీ పనుల వద్ద కు వేళ్ళి ప్రచారం నిర్వహించా రు. సిపిఐ, సిపిఎం, జనసమితి బలపరచిన ఇం డియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పోరికె బలరాం నాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను నెలకొల్పాడం కొరకు కేంద్రంలో కూటమి అధికారంలోకి రావాలని, హనుకోట అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అందుకు కూటమి అభ్యర్ధి పోరికె,బలరాం నాయక్ ను గెలిపించుకోవడం ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు కట్టెబోయిన,శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జెడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మి ,పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రమారావు,మాజీ ఎంపిపి మాలోత్ వెంకట్‌లాల్, జిల్లా ఎస్సెసెల్ కన్వినర్ బాపనపల్లి.సుందర్,గంగావత్.రామ్‌సింగ్ తదితరులు పాల్గోన్నారు.